


మా కలం - సామాన్యుడి బలం

# నంది పత్రిక

జాతీయ తెలుగు దిన పత్రిక

RNI-APTEL/2023/88162

GSTIN 37AMRPM5719R1ZX


**తిలక్ వర్మ డైనమిక్ బ్యాటింగ్..**
**పంజాబ్‌పై ముంబై థ్రిల్లింగ్ విక్టరీ**




ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 4 | సంచిక : 131 | శుక్రవారం 15 - 05 -2026 | పేజీలు : 12 | వెల-3


## జిన్‌పింగ్‌పై ట్రంప్ ప్రశంసలు

తనకుమంచి స్నేహితుడని
అంటూ పొగడ్తలు
ఇరు దేశాల మధ్య శిఖరాగ్ర
సదస్సులో ట్రంప్



## సీఎం విజయ్ కీలక నిర్ణయం..

తమిళనాడు ప్రభుత్వ ఉద్యోగులకు గుడ్ న్యూస్



తమిళనాడు ప్రభుత్వ ఉద్యోగులకు కరవు భత్యం పెంపు
డీఏను 58 శాతం నుంచి 60
శాతానికి పెంచిన విజయ్ సర్కార్
ఈ నిర్ణయంతో 16 లక్షల మంది
ఉద్యోగులు, పెన్షనర్లకు లబ్ధి
ప్రభుత్వంపై ఏటా రూ.1,230 కోట్ల అదనపు భారం
2026 జనవరి 1 నుంచే ఈ పెంపు వర్తింపు

## అడ్వొకేట్ దుస్తుల్లో కోర్టుకు వచ్చిన మమతా బెనర్జీ..



కోర్టులో లాయర్‌గా వాదనలు
వినిపించిన మమతా బెనర్జీ
ఆమె న్యాయవాద హోదాపై వివరణ
కోరిన భారత బార్ కౌన్సిల్
రెండు రోజుల్లో నివేదిక ఇవ్వాలని
బెంగాల్ బార్ కౌన్సిల్‌కు ఆదేశం
ఎన్నికల అనంతర హింసపై దాఖలైన
పిల్‌లో వాదనలు

## ఏపీ పీజీఈసెట్ ఫలితాలు విడుదల



9,990 మంది పరీక్షలు
రాయగా 9,320 ఉత్తీర్ణులైనట్లు
లోకేశ్ వెల్లడి
ఉత్తీర్ణత శాతం 93.29
శాతంగా నమోదు
అధికారిక వెబ్ సైట్‌లో
అందుబాటులో ర్యాంకు కార్డులు
వాట్సాప్ నెంబర్
9552300009 ద్వారా
కూడా ఫలితాలు తెలుసుకోవచ్చు



# పొదుపు మంత్రంపై కేబినేట్‌లో చర్చ

వారానికి ఓ సారి వెహికిల్ హాలిడే ప్రతిపాదన
వర్క్‌ఫ్రమ్‌పైనా మావేశంలో సుదీర్ఘ చర్చ
మంత్రులు సైకిళ్లపై సచివాలాయానికి రావాలసి సూచన
ప్రజలకు అవహ్వాన కల్పించాలని  నిర్ణయం

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన గురువారం సచివాలయంలో కేబినెట్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై మంత్రులతో సీఎం చంద్రబాబు చర్చించారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ సూచించిన పొదుపు చర్యలపై ప్రత్యేకంగా కేబినెట్‌లో చర్చించారు. ఏపీలో ఉద్యోగులకు వర్క్ ఫ్రమ్ హోంపై చర్చించినట్లు సమాచారం. సూర్యఘర్, పీఎం కుసుంను సీరియస్‌గా తీసుకోవాలని సీఎం ఆదేశించారు. దేశాన్ని కాపాడుకోవడం అందరి బాధ్యత అని సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు. కాన్వాయ్‌ల తగ్గింపుతో సరిపోదని.. మరిన్ని పొదుపు చర్యలు అవసరమని అభిప్రాయపడ్డారు. ప్రజలకు ముందుగా అవగాహన కల్పిద్దామని తెలిపారు. వారానికి ఒక రోజు నో వెహికల్ డే పాటిద్దామని పిలుపునిచ్చారు. కొన్ని రోజులు మంత్రుల విదేశీ పర్యటనలు రద్దు చేసుకోవాలని అన్నారు. ఎమ్మెల్యేలు, మంత్రులు పబ్లిక్ ట్రాన్స్‌పోర్ట్ వాడాలని సూచించారు. అవసరమైతే సెక్రటేరియట్‌కి సైకిల్ మీద రావాలని మార్గనిర్దేశం చేశారు. సంక్షోభ నిర్వహణ అందరికీ రావాలని సూచించారు. సంక్షోభాన్ని మేనేజ్ చేయడం అందరు తెలుసుకోవాలని సూచించారు. ఈ విషయంలో మంత్రులు, అధికారులకు బాధ్యత ఉంటుందని తెలిపారు. దేశాన్ని మనం కాపాడుకోవాలని చెప్పారు. అందరం కాన్వాయ్‌లు తగ్గించుకుంటే సరిపోదని అన్నారు. ఇంకా ఇతర పొదుపు చర్యలు తీసుకోవాలని తెలిపారు.

పొదుపు చర్యలకు దిగిన

## ఢిల్లీ ప్రభుత్వం



వారానికి రెండు రోజులు
వర్క్ ఫ్రమ్ హోమ్
వారానికి ఒకరోజు నో
వెహికిల్ డే

2లో

సిఎం రేఖాగుప్తా పలు
నిర్ణయాలు ప్రకటన

## ఉత్తర్‌ప్రదేశ్‌లో గాలివాన బీభత్సం.. 54 మంది మృతి



ఉత్తరప్రదేశ్‌లో పెను తుపాను సృష్టించిన బీభత్సం
ఈదురు గాలులు, వర్షానికి 54 మందికి పైగా మృతి
ప్రయాగ్‌రాజ్‌లో అత్యధికంగా 16 మంది మృత్యువాత
చెట్లు కూలి, గోడలు పడి పలువురి దుర్మరణం
కొనసాగుతున్న సహాయక చర్యలు.. మృతుల సంఖ్య పెరిగే అవకాశం

ఉత్తరప్రదేశ్‌లో నిన్న సాయంత్రం సంభవించిన పెను తుపాను తీవ్ర విషాదాన్ని మిగిల్చింది. భారీ వర్షం, ధూళి, బలమైన ఈదురు గాలులతో కూడిన ఈ విలయానికి రాష్ట్రంలోని పలు జిల్లాల్లో మృతుల సంఖ్య 54కి చేరింది.

ఈ ప్రకృతి ప్రకోపానికి వందలాది చెట్లు నేలకూలాయి, ఇళ్లు దెబ్బతిన్నాయి, విద్యుత్, కమ్యూనికేషన్ వ్యవస్థలు పూర్తిగా స్తంభించిపోయాయి.

అధికారులు సహాయక చర్యలను ముమ్మరం చేశారు.

## చిన్న పరిశ్రమలకు భారీ ఊతం

ఏపీ ఎస్ఎంఈఎక్స్ ఏర్పాటుకు క్యాబినెట్ నిర్ణయం
లక్ష కోట్లతో రిలయన్స్ ఏఐ డేటా సెంటర్
మంత్రివర్గ నిర్ణయాలను వెల్లడించిన మంత్రి పార్థసారథి



## పేదల ఆకలి తీర్చడమే అన్నక్యాంటీన్ల లక్ష్యం

### పురపాలక  శాఖ మంత్రి  నారాయణ

పేదలకు నాణ్యమైన భోజనం అందించాలన్నదే సీఎం చంద్రబాబు లక్ష్యం' అని ఆంధ్రప్రదేశ్ పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ అన్నారు. గత ప్రభుత్వాన్ని ప్రజలు ఎంత కోరినా అన్న క్యాంటీన్లను మూసివేసిందని విమర్శించారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వంలో అన్న క్యాంటీన్ల నిర్వహణలో నాణ్యతకు అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నామని మంత్రి నారాయణ పేర్కొన్నారు. కృష్ణలంక, రాణిగారితోటలోని అన్న క్యాంటీన్లను గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పేదలకు అందిస్తున్న ఆహారం నాణ్యత, పరిశుభ్రత, తాగునీటి సదుపాయాలను స్వయంగా పరిశీలించారు. రూ.5 చెల్లించి టోకెన్ తీసుకున్న మంత్రి.. అందరితో కలిసి భోజనం చేశారు. ఆయనతో పాటు విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్



కమిషనర్ ధ్యానచంద్ర ఉన్నారు. అనంతరం క్యాంటీన్లలో ప్లేట్లు శుభ్రపరిచే విధానం, ఆహారం వడ్డించే ప్రాంతాల్లో పరిశుభ్రత, మినరల్ వాటర్, కూలర్లు, దోమతెరలు, ప్రత్యేక పార్కింగ్ వంటి సదుపాయాలను మంత్రి పరిశీలించారు. భోజనం చేస్తున్న ప్రజలను నేరుగా అడిగి ఆహారం నాణ్యతపై అభిప్రాయాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ

## చట్టాన్ని ధిక్కరించే ధైర్యం ఆ కంపెనీలకు ఎలా వచ్చింది?

ఆక్వా ఫీడ్ ధరల పెంపు అంశంపై జగన్ స్పందన
ఫీడ్ కంపెనీలతో కూటమి ప్రభుత్వం కుమ్మక్కైందంటూ తీవ్ర విమర్శలు
ధరలు తక్షణమే పూర్తిగా ఉపసంహరించుకోవాలంటూ డిమాండ్
లేకపోతే రైతులతో కలిసి ఆందోళనలు చేపడతామని హెచ్చరిక

2లో



ఆంధ్రప్రదేశ్‌లో ఆక్వా ఫీడ్ ధరల పెంపు అంశంపై రాజకీయ దుమారం రేగుతోంది. ఈ విషయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు, టీడీపీ కూటమి ప్రభుత్వంపై వైసీపీ అధినేత, మాజీ సీఎం జగన్ తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. ఫీడ్ కంపెనీలతో ప్రభుత్వం కుమ్మక్కై, కమీషన్ల కోసం ఆక్వా రైతులను దారుణంగా దోచుకుంటోందని ఆయన సంచలన ఆరోపణలు చేశారు. పెంచిన ధరలను తక్షణమే పూర్తిగా ఉపసంహరించుకోవాలని, లేనిపక్షంలో రైతులతో కలిసి రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు

## చిన్న పరిశ్రమలకు భారీ ఊతం

రాష్ట్ర సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమ( ఎంఎస్ఎంఈ)లకు ఈక్విటీ, ప్రత్యామ్నాయ ఆర్థిక వనరులను మరింత సులభంగా అందుబాటులోకి తీసుకురావడం లక్ష్యంగా ఆంధ్రప్రదేశ్ ఎస్ఎంఈ ఎక్స్ఛేంజ్ (ఏపీఎస్ఎంఈఎక్స్) ప్రారంభానికి మంత్రిమండలి ఆమోదం తెలిపింది. ఇందుకోసం రాష్ట్ర స్థాయి టాస్క్‌ఫోర్స్ ఏర్పాటుకు కూడా నిర్ణయించింది. ఇది ఏపీఎస్ఎంఈఎక్స్ రూపకల్పనకు సంబంధిత వర్గాలతో సంప్రదింపులు, రెగ్యులేటరీ సంస్థలతో సమన్వయంతో సమగ్ర ప్రతిపాదనలను రూపొందించి సమర్పిస్తుంది. విశాఖపట్నం జిల్లాలో కేబుల్ ల్యాండింగ్ స్టేషన్‌తో అనుసంధానంగా గిగా స్కేల్ ఏఐ డేటా సెంటర్ ఏర్పాటు చేయడానికి రిలయెన్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్‌కు 854.97 ఎకరాల భూమి కేటాయించి.. ప్రోత్సాహకాలను విస్తరించాలని క్యాబినెట్ నిర్ణయించింది. విశాఖ జిల్లాలోని పోలిపల్లి, భోగాపురం ఈస్ట్, భోగాపురం వెస్ట్ గ్రామాల్లో ఈ డేటా సెంటర్ నెలకొల్పుతారు. భూమిని 25 శాతం రాయితీతో కేటాయిస్తారు. రూ.1,08,010 కోట్ల భారీ పెట్టుబడితో వచ్చే ఈ ప్రాజెక్టు ద్వారా సుమారు 1000 మందికి ప్రత్యక్ష ఉపాధి అవకాశాలు లభిస్తాయి. అలాగే క్యారియర్ ఎయిర్‌కండిషనింగ్ అండ్ రెఫ్రిజిరేషన్ లిమిటెడ్ సంస్థ తిరుపతి జిల్లా శ్రీసిటీలో అడ్వాన్స్‌డ్ ఎయిర్ కండిషనింగ్, రిఫ్రిజరేషన్ ఉత్పత్తుల తయారీ యూనిట్ నెలకొల్పడానికి కూడా మంత్రిమండలి ఆమోదం తెలిపింది. గురువారం అమరావతి సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన క్యాబినెట్ సమావేశమైంది. రాష్ట్రస్థాయి పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డు(ఎస్ఐపీబీ) సిఫారసుల ఆమోదం సహా క్యాబినెట్ తీసుకున్న నిర్ణయాలను మంత్రి కొలుసు పార్థసారథి విలేకరులకు వివరించారు.

## పేదల ఆకలి తీర్చడమే అన్నక్యాంటీన్ల లక్ష్యం

మాట్లాడుతూ.. 'అన్న క్యాంటీన్లలో పరిశుభ్రమైన వాతావరణంలో ఎంతో రుచికరమైన ఆహారం అందిస్తున్నారు. వారానికి ఒకరోజు మున్సిపల్ కమిషనర్లు స్వయంగా భోజనం చేసి నాణ్యతను పరిశీలించాలని ఆదేశాలు జారీ చేశామని తెలిపారు. ఇటీవల గ్రామీణ ప్రాంతాల్లోనూ కొత్తగా అన్న క్యాంటీన్లు ప్రారంభించామని చెప్పుకొచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రతిరోజూ సుమారు 3.5 లక్షల మంది అన్న క్యాంటీన్లలో భోజనం చేస్తున్నారని మంత్రి నారాయణ వెల్లడించారు.

## చట్టాన్ని ధిక్కరించే ధైర్యం ఆ కంపెనీలకు ఎలా వచ్చింది?:

చేపడతామని జగన్ హెచ్చరించారు. చంద్రబాబు అధికారంలోకి వచ్చిన నాటి నుంచి రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలతో పాటు ఆక్వా రైతులు కూడా తీవ్రంగా నష్టపోయారని జగన్ విమర్శించారు. "మీ పరిపాలనలో దోపిడీకి ఏ రంగమూ మినహాయింపు కాదు. చివరకు ఆక్వా ఫీడ్ ధరల విషయంలో కంపెనీలతో కుమ్మక్కై ఆక్వా రైతులను కూడా దోచుకుంటున్నారు" అని ఆయన ధ్వజమెత్తారు. ఫీడ్ కంపెనీల యాజమాన్యాలు టీడీపీ సానుభూతిపరులని, కమీషన్ల కోసం వారితో చంద్రబాబు లాలూచీ పడ్డారని, అందుకే వారు అడ్డగోలుగా ధరలు పెంచుతున్నా ప్రభుత్వం మౌనంగా ఉందని ఆరోపించారు. తమ ప్రభుత్వ హయాంలో ఆక్వా రైతులను సిండికేట్ల నుంచి, దళారుల బారి నుంచి కాపాడేందుకు ప్రత్యేక చట్టం తీసుకువచ్చి, ముఖ్యమంత్రి చైర్మన్‌గా 'ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఆక్వాకల్చర్ డెవలప్‌మెంట్ అథారిటీ' (ఏపీఎస్ఏడీఏ)ని ఏర్పాటు చేశామని జగన్ గుర్తుచేశారు. ఈ సంస్థ ద్వారా సీడ్, ఫీడ్ నాణ్యత, ధరలను నియంత్రించడంతో పాటు, ఆక్వా ఉత్పత్తులకు ప్రభుత్వమే ధర నిర్ణయించేలా చర్యలు తీసుకున్నామని తెలిపారు. దీనికితోడు, ఆక్వా రైతులకు యూనిట్ కరెంటును కేవలం రూ.1.50కే అందించి అండగా నిలిచామని పేర్కొన్నారు. అయితే, టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఉద్దేశపూర్వకంగానే ఏపీఎస్ఏడీఏను నిర్వీర్యం చేసి, తమ ప్రభుత్వ చర్యలన్నింటినీ నీరుగార్చిందని విమర్శించారు. ఏపీఎస్ఏడీఏ అనుమతి లేకుండా కంపెనీలు ధరలు పెంచాయని ప్రభుత్వం ఇప్పుడు చెప్పడం ప్రజల చెవిలో పువ్వులు పెట్టడానికేనని జగన్ ఎద్దేవా చేశారు. "ఒక ప్రభుత్వాన్ని, చట్టాన్ని ధిక్కరించే ధైర్యం ఆ కంపెనీలకు ఎలా వచ్చింది? వాళ్లు మీవాళ్లు కాబట్టే కదా?" అని ఆయన సూటిగా ప్రశ్నించారు. ఫీడ్ ధరల పెంపును తాత్కాలికంగా నిలిపివేశామంటూ ప్రభుత్వం మొసలి కన్నీరు కార్చడం మానుకోవాలని హితవు పలికారు. పెంచిన ధరలను పూర్తిగా వెనక్కి తీసుకునే వరకు తమ పోరాటం ఆగదని, రైతుల పక్షాన వైసీపీ అండగా నిలుస్తుందని జగన్ స్పష్టం చేశారు.

## అడ్వొకేట్ దుస్తుల్లో కోర్టుకు వచ్చిన మమతా బెనర్జీ..

పశ్చిమ బెంగాల్ మాజీ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ న్యాయవాద హోదాపై భారత బార్ కౌన్సిల్ (బీసీఐ) ఆరా తీస్తోంది. గురువారం ఆమె కలకత్తా హైకోర్టులో న్యాయవాది దుస్తులు ధరించి ఒక ప్రజా ప్రయోజన వ్యాజ్యం (పిల్)లో వాదనలు వినిపించడమే ఇందుకు కారణమైంది. ఈ పరిణామంపై స్పందించిన బీసీఐ, ఆమె న్యాయవాద వృత్తికి సంబంధించిన పూర్తి వివరాలను రెండు రోజుల్లోగా అందించాలని పశ్చిమ బెంగాల్ బార్ కౌన్సిల్‌ను ఆదేశించింది. మమతా బెనర్జీ ఎన్‌రోల్‌మెంట్ నంబర్, నమోదు చేసుకున్న తేదీ, ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు (2011-2026) ప్రాక్టీస్‌ను నిలిపివేశారా లేదా, తిరిగి ఎప్పుడు పునరుద్ధరించుకున్నారు వంటి వివరాలను సమర్పించాలని బీసీఐ తన లేఖలో కోరింది. రాజ్యాంగబద్ధమైన పదవిలో కొనసాగినందున, ఆమె న్యాయవాద వృత్తి హోదాపై వాస్తవాలను ధ్రువీకరించుకోవాల్సిన అవసరం ఉందని బీసీఐ స్పష్టం చేసింది. ఈ కేసుకు సంబంధించిన అన్ని ఒరిజినల్ రికార్డులను భద్రపరచాలని, ఎలాంటి మార్పులు చేయరాదని కూడా ఆదేశాలు జారీ చేసింది. ఇటీవల ముగిసిన అసెంబ్లీ ఎన్నికల తర్వాత రాష్ట్రంలో జరిగిన హింసపై దాఖలైన పిల్‌పై విచారణ సందర్భంగా మమత, ప్రధాన న్యాయమూర్తి సుజోయ్ పాల్ నేతృత్వంలోని ధర్మాసనం ముందు వాదనలు వినిపించారు. తన ట్రేడ్‌మార్క్ తెలుపు చీరపై నల్లకోటు ధరించి కోర్టుకు హాజరైన ఆమె, రాష్ట్రంలో మహిళలు, మైనారిటీలపై దాడులు ఆందోళనకర స్థాయికి చేరాయని ఆరోపించారు. తాను 1995లోనే న్యాయవాదిగా నమోదు చేసుకున్నానని, క్రమం తప్పకుండా సభ్యత్వాన్ని పునరుద్ధరించుకుంటున్నానని ఆమె ధర్మాసనానికి వివరించారు. అడ్వొకేట్ దుస్తుల్లో కోర్టుకు వచ్చిన మమతా బెనర్జీ..

# చంద్రబాబు విజన్‌కు నాబార్డు ఊతం

ఆర్థిక క్రమశిక్షణ, ముందుచూపు, లెక్కల ఆధారిత పాలన.. ఇవి కలిసొస్తేనే రాష్ట్ర అభివృద్ధి వేగం పెరుగుతుంది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అదే దిశలో అడుగులు వేస్తున్నారని నాబార్డు క్రెడిట్ ప్లాన్ స్పష్టం చేస్తోంది. నాబార్డ్ రూపొందించిన 202627 రుణ ప్రణాళిక కేవలం ఒక ప్రకటన కాదు.. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు గట్టి రోడ్ మ్యాప్. రూ.5.11 లక్షల కోట్ల క్రెడిట్ ప్లాన్.. గత ఏడాది రూ.4.24 లక్షల కోట్లతో పోలిస్తే సుమారు 20శాతం వృద్ధి. ఇది యాదృచ్ఛిక సంఖ్య కాదు; రాష్ట్ర అవసరాలు, రంగాల ప్రాధాన్యత, వృద్ధి లక్ష్యాలను సమన్వయం చేసిన లెక్కల ఫలితం. ఇందులో రూ.2.55 లక్షల కోట్లు వ్యవసాయ రంగానికి కేటాయించడం.. మొత్తం ప్రణాళికలో దాదాపు సగం వాటా రైతు కేంద్రిత దృష్టికి నిదర్శనం. పంట రుణాలకు రూ.1.66 లక్షల కోట్లు కేటాయించడం ద్వారా రైతుకు నేరుగా మద్దతు అందేలా వ్యవస్థను బలోపేతం చేస్తున్నారు. పశుసంవర్ధకానికి రూ.34,972 కోట్లు, ఫిషరీస్‌కు రూ.21,098 కోట్లు. మొత్తంగా రూ.56,000 కోట్లకు పైగా గ్రామీణ ఆదాయాన్ని విభిన్న మార్గాల్లో పెంచే ప్రయత్నం. వ్యవసాయ యాంత్రీకరణకు రూ.8,265 కోట్లు కేటాయించడం ద్వారా ఉత్పాదకత పెంపు, ఖర్చుల తగ్గింపు లక్ష్యంగా పెట్టుకున్నారు. హార్టికల్చర్‌కు రూ.11,961 కోట్లు. ఇది కేవలం ఒక రంగానికి కేటాయింపు కాదు, రాష్ట్ర భవిష్యత్తు దిశ. ఇందులో రాయలసీమ, ప్రకాశం జిల్లాలకు రూ.5,313 కోట్లు ప్రత్యేకంగా కేటాయించడం.. ప్రాంతీయ అసమానతలను తగ్గించే సమతౌల్య దృష్టి. ఏడాదికి 450 లక్షల మెట్రిక్ టన్నుల ఉత్పత్తి లక్ష్యం. ఇది సంఖ్య మాత్రమే కాదు, మార్కెట్, ఎగుమతులు, విలువ ఆధారిత పరిశ్రమలకు బాట. వ్యవసాయ మౌలిక సదుపాయాలకు రూ.9,957 కోట్లు, అనుబంధ కార్యకలాపాలకు రూ.12,687 కోట్లు. ఈ కేటాయింపులు గ్రామీణ ఆర్థిక వ్యవస్థను పటిష్టం చేసే పునాది. మరోవైపు ఎంఎస్ఎంఈలకు రూ.1.64 లక్షల కోట్లు కేటాయించడం, ఉపాధి సృష్టి, స్థానిక పరిశ్రమల అభివృద్ధికి గట్టి మద్దతు. ఇక్కడ ప్రత్యేకంగా గమనించాల్సింది.. ఇది ప్రభుత్వ ఖజానా నుంచి నేరుగా ఖర్చు కాదు; బ్యాంకింగ్ వ్యవస్థ ద్వారా ప్రవహించే రుణాల ప్రణాళిక. అంటే, ప్రభుత్వం మార్గనిర్దేశం చేస్తుంది, బ్యాంకులు అమలు చేస్తాయి, లబ్ధిదారులు ఉపయోగించుకుంటారు. ఈ సమన్వయం సాధించడమే నాయకత్వ పటిమకు నిదర్శనం. చంద్రబాబు పాలనలో అభివృద్ధి అనేది నినాదం కాదు.. నంబర్లలో కనిపించే వాస్తవం. రూ.5.11 లక్షల కోట్ల ప్రణాళిక వెనుక ఉన్న ఆలోచన.. రైతు బలపడితేనే రాష్ట్రం బలపడుతుంది అన్న నమ్మకం. వ్యవసాయం, హార్టికల్చర్, ఆక్వాకల్చర్, ఎంఎస్ఎంఈ ఈ నాలుగు స్తంభాలపై రాష్ట్ర ఆర్థిక భవిష్యత్తును నిలబెట్టే ప్రయత్నం.

## లోయపల్లి: 'ఉపాధి' సంక్షోభానికి సూచిక

బస్టాండ్ దగ్గర పనికోసం ఎదురుచూస్తున్న మహిళలు, గుట్టలపై జరిగే పనికోసం కిలోమీటర్ల కొద్దీ నడిచే కూలీలు... పనికోసం తండ్లాట... దొరకకపోతే నిరాశ...! లోయపల్లిలోని ఈ జీవన దృశ్యాలు గ్రామీణ భారతంలో విస్తరిస్తున్న ఉపాధి సంక్షోభానికి సూచికలు. పని దినాలు తగ్గిపోవడం, హాజరువేతన వ్యవస్థల్లో గందరగోళం, చెల్లింపుల ఆలస్యం కలిసి గ్రామీణ 'ఉపాధి'ని అనిశ్చితిలోకి నెట్టేస్తున్నాయి. రంగారెడ్డి జిల్లా మంచాల మండలంలోని లోయపల్లి ఆ మండలంలో అత్యధిక జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (నరేగా) జాబ్ కార్డులు ఉన్న రెండో పెద్ద గ్రామం. 202122లో ఇక్కడ ప్రతి కుటుంబానికి సగటున 50.3 పనిదినాలు లభించాయి. ఈ సంఖ్య క్రమంగా తగ్గుతూ 202526లో 20.52కి పడిపోయింది. వందరోజులు పని పూర్తిచేసిన కుటుంబాలు కేవలం మూడు మాత్రమే. రాష్ట్రవ్యాప్తంగా విస్తరిస్తున్న గ్రామీణ ఉపాధి సంక్షోభానికి లోయపల్లి ఒక చిన్న సూచిక మాత్రమే. లోయపల్లిలో 2000 పైచిలుకు కార్డులున్నాయి గానీ 200 మందే పనులు చేస్తున్నారు. మండలాధికారులు కుంటలు తవ్వించమన్నారు అని చెప్పారు సర్పంచ్ రఘురామ్. కానీ సేద్యపు కుంటలు తవ్వడమూ గుట్ట లెక్కడమూ చాలా కష్టమని ఇక్కడి మహిళా కార్మికులు చెబుతున్నారు. మాజీ వార్డు మెంబరు ఈరమల్లు వెంకటయ్య మాటల్లో చెప్పాలంటే, "గుట్టలు దూరం. గట్టిగుంటయి. తవ్వితే మట్టి ఎల్లదు. అందుకే ఎవ్వరూ సరిగా పోతలేరు". దీనిపై ఎంపీడీవో బాలశంకర్ స్పందిస్తూ, లోయపల్లిలో చదునైన భూమి తక్కువగా ఉందని, గుట్టల ప్రాంతాల్లో చదునైన భూమిని గుర్తించి పనులు చేపట్టే దిశగా ప్రయత్నాలు జరుగుతున్నాయని చెప్పారు. గుట్టలపై పనిచేయడం కోసం రానూ పోనూ రోజుకు ఎనిమిది కిలోమీటర్లు నడవాల్సిందేనని బొట్టు నీరజ తెలిపింది. "కింద పని లేదంటే గుట్ట లెక్కినం. ఇప్పుడు నాలుగు గుంపులు పోతున్నయి" అని తెలిపాడు మోరా సాయిలు. గత ఆరేళ్ళలో సగటున ఏడాదికి 67 పనిదినాలు వాడుకున్న సాయిలు కుటుంబం, 2025లో వారం రోజులే పనిచేసింది. ఈ నేపథ్యంలో నేను కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ నిర్వహిస్తున్న నరేగా మేనేజ్‌మెంట్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్ (ఎంఐఎస్)లో పని డిమాండ్ సరళిని పరిశీలించాను. 60 జాబ్ కార్డుదారుల దరఖాస్తులు, వారికి కేటాయించిన పని, సంబంధిత మస్టర్లు, పనిరోజులు, చెల్లింపుల వివరాలను గమనించాను. 2025 ఏప్రిల్‌లో 87 డిమాండ్లు నమోదయ్యాయి. పనికోసం ఎవరూ దరఖాస్తు చేసినట్టు ఆధారాలు కనిపించలేదు. మే నెలలో 334 డిమాండ్లు నమోదయ్యాయి. తొలి వారంలో ఒక్క దరఖాస్తు కూడా లేదు. 13వ తేదీ తర్వాతే పనులు మొదలయ్యాయి. డిమాండును ఆలస్యంగా నమోదు చేసి, తర్వాత పని కల్పించినట్టు చూపించారా వంటి సందేహాలు తలెత్తుతున్నాయి. ఒక మహిళకు మే 26 నుంచి వారం రోజుల పని లభించింది. నాలుగు రోజులు పని చేశాక, ఆమెతో పాటు గుంపులోని వారందరికీ రెండు రోజులు ఆబ్సెంట్ పడింది. కొన్ని మస్టర్లలో ఒకే రోజు గుంపులోని కూలీలందరికీ గైర్హాజరు నమోదైంది. ఇది యాప్ ఆధారిత హాజరు వ్యవస్థ ప్రభావమా? అసలేమైంది? దీనిపై ఫీల్డ్ అసిస్టెంట్ వివరణ కోసం అనేకసార్లు ప్రయత్నించినప్పటికీ స్పందన లేదు.

## పొదుపు మంత్రంనై కేబినేట్‌లో చర్చ

వాడే వాహనాలను ఎలక్ట్రిక్ వాహనాలుగా మార్చుకోవాలని మార్గనిర్దేశర చేశారు. మంత్రులు పబ్లిక్ ట్రాన్స్‌పోర్టు లేదా.. ఈవీ, సైకిల్ వినియోగించాలని నిర్ణయించారు. జిల్లాల పర్యటనల్లోనూ

కాస్ట్ కటింగ్ పాటించాలని నిర్ణయం తీసుకున్నారు. అధిక సంఖ్యలో సమావేశాలు వర్చువల్‌గా నిర్వహించాలని తెలిపారు. ప్రెజెన్స్ అవసరం లేని ఉద్యోగులకు వర్క్ ఫ్రమ్ హోమ్ ఇవ్వాలని నిర్ణయించారు. ప్రభుత్వ కార్యక్రమాల నిర్వహణలో ఖర్చులు తగ్గించాలని నిర్ణయం తీసుకున్నారు. పొదుపు చర్యలని మనం ఒకేసారి ప్రజలకు చెబితే ఇబ్బంది పడతారని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. నిదానంగా వెళ్దామని పవన్ కల్యాణ్ సూచించారు. రెండు రోజుల పాటు మనం ప్రజలకు అన్ని పొదుపు చర్యలు వివరిద్దామని సీఎం అన్నారు. అలానే చేద్దామని మిగతా మంత్రులు చెప్పారు. వర్క్ ఫ్రం హోం, కార్ పూలింగ్ పాటించాలని సీఎం సూచించారు. ఆయా శాఖల్లో చేపట్టాల్సిన పొదుపు చర్యలపై కార్యదర్శులు నివేదిక ఇవ్వాలని కోరారు. ఒక కేబినెట్ సబ్‌కమిటీని నియమిస్తే బాగుంటుందని వివరించారు. ముందుగా ప్రజలకు అన్ని విషయాలు విడమర్చి చెబుదామని మంత్రులు ప్రస్తావించారు. ప్రజలకు అవగాహన కలిగించిన తర్వాత మనం ఒక నిర్ణయం తీసుకుందామని డిప్యూటీ సీఎం చెప్పారు. అలాగే చేద్దామని ముఖ్యమంత్రి అన్నారు. కాగా, మంత్రివర్గ సమావేశానికి కార్యదర్శులు సమయానికి రాకపోవడంపై సీఎం చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. ముందుగా సమావేశం ఉందని చెప్పిన రాకపోతే ఎలా అని సీరియస్ అయ్యారు. సీరియస్‌నెస్ లేకపోతే ఎలా అని మందలించారు. ఈ భేటీకి సమయానికి రానివాళ్ల పేర్లు రాసుకుని సీరియస్ యాక్షన్ తీసుకోవాలని ఆదేశించారు. ఉద్యోగాల కల్పనపై కీలక ప్రాజెక్టులకు కేబినెట్ ఆమోదం తెలిపింది. కర్నూలు ఎయిర్‌పోర్ట్ పీపీపీ మోడ్‌లో అభివృద్ధిపై చర్చించారు. వివిధ సంస్థలకు భూ కేటాయింపులపై నిర్ణయం తీసుకున్నారు. ఓ+ూఓఇలకు నిధుల సౌలభ్యానికి ప్రత్యేక టీంను ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. సాగునీటి కాల్వల విస్తరణ, రోడ్లు, పరిశ్రమలకు మౌలిక సదుపాయాలపై మాట్లాడారు. శుద్ధ ఇంధనం, ఎనర్జీ, గ్రీన్ హైడ్రోజన్, భారీ సోలార్ ప్రాజెక్టులకు అనుమతి ఇచ్చారు. పంప్డ్ స్టోరేజీ, బయో గ్యాస్ యూనిట్లకు అనుమతి ఇచ్చారు. శుద్ధ ఇంధనం రంగంలో ఏపీని అగ్రస్థానంలో నిలిపేలా చర్యలు తీసుకోవాలని సీఎం చంద్రబాబు సూచించారు. విద్యుత్ సంస్థల్లో ఇంజినీరింగ్ పోస్టులు భర్తీ చేయాలని నిర్ణయం తీసుకున్నారు. అగ్రిగోల్డ్ కేసులపై ప్రత్యేక బృందాన్ని నియమించాలని మంత్రిమండలి సమావేశంలో నిర్ణయించారు.

## జిన్‌పింగ్‌పై ట్రంప్ ప్రశంసలు

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, చైనా అధినేత జిన్‌పింగ్ మధ్య గురువారం బీజింగ్‌లో ఉన్నత స్థాయి సమావేశం ప్రారంభమైంది. ఈ సందర్భంగా ఇరు దేశాల బృందాలను ఉద్దేశించి మాట్లాడిన అధ్యక్షుడు ట్రంప్ చైనా అధినేతపై ప్రశంసలు కురిపించారు. జిన్‌పింగ్‌ను కలవడం తనకు గౌరవమని, ఆయన తనకు మంచి స్నేహితుడని కొనియాడారు. ఇరు దేశాలకు అద్భుతమైన భవిష్యత్తు ఉందని వ్యాఖ్యానించారు. 'మా మధ్య మంచి సంబంధాలు ఉన్నాయి. పొరపొచ్చాలు వచ్చినప్పుడు కూడా మాట్లాడుకుని త్వరగా పరిష్కరించాము. మీరు ఒక గొప్ప నాయకుడు. ఇలా నేను మిమ్మల్ని ప్రశంసించడం కొందరికి నచ్చకపోవచ్చు. కానీ నేను ఉన్నది ఉన్నట్టు చెబుతున్నాను. చైనా, అమెరికాలు కలిసికట్టుగా అద్భుత భవిష్యత్తువైపు అడుగులు వేస్తున్నాయి ' అని ట్రంప్ అన్నారు. ఈ పర్యటన కోసం తాను అమెరికాకు చెందిన అత్యుత్తమ వ్యాపారవేత్తలను తీసుకొచ్చానని కూడా ట్రంప్ చెప్పారు. వారందరికీ చైనా అధినేత అంటే గౌరవమని చెప్పారు. ఇదే అతిపెద్ద శిఖరాగ్ర సమావేశమని కూడా వ్యాఖ్యానించారు. ఇక ఈ సమావేశాల ప్రారంభంలో చైనా అధినేత జిన్‌పింగ్ మాట్లాడుతూ ఇరు దేశాల మధ్య సహకారం ఉండాలని అభిలషించారు. చైనా-యూఎస్ బంధం స్థిరంగా ఉండాల్సిన ఆవశ్యకత గురించి కూడా మాట్లాడారు. ప్రస్తుతం ప్రపంచం దృష్టి తమ రెండు దేశాలపైనే ఉందని అన్నారు. గత శతాబ్దంలో చూడని మార్పులు ప్రస్తుతం జరుగుతున్నాయని చెప్పారు. అంతర్జాతీయంగా అల్లకల్లోల పరిస్థితులు ఉన్నాయని, ప్రపంచం నాలుగు రోడ్ల కూడలిలో ఉందని అభిప్రాయపడ్డారు. చైనా, యూఎస్‌లు తమ దౌత్య బంధంలో కొత్త అధ్యాయాన్ని ప్రారంభించాలని కూడా వ్యాఖ్యానించారు. రెండు రోజుల పాటు జరగనున్న ఈ శిఖరాగ్ర సమావేశంలో ఎన్‌విడియా సంస్థ సీఈఓ జెన్సన్ హువాంగ్, టెస్లా అధినేత ఎలాన్ మస్క్, యాపిల్ సీఈఓ టిమ్ కుక్ పాల్గొంటున్నారు. ద్వైపాక్షిక వాణిజ్యం, ఇరాన్ యుద్ధం, టెక్నాలజీతో పాటు తైవాన్ అంశంపై కూడా చర్చించేందుకు ట్రంప్ చైనాలో పర్యటిస్తున్నారు. వ్యవసాయ ఉత్పత్తులు, ప్యాసింజర్ విమానాలను చైనాకు మరింతగా ఎగుమతి చేసేలా ఒప్పందం కుదుర్చుకునేందుకు ట్రంప్ ప్రయత్నిస్తున్నారు.

## సీఎం విజయ్ కీలక నిర్ణయం..

తమిళనాడులోని ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లకు ముఖ్యమంత్రి విజయ్ ప్రభుత్వం గురువారం శుభవార్త అందించింది. వారి కరవు భత్యాన్ని (డీఏ) 2 శాతం పెంచుతూ కీలక నిర్ణయం తీసుకుంది. దీంతో డీఏ 58 శాతం నుంచి 60 శాతానికి పెరిగింది. ఈ నిర్ణయం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా సుమారు 16 లక్షల మందికి ప్రయోజనం చేకూరనుంది. కేంద్ర ప్రభుత్వం తమ ఉద్యోగులకు డీఏను 58 శాతం నుంచి 60 శాతానికి పెంచిన నేపథ్యంలో, అదే ప్రయోజనాన్ని రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు కూడా వర్తింపజేస్తున్నట్లు ప్రభుత్వం ఒక అధికారిక ప్రకటనలో తెలిపింది. ఈ పెంపు 2026 జనవరి 1 నుంచే వర్తిస్తుందని స్పష్టం చేసింది. ఈ డీఏ పెంపు వల్ల రాష్ట్ర ఖజానాపై ఏటా సుమారు రూ.1,230 కోట్ల అదనపు భారం పడనుందని అధికారులు అంచనా వేశారు. అయినప్పటికీ, ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్ల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్లు ప్రభుత్వం పేర్కొంది. ప్రజా సంక్షేమ పథకాల అమలులో ఉద్యోగుల పాత్ర కీలకమని ముఖ్యమంత్రి విజయ్ నేతృత్వంలోని ప్రభుత్వం ఈ సందర్భంగా గుర్తు చేసింది. ప్రభుత్వ తాజా నిర్ణయంపై ఉద్యోగ సంఘాలు, పెన్షనర్ల సంఘాలు హర్షం వ్యక్తం చేశాయి. పెరుగుతున్న ద్రవ్యోల్బణం, జీవన వ్యయాల నుంచి ఇది కొంత ఉపశమనం కలిగిస్తుందని వారు అభిప్రాయపడ్డారు. పెంచిన డీఏ, బకాయిల చెల్లింపునకు సంబంధించి ప్రభుత్వం త్వరలో పూర్తిస్థాయి ఉత్తర్వులు జారీ చేయనుంది.

## ఏపీ పీజీఈసెట్ ఫలితాలు విడుదల

ఉన్నత విద్యా ప్రవేశాలకు నిర్వహించే ఏపీ పీజీఈసెట్-2026 ఫలితాలు విడుదలయ్యాయి. ఆంధ్రప్రదేశ్ మంత్రి నారా లోకేశ్ సామాజిక మాధ్యమ వేదికల ద్వారా వీటిని విడుదల చేశారు. 9,990 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా, 9,320 మంది ఉత్తీర్ణత సాధించినట్లు వెల్లడించారు. ఉత్తీర్ణత శాతం 93.29 శాతంగా ఉంది. ర్యాంకు కార్డులు అధికారిక వెబ్ సైట్ లో అందుబాటులో ఉన్నాయని తెలిపారు. రిజిస్ట్రేషన్ నెంబర్, హాల్ టిక్కెట్ నెంబర్‌లను ఎంటర్ చేసి ఫలితాలు తెలుసుకోవచ్చు. ఈ పోర్టల్ నుంచి ఫలితాలను డౌన్ లోడ్ చేసుకోవచ్చు. వాట్సాప్ నెంబర్ 9552300009 ద్వారా కూడా ఫలితాలు తెలుసుకోవచ్చని సూచించారు. ఏపీ పీజీఈసెట్-2026లో అర్హత సాధించిన విద్యార్థులకు మంత్రి లోకేశ్ అభినందనలు తెలియజేశారు.

## ఉత్తర్‌ప్రదేశ్‌లో గాలివాన బీభత్సం..

అధికారిక లెక్కల ప్రకారం ప్రయాగ్‌రాజ్‌లో అత్యధికంగా 16 మంది మరణించారు. భదోహీలో 15 మంది, మీర్జాపూర్‌లో 10 మంది, ఫతేపూర్‌లో 9 మంది, హర్దోయిలో ఇద్దరు, కాన్పూర్ దేహత్, కౌశాంబి జిల్లాల్లో ఒక్కొక్కరు చొప్పున ప్రాణాలు కోల్పోయారు. ప్రయాగ్‌రాజ్‌లోని హండియా, ఫూల్‌పూర్, సోరావ్, మేజా ప్రాంతాల్లో నష్టం తీవ్రంగా ఉంది. నగరంలోని పలు ప్రధాన రహదారులపై చెట్లు కూలిపోవడంతో ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడింది. పవిత్ర త్రివేణి సంగమం వద్ద యాత్రికుల కోసం ఏర్పాటు చేసిన గుడిసెలు సైతం గాలి ధాటికి ధ్వంసమయ్యాయి. భదోహీ జిల్లాలో పరిస్థితి అత్యంత దయనీయంగా మారింది. సాయంత్రం 5 గంటల సమయంలో వాతావరణం ఒక్కసారిగా మారిపోయి, దట్టమైన ధూళి తుపానుతో చీకట్లు అలుముకున్నాయి. బలమైన గాలులకు ఇళ్ల పైకప్పులు, సోలార్ ప్యానెళ్లు కొట్టుకుపోయాయి. సురియావాన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఖర్గసేన్‌పూర్ గ్రామంలో ఒకే కుటుంబానికి చెందిన తల్లి, ఆమె ముగ్గురు కుమార్తెలు చెట్టు కూలిన ఘటనలో మరణించడం పెను విషాదాన్ని నింపింది. బుదౌన్ జిల్లాలోనూ తుపాను తీవ్ర నష్టాన్ని కలిగించింది. బిసోలి పోలీస్ స్టేషన్ పరిధిలో ఓ గుడిసె గోడ కూలి మౌసమి (10), రజని (9) అనే ఇద్దరు బాలికలు మృతి చెందారు. మరో ఘటనలో, తన తండ్రికి భోజనం తీసుకెళ్తున్న అన్షుల్ శర్మ (22) అనే యువకుడిపై చెట్టు విరిగిపడటంతో అక్కడికక్కడే మరణించాడు. ఓ ట్రక్కు డ్రైవర్ కూడా ఇలాంటి దుర్ఘటనలోనే ప్రాణాలు విడిచాడు.

తుపాను ప్రభావిత ప్రాంతాల్లో సహాయక బృందాలు రంగంలోకి దిగాయి. అయితే, మొబైల్ నెట్‌వర్క్‌లు దెబ్బతినడంతో సహాయక చర్యలకు ఆటంకాలు ఎదురవుతున్నాయని అధికారులు తెలిపారు. నష్టం అంచనా ఇంకా కొనసాగుతుండటంతో మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దెబ్బతిన్న విద్యుత్, రవాణా వ్యవస్థలను పునరుద్ధరించే పనులు కొనసాగుతున్నాయి.

# జాతి నిర్మాణంలో 'జుగల్బందీ'లు

ఏడు సంవత్సరాల క్రితం (6 ఆగస్టు 2019) ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్‌లో నా సహచరులతో పిచ్చాపాటీ చేస్తున్నాను. అంతకు ముందు రోజు పార్లమెంటు, కశ్మీర్‌కు ప్రత్యేక ప్రతిపత్తిని కల్పించిన అధికరణ 370ని రద్దు చేయడం గురించి మా సంభాషణ సాగుతోంది. కంప్యూటర్ సైంటిస్ట్ అయిన నా యువమిత్రుడు ఒకరు ఇలా వ్యాఖ్యానించారు: 'ఇప్పుడు మనం చూస్తుంది మోదీ రెండోపాలన ఆరంభం కాదు, అమిత్ షా మొదటి పాలన ప్రారంభం'. భారతదేశపు ఏకైక ముస్లిం మెజారిటీ రాష్ట్రమైన కశ్మీర్ స్థాయిని తగ్గించే పథక రచన, దాని అమలులో ప్రధానపాత్ర వహించింది కొత్త హోం మంత్రి అమిత్ షా అని మరి చెప్పనవసరం లేదు. అధికరణ 370 రద్దు అమిత్ షా పాలన ప్రారంభం అన్న వ్యాఖ్య ఒక అతిశయోక్తే. అయితే షా ఇప్పుడు భారత ప్రభుత్వంలో రెండో అత్యంత శక్తిమంతుడైన నాయకుడు మాత్రమే కాదు, ప్రధానమంత్రి మినహా మరెవరికీ లేని అధికారాలను పూర్తి స్వతంత్రతతో నిర్ణయాత్మకంగా చెలాయిస్తున్న నేత. మోదీషా జుగల్బందీ (ఇరువురి మధ్య అత్యంత సమన్వయంతో కూడిన రాజకీయ భాగస్వామ్యాన్ని సూచించే రూపకాలంకారమది) భారతీయ జనతా పార్టీ చరిత్రలోగానీ, స్వతంత్ర భారతదేశ పాలనా చరిత్రలోగానీ ప్రత్యేకమైనదేమీ కాదు. స్వతంత్ర భారతదేశ తొలి సంవత్సరాలలో జవహర్‌లాల్ నెహ్రూ, వల్లభ్‌భాయ్ పటేల్ మధ్య భాగస్వామ్యాన్నే చూడండి. అది సార్థకమైనది, ఆదర్శప్రాయమైనది. అయితే వర్తమాన రాజకీయాల తర్కవితర్కాలు ఆ శిఖర సమానులను ప్రత్యర్థులుగా, పరస్పర శత్రువులుగా చిత్రిస్తున్నాయి. నిజానికి వారిరువురూ నిస్వార్థ స్నేహితులు, సన్నిహిత సహచరులు. దేశ విభజన కల్లోలంలో వారిరువురు అధికార స్వార్థాలకు తావివ్వకుండా తమ తమ విధ్యుక్త ధర్మాలను కలసికట్టుగా నిర్వహించి ఉండకపోతే సమైక్య, ప్రజాస్వామిక భారత గణతంత్ర రాజ్యం ఆవిర్భవించి వర్ధిల్లేదే కాదు. పటేల్ తన అసాధారణ రాజనీతిజ్ఞత, కార్యదక్షతతో భారతదేశాన్ని భౌగోళికంగా సమైక్యపరిచి, పరిపాలనా వ్యవస్థను ఆధునికీకరించారు. హిందూ మితవాదులను, వామపక్షీయులను నియంత్రించారు. డాక్టర్ అంబేడ్కర్ నిర్దేశకత్వంలో ఆరంభమైన రాజ్యాంగ నిర్మాణ ప్రక్రియకు కాంగ్రెస్ నుంచి పరిపూర్ణ, ఫలప్రదమైన మద్దతు లభించేలా చూశారు. అదే సమయంలో లౌకిక ప్రజాస్వామ్య సమాజంగా భారతదేశాన్ని తీర్చిదిద్దడంలో జవహర్‌లాల్ నెహ్రూ కీలకపాత్ర వహించారు. సమ్మిళిత పౌరసత్వాన్ని ప్రోత్సహించడం, మైనారిటీలకు సమాన హక్కులు కల్పించడం, జెండర్ సమానత్వాన్ని సమర్థించడం, సకల అంతరాలకు అతీతంగా వయోజన ఓటు హక్కు కల్పించడం మొదలైన ప్రగతిశీల కృషితో ఆసేతు హిమాచలం సమస్త భారతీయులలో భావోద్వేగ సమైక్యతను నిర్మించి పెంపొందించారు. పలు విషయాలలో నెహ్రూ, పటేల్ మధ్య విభేదాలు ఉన్నాయి. అయితే విశాల జాతీయ ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ఆ విభేదాలను విస్మరించి వారు కలసికట్టుగా కృషి చేశారు. డాక్టర్ అంబేడ్కర్, ఇతర నాయకులు, సమర్థులైన సివిల్ సర్వెంట్ల సహాయ సహకారాలు వారికి నిస్వార్థంగా లభించేవి. నవభారత నిర్మాణంలో నెహ్రూపటేల్ భాగస్వామ్యం కీలకమైన, నిర్ణయాత్మకమైన పాత్ర వహించిందని చరిత్రకారులు ధ్రువీకరించారు. 1960వ దశకంలో ప్రధానమంత్రి ఇందిరాగాంధీ తన ముఖ్య కార్యదర్శిగా మాజీ దౌత్యవేత్త పి.ఎన్.హక్సర్‌ను నియమించడంతో దేశ పాలనను నిర్ణయాత్మకంగా ప్రభావితం చేసిన రెండవ భాగస్వామ్యం ప్రభవించింది. ఇందిర కేబినెట్ మంత్రులలో మహాశక్తిమంతుడుగా హక్సర్ అతి కొద్ది కాలంలోనే పరిణమించారు. ఇందిరకు కుడి భుజంగా, ప్రభావశీల సలహాదారుగా ఆయన పేరు పొందారు. ఇందిరాగాంధీకి అజరామర కీర్తిప్రతిష్ఠలు సమకూర్చిన బంగ్లాదేశ్ విముక్తి యుద్ధం విజయంలో హక్సర్ కీలకపాత్ర నిర్వహించారు. వ్యవసాయం, అంతరిక్ష రంగాలలో ఉత్కృష్టమైన పరిశోధనలను ప్రోత్సహించారు. దేశ ఆర్థిక వ్యవస్థ పురోగతిని దెబ్బతీసిన ఇందిర ఆర్థిక విధానాల నిర్ణేత కూడా హక్సరే. 1975లో ప్రధాని ఇందిర తన రెండవ కుమారుడు సంజయ్‌గాంధీకి ప్రాధాన్యమిస్తూ హక్సర్‌ను తొలుత దూరంపెట్టి, ఆ తరువాత పూర్తిగా ఉపేక్షించారు. ఇలా మొదలైన ఇందిరసంజయ్ భాగస్వామ్యం భారత్ నిరంకుశ పాలనలోకి జారిపోవడానికి కారణమయింది. పౌర స్వేచ్ఛల అణచివేత జరిగింది. పత్రికా స్వాతంత్ర్యం హరించింది. న్యాయవ్యవస్థను ప్రభుత్వానికి అనుకూలంగా నియంత్రించారు. పౌర, పోలీసు అధికారులు తల్లీతనయులకు పూర్తిగా విధేయులు అవడం .

# వడ్డెర్లకు సబ్సిడీ రుణాలు మంజూరు చేయండి



**నంద్యాల ప్రతినిధి. మే 14 . (నంది పత్రిక ):**నంద్యాల ప్రభుత్వం వడ్డెరలకు సబ్సిడీ రుణాలు మంజూరు చేసి ఆదుకోవాలని వడ్డెర సంఘం నాయకులు మంజుల సుబ్బరాయుడు సంఘం నాయకుడు మంజుల జనార్ధన్ ఏపీ వడ్డెర సంఘం రాష్ట్ర కార్యదర్శి నంద్యాల జిల్లా వెంకటేశ్వర్లు చల్ల డిమాండ్ చేశారు.గురువారం నంద్యాల పట్టణంలోని సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో విలేకరులతో మాట్లాడుతూ తరతరాల నుండి వడ్డే పని చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నామని అన్నారు.ప్రభుత్వాలు ఎన్ని మారుతున్న వడ్డెరలను వాడుకుంటున్నారే కానీ మా బాగోవులను ఏ ప్రభుత్వం కూడా మాకు ఎటువంటి సబ్సిడీ రుణాలు ఇంతవరకు అందలేదని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రస్తుతం భవన నిర్మాణం పనులు లేక ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని అన్నారు.ప్రభుత్వం మాపై దయవుంచి సబ్సిడీ రుణాలు మంజూరు చేసి వడ్డెర కుటుంబాలను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరుచున్నాము.రాష్ట్రంలోని వడ్డెర్లకు ఉపాధి లాగేస్తున్నారని ఉపాధి కలిగించాలని వడ్డెర రజాగలం రాష్ట్రంలోని వడ్డెర్ల ఉపాధిని లాగేస్తుంటే ప్రస్తుతం గతంలో వడ్డెరలకు ప్రత్యేక జీవులతో హక్కులు కలిగి ఉన్నారని అన్నారు.అటువంటి జీవోలను తొలగించి వడ్డెర్లకు ఉపాధి లేకుండా చేస్తున్నారని అయితే ప్రస్తుతం ప్రవేశపెడుతున్న వడ్డెర సొసైటీలకు ఇస్తున్న రాయితీలతో వడ్డెర కొంత వేరా ఉపసమానం కలిగేటట్టుగా ఉందన్నారు రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సీనరీస్లో 50% రాయతీతో వడ్డెర సొసైటీలకు ఇవ్వడం ద్వారా ఉపాధి కలిగించిన ప్రభుత్వానికి రాష్ట్ర వడ్డెళ్ల తరఫున ధన్యవాదాలు రాష్ట్ర వ్యాప్తంగా 40 లక్షల మంది పైగా ఉన్న వడ్డెర్లు సామాజిక ఆర్థికంగా రాజకీయముగా విద్యా పరంగా ఇటువంటి అభివృద్ధికి నోచుకోలేదని అన్నారు.ప్రభుత్వాలు వడ్డెర్ల కోసం ఉన్న జీవోలను తిరిగి ఇవ్వడం ద్వారా కొంత కొంతవరకు మేలు జరుగుతుందని అన్నారు.ఈ సమావేశంలో సంపంగి మద్దిలేటి సంపంగి జమ్ములయ్య గొడ్డెళ్ల శంకర్ నారాయణ సురేష్ వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

# వివాహానికి హాజరైన మాజీ ఎంపీ, చైర్మన్, వైసిపి నాయకులు.



**బేతంచెర్ల మే 14 ( నందిపత్రిక )** బేతంచెర్ల పట్టణంలోని సంజీవనగర్ కాలనీకి చెందిన వైసిపి నాయకులు పాణ్యం టైలర్ ఆనంద్ & లక్ష్మీదేవి దంపతుల కుమారుడు పి.గోవర్ధన్ & బి. సింధుల వివాహం బేతంచెర్ల పట్టణంలోని సంజీవనగర్ కాలనీ లోని బిఎస్.మురళీధర్ రెడ్డి ఫంక్షన్ హాల్ లో గురువారం జరిగినది.ఈ వివాహానికి హిందూపురం మాజీ ఎంపీ గోరంట్ల మాధవ్,బేతంచెర్ల మండల ప్రజా పరిషత్ అద్యక్షులు బుగ్గన నాగభూషణం రెడ్డి, బేతంచెర్ల నగర పంచాయతీ చైర్మన్ సిహెచ్. చలం రెడ్డి వైసిపి సీనియర్ నాయకులు బుగ్గన చంద్రారెడ్డి,గొర్మాను కొండ గ్రామ మాజీ సర్పంచ్ కోడె వెంకటేశ్వర్లు,సంజీవ నగర్ వైసిపి నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని నూతన దంపతులను అక్షింతలు వేసి ఆశీర్వదించారు.

# పరిశుభ్రత మనందరి బాధ్యత.

## ఇంచార్జి కమిషనర్ శారదా దేవి.



**బీమవరం బ్యూరో చీఫ్ మే 14నంది పత్రిక** మన ఇంటితో పాటు నగరాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన బాధ్యత మనందరిడి ఖఅఱ నగరపాలక సంస్థ ఇంచార్జి కమిషనర్ శారదా దేవి అన్నారు. గురువారం ఉదయం నగర పాలక సంస్థ పరిధిలోని ఉపాధ్యాయ నగర్, అక్కరాంపల్లి నలంద స్కూల్, మారుతి నగర్ తదితర ప్రాంతాల్లో పారిశుధ్య పనులను పరిశీలించారు. నగరంలో పరిశుభ్రత పెంచడం, ప్రజల ఆరోగ్యాన్ని కాపాడుకోవడం మనందరి బాధ్యత ఖఅఱ తెలిపారు. నగరంలోని ఖాళీ స్థలాల్లో చెత్త వేస్తున్నారని దీని పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. కాలువల్లో, బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేయడం వలన అపరిశుభ్రత ఎక్కువవుతోందని తెలిపారు. భవన నిర్మాణ వ్యర్థాలు వేయకుండా తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. త్రాగునీరు కలుషితం కాకుండా చర్యలు చేపట్టాలని తెలిపారు. ఇంచార్జి కమిషనర్ వెంట సర్వేయర్ కోటేశ్వరరావు, టీపీఓ వంశీ, స్వర్ణ వార్డు కార్యదర్శులు, తదితరులు ఉన్నారు.



# మూడవ డివిజన్లో కోట్లు విలువ చేసే భూమి కబ్జాల పర్వం..

**కనపడుతుందా..? లేక కనబడనట్లు నటిస్తున్నారా..?మున్సిపల్ శాఖ అధికారులారా.**

**చిరు వ్యాపారులు చేస్తే కబ్జా..?**

**నాయకులు చేస్తే భజనా..?**

**మున్సిపల్ శాఖ అధికారులకు, మంత్రి నారాయణ కు అక్కల రెడ్డి నారాయణ రెడ్డి సూటి ప్రశ్న.**

**నెల్లూరు మే 14 నంది పత్రిక:** నెల్లూరు నగర వ్యాప్తంగా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన సమయం నుండి ప్రభుత్వ భూములు చాలావరకు కబ్జాకు గురవ్వాయని.. నాయకుల యొక్క అండా దండ పుష్కలంగా ఉన్న చోటా నాయకులు రాత్రికి రాత్రి కోట్లు విలువ చేసే భూములను కబ్జాలకు ఓడిగోడుతున్నారని.. చిన్నపాటి చిరు వ్యాపారులు తమ జీవనోపాధి నిమిత్తం రోడ్డు ప్రక్కన గల ప్రభుత్వపు స్థలాలలో ఒక గంట రెండు గంటలు తోపుడుబండ్లను పెట్టుకొని తమ జీవనోపాధిని కొనసాగిస్తుంటే మున్సిపల్ శాఖ అధికారులు వారి పై కఠిన చర్యలు తీసుకుంటూ పెనాల్టీలు వేస్తూ తక్షణమే రోడ్డు ప్రక్కన గల ప్రభుత్వ స్థలాలకు రక్షణ కల్పిస్తున్నామని గొప్పలు చెప్పుకుంటున్న నేపథ్యంలో నెల్లూరు నగర పరిధిలోని మూడవ డివిజన్ కిసాన్ నగర్ రోడ్డు ప్రక్కనగల ఆర్కే రెస్టారెంట్ అండ్ బార్ కి మైపాడు రోడ్డుకి మధ్యలో గల కోట్ల విలువ చేసే భూమిని కొందరు ఆక్రమించి రాత్రికి రాత్రే ప్రహరీ గోడ ఏర్పాటు చేశారని మూడవ డివిజన్ వైసీపీ ఇంచార్జ్ అక్కల రెడ్డి నారాయణరెడ్డి మున్సిపల్ శాఖ అధికారులు మరియు మంత్రి నారాయణ పై విరుచుకుపడ్డారు. ఈ సందర్భంగా ఓ ప్రకటనలో ఆయన మాట్లాడుతూ మధ్యతరగతి సామాన్య ప్రజలు తమ జీవనాపాది కొరకు తోపుడు బండ్లను రోడ్డు పక్కన పెట్టుకొని తమ జీవనోపాధిని కొనసాగిస్తుంటే వారిపై పిచ్చుకపై బ్రహ్మాస్త్రం లాగా ఫైన్ లు వేసి నానా తిప్పలు పెడుతూ రాక్షస ఆనందాన్ని అనుభవిస్తున్న అధికారులు, నాయకులు ఇప్పుడు ఏకంగా కోట్ల విలువ చేసే రోడ్డు ప్రక్కనగల భూమిని కబ్జా చేసే పర్వంలో భాగంగా ప్రహరీ గోడను ఏర్పాటు చేసి కబ్జా చేయడం ముక్కున వేలు వేసుకునే విధంగా ఉందని ఇంత దారుణానికి







వడికడుతున్నా..మంత్రి నారాయణ మరియు మున్సిపల్ శాఖ అధికారులు నిద్రమత్తులో ఉన్నారా అంటూ మూడవ డివిజన్ వైసీపీ ఇన్చార్జ్ అక్కల రెడ్డి నారాయణరెడ్డి ప్రజల తరఫున ఆక్రోశాన్ని వ్యక్తపరిచారు. అదేవిధంగా సంబంధిత అధికారులు తక్షణమే చర్యలు తీసుకొని అక్రమంగా నిర్మించిన ప్రహరీ గోడను తొలగించి ప్రభుత్వ భూమిని కాపాడాలని కోరారు.

## సమ్మర్ స్పోర్ట్స్ క్యాంప్ కి 8 రకాల క్రీడా సామాగ్రి ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి చేతుల మీదగా పంపిణీ.



**నంది పత్రిక ఆత్మకూరు మండలం....** నంద్యాల జిల్లా శ్రీశైలం నియోజకవర్గం ఆత్మకూరు పట్టణంలో స్టేడియం నందు శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి చేతుల మీద క్రీడా స్టేడియం నందు రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ తరఫున నిర్వహిస్తున్న సమ్మర్ స్పోర్ట్స్ క్యాంప్ కి సంబంధించి 8 రకాల క్రీడా సామాగ్రిని మరియు చిక్కిలను పంపిణీ చేయడం జరిగింది అదేవిధంగా ఆత్మకూరు ప్రభుత్వ కళాశాలలో కొన్ని నూతనంగా నిర్మిస్తున్నటువంటి స్పోర్ట్స్ స్టేడియంలను త్వరగా పూర్తి చేస్తారని సీనియర్ క్రీడాకారులు మనవి చేసినారు ఈ కార్యక్రమంలో సీనియర్ కళాకారులు మరియు టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది

## రాజుపాలెంలో శ్రీ వెంకటేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్ట



**మర్రిపాడు మే 14నంది పత్రిక :** రాజుపాలెం గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం నందు విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది.వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య వివిధ రకాల హోమాలు,అభిషేకాలు,ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి స్వామివారి విగ్రహాన్ని గర్భగుడిలో ప్రతిష్టించారు.ఈ పవిత్ర కార్యక్రమానికి గ్రామానికి చెందిన వివిధ ప్రాంతాల్లో స్థిరపడ్డ వారు,బంధుమిత్రులు,పరిసర గ్రామాల ప్రజలు తరలి రావడంతో గ్రామమంతా పండుగ వాతావరణాన్ని సంతరించుకుంది.

# ఇంటి స్థలాలు ఇచ్చేంతవరకు దశల వారి ఆందోళనలు





**నంద్యాల ప్రతినిధి. మే 14 . (నంది పత్రిక ):**నంద్యాల పట్టణంలో నీ ఇల్లు లేని నిరుపేదలకు ఇంటి స్థలాలు వచ్చేంతవరకు దశల వారి ఆందోళనలను నిర్వహిస్తామని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్ రంగనాయుడు తెలిపారు.పట్టణంలోని ఇంటి స్థ లాల అర్జీదారుల సమావేశం సిపిఐ కార్యాలయంలో మహిళా సమాఖ్య పట్టణ కార్యదర్శి సుశీలమ్మ అధ్యక్షతన జరిగింది.ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్ రంగనాయుడు సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ బాబా ఫక్రుద్దీన్ సిపిఐ పట్టణ కార్యదర్శి కె ప్రసాద్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి జి సోమన్న సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి లక్ష్మీదేవి పాల్గొన్నారు.అనంతరం సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్ రంగనాయుడు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు త్వరగా కాలయాపన చేయకుండా నంద్యాల పట్టణంలో ఇల్లు లేని నిరుపేదలకు రెండు సెంట్ల ఇంటి స్థలం కేటాయించాలని అన్నారు.ప్రభుత్వము అధికారంలోకి వచ్చిన అప్పటినుండి ఇప్పటికి నాలుగు సార్లు పేపర్ స్టేట్మెంట్లకే పరిమితమైనది త్వరగా పట్టణంలో అనుకూలమైన స్థలంలో ఇంటి స్థలం కేటాయించి ఇళ్ల నిర్మాణం చేపట్టాలని అన్నారు.ఎందుకంటే నంద్యాల పట్టణంలో సిపిఐ పట్టణ సమితి ఆధ్వర్యంలో దశలవారీగా సచి వాల యాలలో ఎమ్మార్వో కార్యాలయంలో ఇల్లు లేని నిరు పేదలతో వ్యక్తిగత అర్జీలు ఇప్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఇంటి స్థలాల అర్జీదారులు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది.

# రైతులకు యూరియా ఎరువుల కొరత రాకుండా తగిన చర్యలు తీసుకోవాలి.

## -సిపిఐ ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం

**నంద్యాల ప్రతినిధి. మే 14 . (నంది పత్రిక ):**జిల్లాలో రాబోవు ఖరీఫ్ సీజన్లో రైతులకు యూరియా ఎరువుల కొరత రాకుండా చర్యలు తీసుకోవాలని బ్లాక్ మార్కెట్ విక్రయాల నివారణతో పాటు ఆన్లైన్ డ్యాష్బోర్డ్ ఏర్పాటు చేయాలని కోరుతూ నంద్యాల జిల్లా కలెక్టర్ రాజ్ కుమారి గనియా కి డిమాండ్స్ కుడిన వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో. సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్ రంగనాయుడు ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జి సోమన్న. సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శిఎస్.బాబా ఫక్రుద్దీన్ ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి. కే భాస్కర్. రైతులు మదిలేటి. రమణ.జిలాని బాషా పాల్గొన్నారు.ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్ రంగనాయుడు. మాట్లాడుతూ నంద్యాల జిల్లాలో రాబోయే ఖరీఫ్ సీజన్ నేపథ్యంలో రైతులకు యూరియా ఎరువులు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అందుబాటులో ఉండే విధంగా జిల్లా యంత్రాంగం ముందస్తు చర్యలు చేపట్టవలసిందిగా కోరుతున్నామని ప్రస్తుతం అంతర్జాతీయ పరిస్థితులలో ఇరాన్హార్మోజ్ ప్రాంతంలో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితుల కారణంగా ఎరువుల దిగుమతులు మరియు సరఫరా వ్యవస్థపై ప్రభావం పడే అవకాశాలు ఉన్నాయని దేశవ్యాప్తంగా చర్చ జరుగుతోందని . ఈ పరిస్థితుల్లో రైతుల అవసరాలకు అనుగుణంగా ఎరువుల సరఫరాపై ప్రత్యేక దృష్టి పెట్టవలసిన అవసరం ఉందని అన్నారు.నంద్యాల జిల్లాలో రైతులు యూరియా కొరతతో ఇబ్బందులు పడకుండా కింది చర్యలు తీసుకోవాలని కోరుతూ ఈ కింది డిమాండ్లను అమలు చేయాలని కోరడమైనది.జిల్లాలోని అన్ని ఫెర్టిలైజర్ దుకాణాల్లో యూరియా మరియు ఇతర ఎరువుల నిల్వలను ప్రతిరోజూ పరిశీలించుట.రైతులకు ఎంఆర్పీ ధరలకే ఎరువులు విక్రయించేలా కఠిన చర్యలు తీసుకోవుట.బ్లాక్ మార్కెట్ విక్రయాలు, అక్రమ నిల్వలు, అధిక ధరలకు అమ్మకాలను నిరోధించుటకు ప్రత్యేక తనిఖీ బృందాలు ఏర్పాటు చేయుట.ప్రతి వారం మండల స్థాయిలో స్టాక్, అమ్మకాలు మరియు కొనుగోలు వివరాలను సమీక్షించుట.రైతుల ఫిర్యాదుల కోసం ప్రత్యేక హెల్ప్లైన్ లేదా ఫిర్యాదు కేంద్రం ఏర్పాటు చేయులని కోరుతున్నాము.



# ఇది బండి ఆత్మకూరు ప్రభుత్వ కళాశాల మైదానమట





**బండిఆత్మకూరు నంది పత్రిక మే 14**: పైన ఉన్న ఫోటోలు చూశారా! ఏ చెత్తకుప్పల ప్రాంతమో! లేక డ్రైనేజీ పక్కన పారేసిన వ్యర్థ పదార్థాలో! అని అనుకుంటే పప్పులో కాలేసినట్లే! ఇది సాక్షాత్తు బండి ఆత్మకూరు ప్రభుత్వ కళాశాలలోని ఆటస్థలం యొక్క దుస్థితి. ఆటస్థలం దుస్థితి చూసి క్రీడాకారులు ఆందోళన చెందుతున్నారు. ఆట స్థలం మైదానంలో కొందరు వ్యక్తులు వ్యర్థ పదార్థాలను పడేసి పోతున్నారు. పరిస్థితి ఈ విధంగా ఉండటంతో కళాశాల యాజమాన్యం పట్టించుకోవడంలేదని విమర్శలు వినిపిస్తూ ఉన్నాయి. గతంలో కూడా ఆటస్థలం ఇదేవిధంగా ఉండటంతో గ్రామానికి చెందిన పదవీ విరమణ పొందిన ఉపాధ్యాయులు సానా నారాయణ, లక్ష్మణ స్వామి సహాయ సహకారాలతో పలువురు లెక్చరర్లు సొంత నిధులతో ప్రోక్ లైనర్ ఏర్పాటు చేసి ఆట స్థలాన్ని 2024 సంవత్సరంలో పరిశుభ్రం చేయించారు. రెండు సంవత్సరాల తర్వాత పరిస్థితి తిరిగి యధా స్థితికి చేరుకుంది. క్రీడా స్థలంలో కంప చెట్లు మొలిచి పరిస్థితి దారుణంగా తయారైంది. కొందరు వ్యక్తులు క్రీడా స్థలాన్ని బహిర్భూమిగా వినియోగించుకుంటున్నారు. ప్రభుత్వం క్రీడాస్థలం నిర్వహణకు నిధులు మంజూరు చేస్తుందా? ఒకవేళ మంజూరు చేస్తే క్రీడాస్థలం నిర్వహణకు వాటిని వినియోగిస్తున్నారా లేదా అన్న అనుమానం తలెత్తుతూ ఉంది. ఇటీవల జరిగిన ఇంటర్మీడియట్ పరీక్షలను పరిశీలించేందుకు జిల్లా ఇంటర్మీడియట్ విద్య అధికారులు కళాశాల ను సందర్శించినప్పటికీ, క్రీడాస్థలం వైపు దృష్టి సారించలేదన్న విమర్శలు కూడా వినిపిస్తున్నాయి. కళాశాలలో క్రీడాస్థలాన్ని పరిశుభ్రంగా తయారు చేసేందుకు జిల్లా యంత్రాంగం దృష్టి సారించాల్సిన అవసరం ఉంది.

**శ్రమ దోపిడీకి గురవుతున్న నైట్ వాచ్మెన్** - ప్రభుత్వ కళాశాలలో నైట్ వాచ్మెన్ గా పనిచేస్తున్న మగ్బుల్ శ్రమ దోపిడీకి గురి అవుతున్నాడు. 2014 సంవత్సరం నుండి మక్బూల్ 2018 వరకు నైట్ వాచ్మెన్ గా పనిచేశాడు. అనివార్య కారణాలవల్ల మధ్యలో మానుకొని తిరిగి 2023 నుండి కళాశాలలో వాచ్మెన్ గా విధులు నిర్వహిస్తున్నారు. 2014 సంవత్సరం నుండి నేటి వరకు పనిచేస్తున్న నైట్ వాచ్మెన్ కు అరకొర జీతంతోనే కళాశాల యాజమాన్యం సరిపుచ్చుతూ ఉంది. ప్రతినెల 2500 తోనే నైట్ వాచ్మెన్ జీవనం సాగిస్తున్నాడు. నైట్ వాచ్మెన్ విధులతోపాటు పగటిపూట కూడా కళాశాలలో విధులు నిర్వహిస్తూ శ్రమదోపిడికి గురి అవుతూ ఉన్నాడు. జీతం పెంచమని పలుమార్లు ప్రిన్సిపాల్ ను కోరినప్పటికీ పట్టించుకోవడం లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. గతంలో కళాశాలను సందర్శించిన జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి నైట్ వాచ్మెన్ మక్బుల్ కు జీతం పెంచమని ప్రిన్సిపాల్ ను ఆదేశించడం జరిగింది. జిల్లా అధికారి ఆదేశించినప్పటికీ నైట్ వాచ్ మెన్ కు జీతం మాత్రం పెంచకపోవడం కొసమెరుపు.




## మర్రిపాడు కేజీబీవీ జిల్లా టాపర్లకు ఘనసత్కారం





**మర్రిపాడు మే 14నంది పత్రిక :** మర్రిపాడు కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం (కేజీబీవీ) విద్యార్థినులు పదవ తరగతి మరియు ఇంటర్మీడియట్ పరీక్షా ఫలితాల్లో అద్భుత ప్రతిభ కనబరిచి నూటికి నూరు శాతం ఉత్తీర్ణత సాధించడంతో పాటు కేజీబీవీ మేనేజ్మెంట్ లో పదవ తరగతిలో జిల్లాస్థాయిలో మొదటి మూడు స్థానాలు సాధించిన మస్తానమ్మ (584/600),మహిత (581/600),మేరి (579/600) లను,ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం అకౌంట్స్ అన్డ్ టాక్సేషన్ గ్రూపు నందు కేజీబీవీ మేనేజ్మెంట్ లో జిల్లా లోని మొదటి రెండు స్థానాలు సాధించిన దీక్ష (974/1000),రేణుమతి (964/1000),మొదటి సంవత్సరంలో ఇదే గ్రూప్ నందు జిల్లా లోని మొదటి రెండు స్థానాలు సాధించిన స్వాతి (485/500,శ్రీలక్ష్మి (478/500) మరియు కేజీబీవీ ప్రిన్సిపాల్ లక్ష్మీదేవి లను జిల్లా సమగ్ర శిక్ష కార్యాలయం నందు ఏ.పీ.సి వెంకటసుబ్బయ్య ఏ.ఎమ్.ఓ సుధీర్ బాబు ల ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించడమైనది.ఈ సందర్భంగా ప్రిన్సిపల్ లక్ష్మీదేవి ఆనందం వ్యక్తం చేస్తూ తమ పాఠశాలలోని ఉపాధ్యాయులు ఇతర సిబ్బంది అందరూ కలిసికట్టుగా పనిచేసి విద్యార్థులు జిల్లా స్థాయిలో అత్యుత్తమ ర్యాంకులు పొందడానికి కారణమయ్యారని అన్నారు.అంతేకాకుండా పదవ తరగతిలో 10 మంది 550 పైన మార్కులు,17 మందికి 500 పైన మార్కులు సాధించడం,పరీక్ష రాసిన విద్యార్థులు అందరూ ఉత్తమ మార్కులతో విజయం సాధించడం తమ పాఠశాల ఉపాధ్యాయుల అంకితభావానికి,కృషికి నిదర్శనమని అన్నారు.

## ఎంబాయి మాజీ ఎంపీటీసీకి మాతృ వియోగం.



**బేతంచెర్ల మే14 ( నందిపత్రిక ).** బేతంచర్ల మండలంలోని ఎంబాయి గ్రామ మాజీ ఎంపీటీసీ నిడగంటి పవన్ కుమార్ తల్లి గురువారం మరణించడం పట్ల డోన్ మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.పవన్ కుమార్ నివాస గ్రామ మైన ఎంబాయికి వెళ్లి,ఆయన తల్లిగారి మృతదేహానికి పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి,ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.కుటుంబానికి ధైర్యం కలగాలని ఆకాంక్షించారు. వారి తల్లి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.

# కడప మెగా సోలార్ పార్క్ పరిధిలో అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి..!

### “4వ స్థానిక ప్రాంత అభివృద్ధి కమిటీ“ (లాడఫ్ ) సమావేశంలో జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి



**కడప, బ్యూరో చీఫ్ మే 14 :నంది పత్రిక** కడప అల్ట్రా మెగా సోలార్ పార్క్ (1000 మెగావాట్లు) పరిధిలో స్థానిక ప్రాంత అభివృద్ధి (లాడ్ ) నిధులతో చేపడుతున్న అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేసి ప్రజలకు ప్రయోజనం చేకూర్చాలని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి అధ్యక్షతన “4వ స్థానిక ప్రాంత అభివృద్ధి కమిటీ“ (లాడఫ్ ) సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. సోలార్ పార్క్ పరిధిలో ప్రభావిత గ్రామాలు, ప్రభావితం కాని గ్రామాల అభివృద్ధికి ఇప్పటివరకు అందుబాటులోకి వచ్చిన నిధులతో చేపట్టిన పలు రకాల పనులు అమలులో ఉన్నాయని పేర్కొన్నారు. ఇంకా అదనంగా ఉన్న నిధులతో గ్రామాల అవసరాలకు అనుగుణంగా సమర్థవంతంగా వినియోగించాలని సూచించారు. పూర్తయిన పనులకు సంబంధించిన వినియోగ ధృవపత్రాలు (యూసీ లు) వెంటనే సమర్పించాలని అమలు సంస్థలను కలెక్టర్ ఆదేశించారు. ఇప్పటివరకు విడుదల చేసిన నిధులకు సంబంధించి పనుల పురోగతి, నాణ్యతపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. పనులు పూర్తయిన వెంటనే యుటిలైజేషన్ సర్టిఫికెట్లు సమర్పించడం ద్వారా తదుపరి నిధుల విడుదల సులభతరం అవుతుందని చెప్పారు.మంజూరైన నిధులతో గ్రామ సచివాలయ సముదాయాల అభివృద్ధి, సీసీ రోడ్లు, గ్రావెల్ రోడ్లు, కాంపౌండ్ వాల్లు, పార్కింగ్ టైల్స్, ప్లేగ్రౌండ్ లెవలింగ్, వెటర్నరీ భవనాల అభివృద్ధి వంటి పనులను చేపట్టేందుకు కమిటీ ఆమోదం తెలిపిందన్నారు. గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత ఇస్తూ ప్రజలకు ప్రత్యక్ష ప్రయోజనం చేకూరే పనులను మాత్రమే ఎంపిక చేస్తున్నామని కలెక్టర్ స్పష్టం చేశారు. ముఖ్యంగా రహదారులు, తాగునీరు, గ్రామ సచివాలయాలు, కమ్యూనిటీ భవనాలు, ఆరోగ్య సదుపాయాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులకు సూచించారు.సోలార్ ప్రాజెక్టు పరిధిలోని గ్రామాలకు స్థానిక ప్రాంత అభివృద్ధి (లాడ్ ) నిధులతో సమాజానికి అవసరమయ్యే అభివృద్ధి పనుల కోసం డెవెలపర్స్ నుండి సహకారం అందించాల్సిన అవసరం ఉందన్నారు. అందులో భాగంగా స్మార్ట్ కిచెన్ వ్యవస్థ కోసం 4 ఫుడ్ డెలివెరీ ట్రక్కులు, స్కిల్ డెవెలప్మెంట్ భవనాన్ని నిర్మించేందుకు ఆయా కంపెనీలు ముందుకొచ్చాయన్నారు. జమ్మలమడుగు ఎమ్మెల్యే ప్రతిపాదించిన పలు కొత్త అభివృద్ధి పనుల ప్రతిపాదనలు కూడా సమావేశంలో చర్చించినట్లు తెలిపారు. ప్రభావిత గ్రామాలు, ప్రభావితం కాని గ్రామాల వారీగా ప్రతిపాదనలను పరిశీలించి కమిటీ ఆమోదం కోసం ఉంచినట్లు వెల్లడించారు.సోలార్ పార్క్ పరిధిలోని గ్రామాల సమగ్రాభివృద్ధే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని, ప్రజల అవసరాలకు అనుగుణంగా పారదర్శకంగా నిధులను వినియోగిస్తామని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సోలార్ పవర్ కార్పోరేషన్ లిమిటెడ్ ఎస్ఈ ఎం. శివశంకర్ నాయుడు, సీనియర్ ఇంజనీర్/సివిల్ అశోక్ కుమార్, సీపీవో హజరతయ్య, సోలార్ ప్రాజెక్టు డెవలపర్స్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిష్ట లో పాల్గొన్న ఎమ్మెల్యే బుడ్డా





**బండి ఆత్మకూరు నంది పత్రిక మే 14:** బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న భోజనం గ్రామంలోని శ్రీముక్తేశ్వర స్వామి దేవస్థానమునకు సంబంధించి ముక్తేశ్వర స్వామి, లక్ష్మీ జనార్ధన స్వామి, పార్వతీదేవి, నంది విగ్రహాలు, ధ్వజస్తంభ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమాలను నిర్వహించారు. ప్రతిష్ట కార్యక్రమానికి శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే విగ్రహ ప్రతిష్ట తోపాటు ధ్వజస్తంభ ఏర్పాటులో పాల్గొని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా గురువారం సాయంత్రం స్వామివారి గ్రామోత్సవ కార్యక్రమాన్ని మేళతాళాల మధ్య అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వహణ అధికారి ఏ నాగ ప్రసాద్ కార్యనిర్వాహకులు బొల్లవరం మల్లేశ్వర రెడ్డి, ఎస్సై జగన్మోహన్ పోలీస్ సిబ్బంది, అర్చకులు వెల్లాల యజ్ఞరామయ్య శర్మ, ధర్మకర్తల మండలి సభ్యులు గ్రామ పెద్దలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్




**ఏలూరు, మే, 14 :** కేంద్ర ఎన్నికల సంఘం ఢిల్లీ నుండి స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ మరియు ఈసీఐ నెట్ పై చీఫ్ ఎలక్షన్ అధికారులు, జిల్లా ఎన్నికల అధికారులతో గురువారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఎన్నికలకు సంబంధించిన అన్ని కార్యకలాపాల కోసం భారత ఎన్నికల సంఘం (ఈసీఐ ) త్వరలో సింగిల్-పాయింట్ యాప్ను ప్రారంభించనుంది. ‘జుజ×చీజు‘ పేరుతో తీసుకురానున్న డిజిటల్ ప్లాట్ ఫారం ద్వారా 40 మొబైల్ అండ్ వెబ్ అప్లికేషన్లను ఒకే చోట అందిస్తుంది. ఈసీఐ నెట్ ద్వారా అందించే సేవల వివరాలను కేంద్ర ఎన్నికల సంఘం అధికారులు తెలియజేసారు. ఏలూరు కలెక్టరేట్ నుండి వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి కె. వెట్రిసెల్వి, డిఆర్ఓదేవకీదేవి, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ బడిలో విద్యార్థులను చేర్పిద్దాం ... వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేద్దాం



### - రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత బండి పరిమళ జ్యోతి

**కాశినాయన మే 14 (నంది పత్రిక):** తల్లిదండ్రులు తమ బిడ్డలను ప్రభుత్వ పాఠశాలలకు పంపించి నాణ్యమైన విద్యను, ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందిపుచ్చుకొని విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాలని రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత పరిమళ జ్యోతి విజ్ఞప్తి చేశారు. కాశి నాయన మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రెడ్డి కొట్టాల నందు ఉపాధ్యాయులతో కలిసి బడి ఈడు పిల్లల ఇళ్ల వద్దకు వెళ్లి విద్యార్థులను ఊరి బడికి పంపాలని ప్రభుత్వ పాఠశాల గొప్పతనం గురించి పరిమళ జ్యోతి రాసిన , పాడిన ప్రచార గీతం ను రెడ్డి కొట్టాల గ్రామస్తులందరికీ వినిపిస్తూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పరిమళ జ్యోతి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో కార్పొరేట్ స్కూల్ కు దీటుగా నాణ్యమైన విద్యను అందిస్తున్నామని, అనుభవం గల ఉపాధ్యాయులు ఉన్నారని ఐ.ఎఫ్.పి ప్యానెల్స్, డిజిటల్ బోధన, ఎఫ్ ఎల్ ఎన్ కార్యక్రమాలు వంటి విప్లవాత్మకమైన మార్పులు వచ్చాయన్నారు. పేదింటి బిడ్డలను ప్రభుత్వ పాఠశాలకు పంపితే ఆ విద్యార్థికి అవసరమైన అన్ని సౌకర్యాలు ప్రభుత్వమే కల్పిస్తుందన్నారు. అమ్మలాంటి శిక్షణ, నాన్న లాంటి రక్షణ మన ప్రభుత్వ బడులలోనే దొరుకుతుంది. పదవ తరగతి ఫలితాలలో పరిమళ జ్యోతి వద్ద విద్యను అభ్యసించిన పంగా భవ్య శ్రీ 590 మార్కులు సాధించి పోరుమామిళ్ల పట్టణంలో రెండవ స్థానాన్ని, కేతగాని నవ్య శ్రీ పోరుమామిళ్ల కస్తూర్బా గాంధీ పాఠశాలలో టాపర్ గా నిలవడం సగర్వంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు. విద్యార్థులను ప్రతిరోజు బడికి పంపించి వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాలని పరిమళ జ్యోతి పిలుపునిచ్చారు. రెడ్డి కొట్టాల గ్రామంలోని తల్లిదండ్రులు ప్రవేటు పాఠశాలలకు పంపే తమ విద్యార్థులను ఊరి బడిలో చేర్పించడానికి ముందుకు వచ్చారు.



## చంద్రా రాజేశ్వరరావు కాలనీలో బోర్ మరియు మోటార్ను ప్రారంభించిన సిపిఐ నగర కార్యదర్శి రామకృష్ణారెడ్డి



**కర్నూలు ప్రతినిధి నందిపత్రిక** బి.తాండ్రపాడు దగ్గర ఉన్న చంద్ర రాజేశ్వరరావు కాలనీలో నూతనంగా బోరు వేయించడం జరిగినది ప్రజల దాహార్తిని తీర్చే దాంట్లో భాగంగా బోర్ మోటార్ బిగించి ప్రారంభం చేయడం జరిగినది ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా హాజరైన సిపిఐ నగర కార్యదర్శి పి రామకృష్ణారెడ్డి బోర్ వేయించిన దాత ఇమ్మానియేల్ మాట్లాడుతూ ప్రజల అవసరాల నిమిత్తం ఇలాంటి సేవా కార్యక్రమాలు ఎన్నో చేయాలని ఇమాన్యుల్ అన్నారు వీలైతే ఈ కాలనీ అభివృద్ధి కోసం నా వంతు సహాయ సహకారాలు అందిస్తామని పేద ప్రజలకు అండగా ఉంటామని భారత కమ్యూనిస్టు పార్టీ అని ఈనాడు కర్నూలు నగరంలో పేదలకు వందల సంఖ్యలో స్థలాలు పంపిణీ చేసి పేద ప్రజలను సొంతింటి వారిని చేసిన ఘనత సిపిఐ పార్టీ దాని పేదలకు ఎక్కడ కష్టాలు ఉంటే అక్కడ కమ్యూనిస్టులు ఉంటారని వారన్నారు ఈ కార్యక్రమంలో సిపిఐ నగర సహాయ కార్యదర్శి దంభోలం శ్రీనివాసరావు చింతల మహేష్ శాఖ నాయకులు ప్రసాదు అశోక్ మరియు కాలనీ ప్రజలు ప్రారంభ కార్యక్రమంలో పాల్గొన్నారు

# విద్య ద్వారానే భవిష్యత్ తరాలను మార్చగలం విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలి





## ఆడపిల్లల విద్యకు తల్లిదండ్రులు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలి పదవ తరగతి పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు శాలువాతో సన్మానం చేసి మెడల్స్, ప్రశంస పత్రాలు అందజేసిన జిల్లా కలెక్టర్

### జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి

**కర్నూలు నంది పత్రిక బ్యూరో...** ఆడపిల్లల విద్యకు తల్లిదండ్రులు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని, విద్య ద్వారానే కుటుంబాలతో పాటు భవిష్యత్ తరాల అభివృద్ధి సాధ్యమవుతుందని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి పేర్కొన్నారు. విద్యార్థులు ఆత్మవిశ్వాసం, క్రమశిక్షణతో లక్ష్యాల వైపు ముందుకు సాగాలని కలెక్టర్ సూచించారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో పదవ తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను జిల్లా కలెక్టర్ అభినందించి, శాలువాలతో సన్మానించి, మెడల్స్ మరియు ప్రశంస పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...జిల్లాలో పదో తరగతి ఉత్తీర్ణత శాతంలో బాలికలు బాలుర కంటే 11 శాతం ఎక్కువగా ఉత్తీర్ణత సాధించడం ఆనందదాయకమని తెలిపారు. అదే సమయంలో బాలురు కూడా మరింత కష్టపడి చదివి మంచి ఫలితాలు సాధించాలని సూచించారు. తాను మొదట కర్నూలు జిల్లాకు పోస్టింగ్ వచ్చిన సమయంలో జిల్లాలో అక్షరాస్యత శాతం కేవలం 57 శాతమే ఉందని, అది చాలా తక్కువ స్థాయిలో ఉన్నదని గుర్తుచేశారు. జిల్లాలో ఏ పాఠశాలకు వెళ్లినా విద్యార్థులు, తల్లిదండ్రులకు ఒకటే విషయం చెబుతానని, "విద్య అనేది జీవితాన్ని మార్చే శక్తి" అని పేర్కొన్నారు. విద్య ద్వారానే కుటుంబాలు, భవిష్యత్ తరాలు అభివృద్ధి చెందుతాయని, మంచి విద్య ఉంటేనే మంచి ఉద్యోగాలు, మంచి భవిష్యత్ లభిస్తాయని తెలిపారు ముఖ్యంగా కర్నూలు జిల్లాలో ఆడపిల్లల విద్యపై తల్లిదండ్రులు మరింత శ్రద్ధ చూపించాలని కోరారు. జిల్లాలో ఫీడ్‌బ్యాక్ తీసుకున్నప్పుడు కొంతమంది తల్లిదండ్రులు ఆడపిల్లలను పదో తరగతి వరకు మాత్రమే చదివించి, ఇంటర్మీడియట్‌ను నామమాత్రంగా పూర్తి చేయించి వివాహం చేయాలని భావిస్తున్నట్లు తెలిసిందన్నారు. ఆడపిల్లలకు ఎంతవరకు చదివించగలరో అంతవరకు చదివించాలని, "పెళ్లి ఒక్కటే జీవిత లక్ష్యం కాదు" అని స్పష్టం చేశారు. మగ పిల్లలకైనా, ఆడపిల్లలకైనా సమాన హక్కులు ఉన్నాయని, అందరికీ సమాన అవకాశాలు కల్పించాలని తల్లిదండ్రులకు సూచించారు. బాలికల చదువు కొనసాగితే కుటుంబం మాత్రమే కాదు సమాజం కూడా అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. ప్రస్తుత కాలంలో తల్లిదండ్రులు పిల్లలతో ప్రేమగా, స్నేహపూర్వకంగా మెలగాలని కలెక్టర్ సూచించారు. చిన్న చిన్న కారణాలకే విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడుతున్న ఘటనలు ఆందోళన కలిగిస్తున్నాయని తెలిపారు. పిల్లలతో సన్నిహితంగా మాట్లాడితే వారి సమస్యలను తల్లిదండ్రులతో పంచుకునే అవకాశం ఉంటుందని, ఎలాంటి ఇబ్బందులు వచ్చినా కుటుంబ సభ్యులతో చర్చించే వాతావరణాన్ని ఏర్పరచాలని సూచించారు. విద్యార్థులు సామాజిక మాధ్యమాన్ని కేవలం మంచికి మాత్రమే ఉపయోగించుకోవాలని . మంచి విషయాల కోసం ఉపయోగిస్తే సామాజిక మాధ్యమాలు విజ్ఞానం, కెరీర్ మార్గదర్శకత్వం అందిస్తాయని, చెడు కోసం ఉపయోగిస్తే దుష్పరిణామాలు తప్పవని హెచ్చరించారు. తాను చదువుకునే సమయంలో కెరీర్ గైడెన్స్, డిజిటల్ వనరులు అందుబాటులో లేవని, ప్రస్తుతం విద్యార్థులకు అనేక అవకాశాలు, మార్గదర్శక వేదికలు ఉన్నాయని పేర్కొన్నారు. విద్యార్థులు తమకు ఏ సబ్జెక్టుపై ఆసక్తి ఉందో గుర్తించి ఆ దిశగా ముందుకు సాగాలని సూచించారు. తల్లిదండ్రులు తమ ఆశయాలను పిల్లలపై బలవంతంగా రుద్దకూడదని, పిల్లల ఆసక్తులను గుర్తించి ప్రోత్సహిస్తే వారు తప్పకుండా జీవితంలో రాణిస్తారని కలెక్టర్ తెలిపారు. విద్యార్థులు చిన్న చిన్న సమస్యలకు భయపడకుండా ధైర్యంగా ఎదుర్కోవాలని సూచించారు. కొంతమందికి ఆర్థిక, ఆరోగ్య లేదా వ్యక్తిగత సమస్యలు ఉండవచ్చని, అయితే సమస్యలకు పరిష్కారం వెతకాలి కానీ ఆత్మహత్యల వంటి తీవ్ర నిర్ణయాలకు వెళ్లకూడదన్నారు. ప్రతి సమస్య తాత్కాలికమేనని, ధైర్యం మరియు ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగితే విజయాన్ని సాధించవచ్చని చెప్పారు. విద్యార్థులు తమ బలాలు, బలహీనతలను తెలుసుకుని బలహీనమైన సబ్జెక్టులపై సాధన చేయాలని సూచించారు. ఇష్టమైన సబ్జెక్టులో ప్రావీణ్యం సంపాదించి కెరీర్‌లో స్థిరపడాలని సూచించారు. ఏదైనా సమస్యలు వచ్చినప్పుడు పెద్దలు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులతో చర్చించాలని సూచించారు. తల్లిదండ్రులు పిల్లల భవిష్యత్తు కోసమే సూచనలు ఇస్తారని, పెద్దల అనుభవం జీవితానికి మార్గదర్శకమవుతుందని తెలిపారు. పెద్దల అనుభవం ఎక్కడా కొనలేమని, వారి మాటలను వినడం ద్వారా జీవితంలో ముందుకు వెళ్లవచ్చని పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాధికారి జి. సుధాకర్ మాట్లాడుతూ జిల్లాలో పదవ తరగతి ఉత్తీర్ణత శాతం 71.08 అందులో బాలురు 65.62 శాతం, బాలికలు 76.94 శాతం ఉన్నాయని గత సంవత్సరాలతో పోల్చితే గణనీయంగా మెరుగుపడిందని తెలిపారు. జిల్లాలో మొత్తం 23,836 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా, వారిలో 500కు పైగా మార్కులు సాధించిన విద్యార్థుల సంఖ్య 6,021కు చేరడం ఆనందకర విషయమన్నారు. విద్యార్థుల ప్రతిభాభివృద్ధికి అమలు చేసిన "100 డేస్ యాక్షన్ ప్లాన్"ను పకడ్బందీగా నిర్వహిస్తూ, ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేపట్టడం వల్లే మెరుగైన ఫలితాలు సాధ్యమయ్యాయని పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి నిరంతర మార్గదర్శకత్వం, సహకారంతోనే విద్యాశాఖ ఈ విజయాన్ని నమోదు చేసిందన్నారు. వివిధ పాఠశాలల ఉత్తీర్ణత శాతాలను పరిశీలిస్తే ఏపీ రెసిడెన్షియల్ సంస్థలు 99.24 శాతంతో అగ్రస్థానంలో నిలిచాయని తెలిపారు. బీసీ వెల్ఫేర్ పాఠశాలలు 97.12 శాతం, ప్రైవేట్ పాఠశాలలు 91.43 శాతం, ఏపీ రెసిడెన్షియల్ సొసైటీ పాఠశాలలు 87.43 శాతం, ట్రైబల్ వెల్ఫేర్ పాఠశాలలు 83.33 శాతం, కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాలు 82.08 శాతం, ఏపీ ట్రైబల్ రెసిడెన్షియల్ వెల్ఫేర్ పాఠశాలలు 80.77 శాతం, ఏపీ మోడల్ స్కూల్స్ 79.08 శాతం ఉత్తీర్ణత నమోదు చేశాయని వెల్లడించారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వ పాఠశాలలు 60.63 శాతం, మున్సిపల్ హైస్కూల్స్ 58.50 శాతం, జిల్లా పరిషత్ పాఠశాలలు 58.48 శాతం, ప్రైవేట్ ఎయిడెడ్ పాఠశాలలు 57.23 శాతం ఉత్తీర్ణత సాధించాయని తెలిపారు. మొత్తం జిల్లా సగటు ఉత్తీర్ణత శాతం 71.8గా నమోదైందన్నారు. అనంతరం జిల్లా టాపర్స్‌గా నిలిచిన 49 మంది విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించి, వారి తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయులకు కూడా శుభాకాంక్షలు తెలిపారు. జిల్లాలో ప్రతి తల్లిదండ్రి తమ పిల్లల విద్యను ప్రాధాన్యతగా తీసుకుని ముఖ్యంగా ఆడపిల్లల చదువును కొనసాగించాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో సర్వ శిక్ష అభియాన్ ప్రాజెక్ట్ డైరెక్టర్ డాక్టర్ లోకరాజు, ఆదోని ఉప విద్యాశాఖాధికారి రాజేంద్ర ప్రసాద్, కర్నూలు ఉప విద్యాశాఖాధికారి శ్రీధర్ బాబు, ప్రభుత్వ పరీక్షల విభాగం అసిస్టెంట్ కమిషనర్ గోవింద్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛ సర్వేక్షన్ లో తిరుపతిని ప్రథమ స్థానంలో నిలుపుదాం.

### ఇంచార్జి కమిషనర్ శారదా దేవి.



**బీమవరం బ్యూరో చీఫ్ మే 14నంది పత్రిక** జాతీయ స్థాయిలో నిర్వహించే స్వచ్ఛ సర్వేక్షన్ పోటీల్లో తిరుపతిని ప్రథమ స్థానంలో నిలిపేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని నగరపాలక సంస్థ ఇంచార్జి కమిషనర్ శారదా దేవి పిలుపునిచ్చారు. స్వచ్ఛ సర్వేక్షన్ పోటీల్లో పాల్గొనేందుకు చేయాల్సిన ఏర్పాట్లపై ఇంజినీరింగ్, ఆరోగ్యశాఖ అధికారులు, సిబ్బందితో గురువారం నగరపాలక సంస్థ కార్యాలయంలో ఇంచార్జి కమిషనర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంచార్జి కమిషనర్ మాట్లాడుతూ తిరుపతి నగరం స్వచ్ఛ సర్వేక్షన్ 2026 లో ప్రథమ స్థానంలో నిలిచేందుకు ప్రజలు, అధికారులు, సిబ్బంది అందరూ సహకరించాలని పిలుపునిచ్చారు. గత ఏడాది చేసిన తప్పులు పునరావృతం కాకుండా అందరూ సమిష్టిగా పని చేయాలని పిలుపునిచ్చారు. చెత్తను వేరు చేయడం, తరలింపు, ప్రజల నుండి ఫీడ్ బ్యాక్ తీసుకోవడం, పలు ప్రాంతాలను సుందరీకరణ చేయడంలో వెనుకబడ్డామని తెలిపారు. ముఖ్యంగా చెత్త సేకరణ కు వెళ్లే సిబ్బంది ప్రజలతో మార్యాదపూర్వకంగా మెలగాలని తెలిపారు. తడి, పొడి చెత్త వేరు చేసే విధానంపైణ, ఫీడ్ బ్యాక్ ఇచ్చే విధానంపైన ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. పారిశుధ్యం, సుందరీకరణ, మరుగుదొడ్ల నిర్వహణ, డ్రైనేజి శుభ్రం చేయడం వంటివి బాగా చేయాలని అన్నారు. ఈ సంవత్సరం ఉత్తమ స్థానం సాధించేందుకు అందరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో డిప్యూటీ కమిషనర్ అమరయ్య, సూపరింటెండెంట్ ఇంజనీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్లు తులసి కుమార్, గోమతి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, డిసిపి. ఖాన్, రెవిన్యూ అధికారులు సేతు మాధవ్, రవి, డి.ఈ. లు, శానిటరీ సూపర్ వైజర్లు చెంచయ్య, సుమతి, మేస్త్రి లు, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో ఎస్ఐఆర్ శిక్షణకు ఏర్పాట్లు చేయండి

### జిల్లా ఎన్నికల అధికారి మరియు జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి



**కర్నూలు నంది పత్రిక బ్యూరో...** .జిల్లాలో ఎస్ ఐ ఆర్ పై వీఆర్వోలు, ఏ ఈ ఆర్ వో లు, బి ఎల్ వోలు, బిఎల్ఏలు, రాజకీయ పార్టీల ప్రతినిధులకు శిక్షణ ఇచ్చేందుకు తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి డీఆర్వో ను ఆదేశించారు.బుధవారం ఎస్ ఐ ఆర్, ఎన్నికల సమాచారం, సేవలకు సంబంధించిన అంశంపై కేంద్ర ఎన్నికల సంఘం నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా ఎన్నికల అధికారి ఎస్ ఐ ఆర్ పై శిక్షణ లో భాగంగా డ్రాఫ్ట్ ఓటర్ లిస్ట్ లో ఎవరెవరు ఉంటారు, తర్వాత ఫైనల్ ఓటర్ లిస్ట్ లో ఎవరెవరు ఉంటారు,ఓటర్ ల ను డిలీట్ ఏవిధంగా చేయాలి అన్న అంశాలను వివరించడం జరుగుతుందన్నారు. గతం లో ఈ ప్రక్రియ ఈఆర్ఓ నెట్ ద్వారా జరిగేదని, ఇప్పుడు ఈసీఐ నెట్ ప్రక్రియ ద్వారా జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ లో డిఆర్ఓ వెంకటనారాయణమ్మ , ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ మురళి హాజరయ్యారు.

# దివ్యాంగులకు ద్విచక్ర వాహనాలు పంపిణీ చేసిన రాజ్యసభ సభ్యులు వేం నరేందర్ రెడ్డి



**కేసముద్రం, మే 14(నంది పత్రిక):**కేసముద్రం మండలంలోని అర్పణపల్లి గ్రామంలో గురువారం రాజ్యసభ సభ్యులు వేం.నరేందర్ రెడ్డి ముగ్గురు దివ్యాంగులకు ద్విచక్ర వాహనాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులతో మాట్లాడి వారిని అభినందిస్తూ, దివ్యాంగులు ఎవరిమీద ఆధారపడకుండా స్వశక్తితో జీవించాలి. వాహనాలు మీ ఉపాధికి, రోజువారీ అవసరాలకు ఎంతో ఉపయోగపడతాయి. ఆత్మస్థైర్యంతో ముందుకు సాగండి. దివ్యాంగుల సంక్షేమానికి తన వంతు కృషి ఎల్లప్పుడూ ఉంటుందని భరోసా ఇచ్చారు. కేంద్ర ప్రభుత్వ పథకాల ద్వారా అర్హులైన ప్రతి దివ్యాంగుడికి సహాయం అందేలా చూస్తానని తెలిపారు. వాహనాలు అందుకున్న లబ్ధిదారులు ఎంపీకి కృతజ్ఞతలు తెలిపారు. ఈ వాహనాలతో తమ జీవితానికి కొత్త వెలుగు వచ్చింది. ఇక మేము స్వేచ్ఛగా తిరగగలమని ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ గంట సంజీవ రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షులు అల్లం నాగేశ్వరావు, అర్పణపల్లి గ్రామ సర్పంచ్ చీర వెంకటమ్మ వీరస్వామి, ఉపసర్పంచ్ కంచ రాధిక శ్రీనివాస్, గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, లబ్ధిదారులు రేణుక, హన్మ, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# వాణిజ్య పన్నుల వసూళ్లలో లక్ష్య సాధనకు అధికారులు కృషి చేయాలి

## 2026-27 సంవత్సరానికి జిల్లాకు రూ.543.02 కోట్ల లక్ష్యం

### జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి



**బీమవరం బ్యూరో చీఫ్ మే 14నంది పత్రిక** జిల్లాలో వివిధ రంగాల నుండి రావలసిన వాణిజ్య పన్నులను వేగవంతంగా వసూలు చేసేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అధికారులను ఆదేశించారు. గురువారం వశిష్ట సమావేశ మందిరంలో నిర్వహించిన జిల్లా స్థాయి సమన్వయ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ గత ఆర్థిక సంవత్సరంలో జిల్లాకు నిర్దేశించిన రూ.485 కోట్ల లక్ష్యానికి 85.41 శాతం వసూళ్లు సాధించామని, వృత్తి పన్ను వసూళ్లలో 86.72 శాతం సాధనతో రాష్ట్రంలో జిల్లా తొమ్మిదో స్థానంలో నిలిచిందని కలెక్టర్ తెలిపారు. 2026-27 ఆర్థిక సంవత్సరానికి జిల్లాకు రూ.543.02 కోట్ల వాణిజ్య పన్నుల వసూళ్ల లక్ష్యాన్ని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. ఈ లక్ష్యంలో భాగంగా వృత్తి పన్ను ద్వారా రూ.16.65 కోట్లు, ఇతర బకాయిల ద్వారా రూ.40.61 కోట్లు, వ్యాట్ పాత చలాన్ల ద్వారా రూ.35.42 కోట్ల వసూళ్ల లక్ష్యాలు ఉన్నాయని తెలిపారు. లక్ష్య సాధనలో అన్ని శాఖలు సమన్వయంతో కృషి చేయాలని సూచించారు. వాణిజ్య పన్నుల శాఖలో నమోదైన పీహెచ్‌సీలు, ఎంపీడీవోలు, దేవాలయాలు తదితర శాఖలు ప్రతి నెల 10వ తేదీలోపు నివేదికలు సమర్పించాలని ఆదేశించారు. వసూళ్లు లేకపోయినా 'నిల్ రిపోర్ట్' తప్పనిసరిగా పంపాలని సూచించారు. లాయర్లు, బార్ అసోసియేషన్ల నుంచి వృత్తి పన్ను వసూళ్లపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. జీఎస్టీ అమలులో భాగంగా నకిలీ సంస్థలు, ఉనికిలో లేని పన్ను చెల్లింపుదారులపై ప్రత్యేక తనిఖీలు చేపట్టామని తెలిపారు. క్షేత్రస్థాయి తనిఖీలలో కొన్ని సంస్థలు పేర్కొన్న చిరునామాల్లో లేకపోవడం, వ్యాపార కార్యకలాపాలు నిర్వహించకపోవడం గుర్తించామని, ఏపీ జీఎస్టీ చట్టం-2017 ప్రకారం సంబంధిత వారిపై చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు. జిల్లాలో కొత్తగా 45 జీఎస్టీ రిజిస్ట్రేషన్లు, 56 వృత్తి పన్ను రిజిస్ట్రేషన్లు జారీ చేసినట్లు తెలిపారు. ప్రైవేట్ విద్యాసంస్థలు తదితర రంగాల సమాచారంతో ఈ నమోదులు చేపట్టినట్లు చెప్పారు. కొత్త విద్యా సంవత్సరం ప్రారంభంతో మరిన్ని నమోదులు పెరిగే అవకాశం ఉందన్నారు. జిల్లాలో బంగారం వ్యాపారులు జీఎస్టీ నిబంధనలు పాటిస్తున్నారా అనే అంశంపై ప్రత్యేక తనిఖీలు కొనసాగుతున్నాయని తెలిపారు. అలాగే జిల్లాలోని వివిధ ఇంజనీరింగ్ శాఖల నుంచి కాంట్రాక్టర్లకు అప్పగించిన పనులు, చెల్లించిన బిల్లుల వివరాలను సేకరించి జీఎస్టీ రిటర్నులతో సరిపోల్చి పరిశీలిస్తున్నట్లు పేర్కొన్నారు. పెరుపాలెం బీచ్ ప్రాంతంలోని రిసార్టులకు వృత్తి పన్ను నమోదు, నిబంధనల అమలుపై నోటీసులు జారీ చేసినట్లు తెలిపారు. మార్చి, ఏప్రిల్ 2026 మధ్య జిల్లాలో రూ.3.67 కోట్ల బకాయిలు వసూలు చేసినట్లు కలెక్టర్ వెల్లడించారు. ఈ సమావేశంలో వాణిజ్య పన్నుల శాఖ జాయింట్ కమిషనర్ బి.నాగార్జున రావు, డిప్యూటీ కమిషనర్ కె.పి. శైలజ శ్రీ, సహాయ కమిషనర్లు డి.సాంబశివరావు, ఏ.వి. శ్రీనివాస్, జిల్లా గృహ నిర్మాణ శాఖ అధికారి జీ.పిచ్చయ్య, లీడ్ బ్యాంకు జిల్లా మేనేజర్ ఏ.నాగేంద్రప్రసాద్, జిల్లా పరిశ్రమల శాఖ అధికారి యు.మంగపతి రావు, డీపీఓ వై.దోసి రెడ్డి, జిల్లా ఆర్డబ్ల్యూ అధికారి శ్రీనివాసరావు, డీఎం అండ్ హెచ్‌వో కార్యాలయం ఏవో భావన, డీఎస్పీ రఘువీర్ విష్ణు తదితరులు పాల్గొన్నారు.

## పర్సంటేజీ విధానం కోసం 2008 నుంచి పోరాడుతున్నాం: టీఎస్ఎఫ్‌సీసీ కార్యదర్శి

పర్సంటేజీ విధానం కోసం 2008 నుంచి పోరాడుతున్నామని తెలంగాణ స్టేట్ ఫిల్మ్ ఛాంబర్ కార్యదర్శి శ్రీధర్ వెల్లడించారు. సింగిల్ స్క్రీన్‌లలో పర్సంటేజీ విధానాన్ని తెలంగాణ ఎగ్జిబిటర్లు కోరుతుండగా, నిర్మాతలు మాత్రం అది కష్టమని చెబుతున్నారు. ఈ క్రమంలో రెండు రోజులుగా ఎగ్జిబిటర్లు, నిర్మాతలు పోటాపోటీగా ప్రెస్ మీట్లు పెట్టారు. ఈ క్రమంలో తాజాగా, తెలంగాణ స్టేట్ ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ గురువారం ప్రెస్ మీట్ నిర్వహించింది. ఈ సందర్భంగా శ్రీధర్ మాట్లాడుతూ, తెలంగాణ స్టేట్ ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్‌లో భాగంగానే మొన్న ఎగ్జిబిటర్ల మీడియా సమావేశం జరిగిందని అన్నారు. పర్సంటేజీ విధానం కోసం 2008 నుంచి పోరాడుతున్నామని అన్నారు. గత ఏడాది కూడా దీని గురించి అడిగామని, అయితే 'హరిహరవీరమల్లు' విడుదల సమయంలో ఇలా చేయవద్దని తమకు సూచించారని అన్నారు. రెండు నెలల్లో ఈ విషయంపై చర్చిద్దామని చెప్పారని వెల్లడించారు. కానీ నెలలు గడుస్తున్నప్పటికీ ఎలాంటి స్పందన రాలేదని తెలిపారు. అందుకే ఇప్పుడు మళ్ళీ అడుగుతున్నామని శ్రీధర్ తెలిపారు. 'పెద్ది' సినిమా ప్రస్తావన తీసుకురావడాన్ని ఆయన తప్పుబట్టారు. నిర్మాతలు అటు తిప్పి, ఇటు తిప్పి ఈ చిత్రం ప్రస్తావన తీసుకువచ్చారని అన్నారు. ఈ చిత్రంతో తమకు ఎలాంటి సంబంధం లేదని అన్నారు. కొందరు నిర్మాతలు వ్యక్తిగతంగా మాట్లాడుతున్నారని పేర్కొన్నారు.



# పీజీఆర్ఎస్ దరఖాస్తుల పరిష్కారంలో అర్జీదారులు సంతృప్తి చెందే స్థాయిలో చర్యలు ఉండాలి

**ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించిన తరువాతే అర్థవంతమైన పరిష్కారం అందించాలి**

**ఫిర్యాదుల పరిష్కారంలో నూరు శాతం అర్జీదారుల సంతృప్తి సాధనకు అధికారులు కృషి చేయాలి**

**జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి**



భీమవరం బ్యూరో చీఫ్ మే 14నంది పత్రిక పీజీఆర్ఎస్ దరఖాస్తుల పరిష్కారంలో అర్జీదారులు పూర్తిస్థాయిలో సంతృప్తి చెందేలా అధికారులు పనిచేయాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి సూచించారు. ఇప్పటికే పరిష్కరించిన దరఖాస్తులపై అర్జీదారుల అభిప్రాయాలను స్వయంగా తెలుసుకునేందుకు జిల్లా కలెక్టర్ ఛాంబర్ నుండి పలువురు అర్జీదారులతో గురువారం ఫోన్ ద్వారా మాట్లాడి సమస్యల పరిష్కార స్థాయిని సమీక్షించారు. ఈ సందర్భంగా భీమవరం పట్టణంలోని చిన్నఅమిరం ప్రాంతానికి చెందిన గుడిమెట్ల పెద్ద వీరభద్రుడు, తమ్మ వెంకట మహాలక్ష్మిలతో విడివిడిగా మాట్లాడగా భూమి విస్తీర్ణంలో ఉన్న వ్యత్యాసాల సవరణకు దరఖాస్తు చేసుకున్నామని, సంబంధిత అధికారులు సమస్యను చక్కగా పరిష్కరించారని వారు తెలిపారు. తుందుర్రు గ్రామానికి చెందిన గన్ని వెంకటేశ్వరరావుతో మాట్లాడిన సందర్భంగా విద్యుత్ వోల్టేజ్ హెచ్చుతగ్గులపై చేసిన ఫిర్యాదును అధికారులు వెంటనే పరిష్కరించారని, ప్రస్తుతం ఎటువంటి ఇబ్బంది లేకుండా విద్యుత్ సరఫరా అందుతున్నదని సంతృప్తి వ్యక్తం చేశారు. భీమవరం బుధవారం మార్కెట్ ప్రాంతానికి చెందిన జవ్వాది పద్మశ్రీ ఉచిత గ్యాస్ సిలిండర్ నగదు జమ కాలేదని దరఖాస్తు చేసుకున్నట్లు తెలిపారు. దరఖాస్తు చేసిన వారం రోజుల్లోనే డబ్బులు ఖాతాలో జమ కావడంతో పాటు మరో సిలిండర్ కూడా బుక్ చేసుకున్నట్లు పేర్కొంటూ సంతోషం వ్యక్తం చేశారు. వీరమ్మ పార్క్ ప్రాంతానికి చెందిన ధనుకొండ ప్రసన్న శ్రీ స్థల వివాద పరిష్కారంలో అధికారులు చూపిన చొరవకు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే వెంప గ్రామానికి చెందిన సానబోయిన పద్మావతి భూమి అక్రమ స్వాధీనంపై చేసిన ఫిర్యాదును అధికారులు పరిష్కరించిన విధానంపై సంతృప్తి వ్యక్తం చేస్తూ ధన్యవాదాలు తెలిపారు. ఉండి మండలం ఉనుదుర్రు గ్రామానికి చెందిన బండి పావనితో మాట్లాడిన సందర్భంగా తమ ప్రాంతంలో రోడ్డు నిర్మాణానికి సంబంధించిన దరఖాస్తును అధికారులు పరిష్కరించి రోడ్డు నిర్మాణం పూర్తి చేశారని తెలిపారు. దీంతో గ్రామ ప్రజలకు రాకపోకలు సులభతరమయ్యాయని పేర్కొన్నారు. యలమంచిలి మండలం కలగంపూడి గ్రామానికి చెందిన పొట్టూరి సీతారామరాజు డ్రెయిన్‌పై ఆక్రమణ తొలగింపుకు చేసిన ఫిర్యాదును రెవెన్యూ శాఖ సమర్థవంతంగా పరిష్కరించిందని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పీజీఆర్ఎస్‌లో వచ్చే ప్రతి అర్జీని అధికారులు సున్నితంగా, బాధ్యతాయుతంగా పరిశీలించాలని సూచించారు. కేవలం దరఖాస్తు ముగింపు కాకుండా, అర్జీదారుడు సంతృప్తి చెందేలా సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని ఆదేశించారు. ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టే విధంగా అధికారులు పనిచేయాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు.

# విద్యా సంస్థల పటిష్టతకే విద్య వారోత్సవాలు:మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి





కేసముద్రం, మే 14(నంది పత్రిక):విద్యాసంస్థల అభివృద్ధి, పటిష్టత కోసం విద్యా వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు కేసముద్రం వ్యవసాయ మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి అన్నారు. గురువారం కల్వల గ్రామంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహిస్తున్న విద్యా వారోత్సవాల్లో మార్కెట్ చైర్మన్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి, గ్రామ సర్పంచి వేల్పుల సుజాత రామచంద్రయ్య మాట్లాడుతూ ప్రజా పాలనలో అన్ని రంగాలలో కంటే విద్యారంగానికి ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. విద్యా సంస్థల అభివృద్ధికి తోడ్పాటు అందించడానికి ఎల్లప్పుడు సిద్ధంగా ఉంటామని తెలిపారు. బడిబాట కార్యక్రమం బడి మానేసిన విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని, మంచి ఉద్దేశంతో విద్యార్థులు విద్యను అభ్యసించే వీలుగా ఉంటుందని వార్డు సభ్యులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# కర్నూల్ నగరంలో అల్లర్లు సృష్టించాలని చూస్తున్న వైసీపీ నాయకులను వెంటనే అరెస్ట్ చేయండి :

**కూడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు**




కర్నూల్ ప్రతినిధి నంది పత్రిక కర్నూల్ నగరంలో ఎంతో ప్రశాంత వాతావరణంలో జీవిస్తున్న ప్రజలకు వైసీపీ నేతలు ఎస్వి మోహన్ రెడ్డి బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి వైసీపీ వారిపై మంత్రి టీజీ భరత్ కక్ష సాధింపుచేసుకుంటున్నారంటూ విమర్శించడానికి కూడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు బొందిలి కార్పొరేషన్ చైర్మన్ విక్రమ సింహ తీవ్రంగా ఖండించారు టీజీ భరత్ కర్నూల్ నుండి గెలుపొంది మంత్రిగా బాధ్యతలు తీసుకున్న తర్వాత వారు అభివృద్ధికై ప్రాధాన్యతనిస్తూన్నారు తప్ప చేసిన తప్పులకు చట్టపరంగా పోలీసులు చర్యలు తీసుకుంటుంటే ఆ పాపాన్ని భరత్ కు అంటగట్టడం వైసిపి నాయకులు యస్ వి మోహన్ రెడ్డి బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి ఆపాదిస్తున్న మంత్రిని నిందించడం వారి అవివేకమే మంత్రి భరత్ ఏ రోజు కూడా కక్ష సాధింపులకు దిగలేదు మీ నాయకుడు జగన్మోహన్ రెడ్డి తండ్రి శవాన్ని అడ్డం పెట్టుకొని ముఖ్యమంత్రి సీటు కోసం ఎలా ప్రయత్నాలు చేశారో వారి చిన్నాన్న వివేకానంద రెడ్డిని ఎలా హత్య చేయించారో తల్లిని చెల్లిని ఎలా బయటకు గెంటేసాడో ఈ రాష్ట్ర ప్రజలకు తెలుసని అలాంటి నాయకుని కింద పని చేస్తున్న యస్ వి మోహన్ రెడ్డికి మంచి మాటలు ఎలా వస్తాయని రాష్ట్రంలో జగన్ కొనసాగించిన కుట్రపూరిత వాదనలతోనే కర్నూల్ నగరంలో మోహన్ రెడ్డి సిద్ధార్థ రెడ్డి లు కుట్రలు చేసి శాంతిభద్ర లకు విఘాతం కలిగించెందుకే ప్రయత్నాలు చేస్తున్నారని అందుకే మోహన్ రెడ్డికి జిల్లా అధ్యక్ష పదవిని ఇచ్చారేమోనని అనుమానం వ్యక్తం చేశారు. ఇక సిద్ధార్థ రెడ్డి కేవలం 21 సంవత్సరాలలోనే హత్య కేసులో ముద్దాయి అయ్యారు అలాంటివాడు శాంతి ముక్తుడైన టీజీ భరత్ ను విమర్శించేవాడా ఈరోజునుండి టీజీ భరత్ అంటే ఏమిటో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు అంటే ఏమిటో వారికి తెలియజేసేలా చేస్తామని హెచ్చరించారు. తెలుగుదేశం ప్రభుత్వంలో చట్టం తన పని తాను చేసుకుంటూ వెళుతుంది తప్ప చట్టాన్ని చేతుల్లోకి తీసుకొని అక్రమంగా ఏ ఒక్కరిని అరెస్టు చేయించదని విషయమై వైసీపీ నాయకులకు గుర్తుపెట్టుకోవాలని మీ నాయకుడు జగన్ త్వరలో జైలుకెళ్తున్నారు అలాంటి వారి కింద పని చేయడానికి మీకు సిగ్గు అనిపించడం లేదా అని సూటిగా ప్రశ్నించారు నేరం చేసిన వారిని వెనకేసుకొని వస్తు హాస్పిటల్ కి వెళ్లి పరామర్శించడానికి అంటే ఈ పార్టీ ఎలాంటి నాయకత్వంలో పనిచేస్తుందో దీన్ని బట్టి తెలుస్తుంది అని అన్నారు తెలుగుదేశం పార్టీ వారిని భయపెట్టాలని చూస్తే వైసిపి వారి రౌడీ జానికి భయపడే వారు టిడిపిలో లేరు భరత్ అంటే ఏమిటో ఇప్పటి నుండి వైసీపీ వారు చూస్తారని హెచ్చరించారు.




# ముఖ్యమంత్రి నారా చంద్రబాబు స్ఫూర్తితో ఇంధన పొదుపు దిశగా దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ అడుగులు..

- **స్వచ్ఛందంగా తన కాన్వాయ్ సంఖ్యను తగ్గించుకున్న దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్.**
- **ప్రజల కోసం తన ఇష్టమైన మోడిఫైడ్ కారును సైతం పక్కనపెట్టి, సాధారణ స్పేర్ కారులో పర్యటన.**
- **సంస్కరణల అమలులో అందరికీ ఆదర్శంగా నిలుస్తున్న దెందులూరు ఎమ్మెల్యే శ్రీ చింతమనేని ప్రభాకర్..**

దెందులూరు,బ్యూరో చీఫ్ మే 14నంది పత్రిక



పశ్చిమాసియా యుద్ధ పరిస్థితుల నేపథ్యంలో దేశవ్యాప్తంగా ఇంధన పొదుపు చర్యలు చేపట్టాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిలుపునిచ్చిన సంగతి తెలిసిందే. ఈ పిలుపులో భాగంగా ఇప్పటికే సీఎం తన కాన్వాయ్ వాహనాల సంఖ్యను తగ్గించుకోగా, అదే బాటలో దెందులూరు శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ పయనిస్తూ అందరికీ ఆదర్శంగా నిలిచారు.గతేడాది ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ ఎంతో ఇష్టపడి మోడిఫై చేయించుకున్న టొయోటా ఫార్చ్యూనర్ లెజెండర్ కారు రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించిన విషయం తెలిసిందే. అయితే, నేటి అత్యవసర పరిస్థితుల్లో ఇంధన పొదుపు మంత్రాన్ని పాటించాలని నిర్ణయించుకున్న ఆయన, ఆ మూడిఫైడ్ కారును సైతం పక్కనపెట్టారు. గురువారం ఉదయం దుగ్గిరాల క్యాంపు కార్యాలయంలో నిత్య ప్రజా దర్బార్ కార్యక్రమం ముగిసిన అనంతరం క్యాంపు కార్యాలయం నుండి నియోజకవర్గ అధికారిక పర్యటనలకు బయలుదేరిన ఎమ్మెల్యే తన వ్యక్తిగత సిబ్బంది కోసం కేటాయించిన స్పేర్ కారులో, సిబ్బంది అందరితో కలిసి ఒకే వాహనంలో వెళ్లడం అక్కడున్న వారందరినీ ఆశ్చర్యపరిచింది. ప్రభుత్వ నిర్ణయాలను, పార్టీ కార్యక్రమాలను, సంస్కరణలను అమలు చేయడంలో చింతమనేని ప్రభాకర్ గారు ఎప్పుడూ ముందుంటారు. "నాయకుడు అంటే చెప్పడం కాదు.. చేసి చూపించాలి" అనే సూత్రాన్ని పాటిస్తూ, ఇంధన కొరతను అధిగమించేందుకు కాన్వాయ్ వాహనాలను తగ్గించుకోవడం ఆయన నిబద్ధతకు నిదర్శనం. ప్రజా సంక్షేమ కార్యక్రమాలైనా, ఇటువంటి పొదుపు చర్యలైనా ఆయన తీసుకునే చొరవ నియోజకవర్గ ప్రజలకు ఎంతో స్ఫూర్తినిస్తోంది.

**నియోజకవర్గ ప్రజలకు పిలుపు:** ఎమ్మెల్యే గారి ఈ వినూత్న నిర్ణయం పట్ల సర్వత్రా హర్షం వ్యక్తం అవుతోంది. ఆయనను స్ఫూర్తిగా తీసుకుని నియోజకవర్గంలోని ప్రజలందరూ కూడా ఇంధనాన్ని ఆదా చేస్తూ దేశ ప్రయోజనాల్లో భాగస్వాములు కావాలని కూటమి నాయకులు, కార్యకర్తలు కోరుతున్నారు.



# దళితుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉంది

**ఎస్సీ కమిషన్ చైర్మన్ కె.ఎస్.జవహర్**




కర్నూలు నంది పత్రిక బ్యూరో....దళితుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎస్సీ కమిషన్ చైర్మన్ కె.ఎస్. జవహర్ తెలిపారు.గురువారం కలెక్టరేట్ లోని సునయన ఆడిటోరియంలో ప్రజల నుండి ఫిర్యాదులను ఎస్సీ కమిషన్ చైర్మన్ స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్సీ కమిషన్ చైర్మన్ మాట్లాడుతూ దళితుల సంక్షేమం కోసం ప్రభుత్వం చేపడుతున్న చర్యలన్నింటినీ పక్కాగా అమలు అయ్యేలా తగిన చర్యలు తీసుకుంటున్నారు. సమస్యల పరిష్కారం కోసం ఈరోజు ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చారన్నారు. భూ సంబంధిత సమస్యలు ఎక్కువగా ఉన్నాయని, అలాగే కర్నూలు, నంద్యాల జిల్లాల్లో అట్రాసిటీ కేసులు ఎక్కువగా ఉన్నాయని వాటిని పరిష్కరించే విధంగా చర్యలు చేపడుతున్నామన్నారు. జిల్లాల్లో ప్రస్తుతం 113 పైగా కేసులు పెండింగ్‌లో ఉన్నాయని, వాటి సత్వర పరిష్కారం కోసం సమావేశం నిర్వహించి వాటిని త్వరితగతిన పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. దళితులు ఆత్మగౌరవంతో బతికేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. సివిల్ రైట్స్ సమావేశాలు నిరంతరం జరగాలని, చైతన్యవంతమైన సమాజం ద్వారానే అట్రాసిటీలను నిరోధించగలమని చైర్మన్ వివరించారు.సమావేశంలో ఎస్సీ కమిషన్ సెక్రెటరీ చిన్న రాముడు, కర్నూలు ఇంచార్జి ఆర్డీఓ అనురాధ, ఎస్సీ కమిషన్ సభ్యులు సీతారాం రావడ, బిక్షం మేకల, పాకనాటి గౌతమ్ రాజ్, రామాంజినమ్మ, డి వి ఎం సి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# వైయస్సార్ నగర్‌లో సురక్షిత మంచినీటి ఆర్‌ఓ ప్లాంట్ కు భూమి పూజ చేసిన టీడీపీ రాష్ట్ర యువ నాయకుడు ఎన్ఎండీ ఫయాజ్



నంద్యాల సిటీ బ్యూరో మే 14 ( నంది పత్రిక ) నంద్యాల స్థానిక 38 వార్డ్ వైయస్సార్ నగర్ నివాసితుల చిరకాల వాంఛ అయిన సురక్షిత మంచినీటి సౌకర్యం త్వరలోనే సాకారం కానుంది. ఎంపీ నిధుల సహకారంతో ఇక్కడ నిర్మించనున్న ఆర్‌ఓ ప్లాంట్‌కు టీడీపీ రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండీ ఫయాజ్ గురువారం ఘనంగా భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్ఎండీ ఫయాజ్ మాట్లాడుతూ ప్రజలకు సురక్షితమైన మంచినీటిని అందించడమే మా ప్రధాన లక్ష్యం అన్నారు. వైయస్సార్ నగర్ ప్రజలకు ఎంపీ నిధులతో వాటర్ ప్లాంట్ కేటాయించడం జరిగిందన్నారు. ఈ ఆర్‌ఓ ప్లాంట్ అందుబాటులోకి రావడం వల్ల ఈ ప్రాంత ప్రజలకు స్వచ్ఛమైన నీరు అందుతుందన్నారు. రాబోయే రోజుల్లో 38వ వార్డులో ఉన్న పెండింగ్ సమస్యలన్నింటినీ ఒక్కొక్కటిగా పరిష్కరిస్తూ, వార్డును అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళ్తాముని . ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న మన మంత్రి ఎన్ఎండి ఫరూక్ గారికి, ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులకు, కార్యకర్తలకు నా కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. ప్రభుత్వ అధికారులు, కాంట్రాక్టర్లు ఈ ప్లాంట్ పనులను నాణ్యతతో, నిర్ణీత గడువులోగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొని రావాలన్నారు ఈ కార్యక్రమంలో 38వ వార్డు టీడీపీ ఇంచార్జి తాటికొండ బుగ్గ రాముడు, మహేష్ బాబు , అధికారులు, ఆర్డబ్ల్యుసి డిఈ , కాంట్రాక్టర్ జగన్, వడ్డే నాగేంద్ర, హిమా హుస్సేన్, సౌభాగ్యవతి, మేషేక్, ప్రసాద్ రెడ్డి, రాఘవేంద్ర, గౌస్, అంకన్న, కాజా, సచివాలయ సిబ్బంది మరియు షబ్బీర్, గౌండ ఖలీల్, నారాయణ తదితరులు పాల్గొన్నారు



# రాజకీయాల్లో ఆదర్శప్రాయుడు మంత్రి ఎన్ఎండి ఫరూక్

**ఒకే కారు, ఒకే గన్‌మెన్‌తో నిరాడంబర ప్రయాణం**

నంద్యాల సిటీ బ్యూరో మే 14 ( నంది పత్రిక ) రాజకీయాల్లో హంగులు, ఆర్భాటాలకు దూరంగా ఉంటూ, గత 40 ఏళ్లుగా తనదైన ముద్ర వేసిన రాష్ట్ర మంత్రి వర్యులు ఎన్ఎండి ఫరూక్ గారు మరోసారి తన నిరాడంబరతను చాటుకున్నారు. సాధారణంగా మంత్రుల కాన్వాయ్ అంటే పదుల సంఖ్యలో వాహనాలు, భారీ భద్రతా వలయం ఉంటుంది. కానీ, మంత్రి ఫరూక్ గారు వీటన్నింటికీ భిన్నంగా "పొదుపు బాట" పట్టి అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారు. తన 40 ఏళ్ల రాజకీయ ప్రస్థానంలో ఎప్పుడూ ఆడంబరాలకు వెళ్లని ఆయన, 40 సంవత్సరాలు నుండి ఇప్పటివరకు కేవలం ఒక్క కారు మరియు ఒకే గన్‌మెన్ కే పరిమితమై తన కార్యకలాపాలను కొనసాగిస్తున్నారు. భారీ కాన్వాయ్‌ల వల్ల సామాన్య ప్రజలకు ట్రాఫిక్ ఇబ్బందులు కలగకూడదనే ఉద్దేశంతో ఆయన ఈ నిర్ణయం తీసుకున్నారు. మంత్రి ప్రయాణిస్తున్నప్పుడు ఎక్కడా సామాన్యుల రాకపోకలకు ఆటంకం కలగకపోవడం విశేషం. భద్రత మరియు వాహనాల రద్దీని తగ్గించడం ద్వారా ప్రభుత్వ ఖజానాపై పడే అదనపు భారాన్ని (భద్రతా వ్యయం) తగ్గించవచ్చని ఆయన నిరూపిస్తున్నారు. "పదవులు వస్తుంటాయి, పోతుంటాయి. కానీ ప్రజలకు సేవ చేసే విధానంలో మార్పు ఉండకూడదని . ఆర్భాటాల కంటే ప్రజలకు చేరువగా ఉండటమే ముఖ్యం అని మంత్రి ఎన్ఎండి ఫరూక్ నిరూపించారు. నలభై ఏళ్ల రాజకీయ జీవితంలో మచ్చలేని నాయకుడిగా, నిరాడంబర జీవిగా పేరు తెచ్చుకున్న ఫరూక్ గారి ఈ నిర్ణయం పట్ల నంద్యాల ప్రజలతో పాటు రాజకీయ విశ్లేషకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. నేటి తరం రాజకీయ నాయకులకు ఆయన జీవనశైలి ఒక గొప్ప సందేశాన్ని ఇస్తోందని అన్నారు



# పరిశ్రమల ఏర్పాటు ను వేగవంతం చేయాలి

### జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి

**కర్నూలు నంది పత్రిక బ్యూరో....** జిల్లాలో పరిశ్రమల ఏర్పాటు ను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి అధికారులను ఆదేశించారు. జిల్లాలో పరిశ్రమల ఏర్పాటుకు సంబంధించిన పురోగతిపై జాయింట్ కలెక్టర్, పరిశ్రమల శాఖ, ఏపీఐఐసీ, నెడ్ క్యాప్ అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా



కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 40 పరిశ్రమలకు వీశీఖ అయ్యాయని, వీటిలో 11 పరిశ్రమలకు శంకుస్థాపనలు అయ్యాయన్నారు..మరో మూడు పరిశ్రమలు శంకుస్థాపనకు సిద్ధంగా ఉన్నాయని, ఈ పరిశ్రమలకు శంకుస్థాపన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. మిగిలిన పరిశ్రమలకు కూడా శంకుస్థాపనలు చేసే విధంగా అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.విండ్, సోలార్ ప్రాజెక్ట్ లకు సంబంధించి నాలుగు ప్రాజెక్టులకు శంకుస్థాపనలు పూర్తయ్యాయని, మరో ఏడు ప్రాజెక్టులకు శంకుస్థాపన చేయాల్సి ఉందని, వీటికి త్వరితగతిన శంకుస్థాపన చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.కోడుమూరు ఎంఎస్ఎమ్ఈ కు త్వరితగతిన భూమిని కేటాయింపు చేయాలని జాయింట్ కలెక్టర్, డిఆర్వో లను ఆదేశించారు. మంత్రాలయం సందర్శనకు వచ్చే విఐపి ల కోసం పరిసర ప్రాంతాల్లో హెలిపాడ్ ఏర్పాటు చేయాలని, అందుకు తగిన భూమిని సేకరించాలని కలెక్టర్ ఆదోని సబ్ కలెక్టర్ ను ఆదేశించారు. దూపాడు బేతంచెర్ల రైల్వే లైన్ ఏర్పాటు, ఓర్వకల్లు వద్ద మల్టీ మోడల్ లాజిస్టిక్ పార్క్ ఏర్పాటుకు వేగవంతంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఏపీఐఐసి జోనల్ మేనేజర్ ను ఆదేశించారు.సమావేశంలో జాయింట్ కలెక్టర్ నూరుల్ కమర్, పరిశ్రమల శాఖ జనరల్ జనరల్ మేనేజర్ అశోక్ కుమార్, ఏపీఐఐసి జోనల్ మేనేజర్ మరియు ఆదోని సబ్ కలెక్టర్ ఇంచార్జి మధుసూదన్ రెడ్డి,నెడ్ క్యాప్ అధికారి దేవేంద్ర పాల్గొన్నారు.

## ఆళ్లగడ్డలో జరిగే ప్రజా సమస్యల పరిష్కార వేదికను సద్వినియోగం చేసుకోండి.. ఎంపీడీవో భాగ్యలక్ష్మి.

**రుద్రవరం ప్రతినిధి మే 14 (నంది పత్రిక):** రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు నంద్యాల జిల్లా కలెక్టర్ ఉత్తర్వుల ప్రకారం ఆళ్లగడ్డ నియోజకవర్గ స్థాయిలో 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు రుద్రవరం ఎంపీడీవో భాగ్యలక్ష్మి తెలిపారు. ఈ కార్యక్రమం ఆళ్లగడ్డ పట్టణంలోని కడప రోడ్డులో ఉన్న మహాలక్ష్మి ఫంక్షన్ హాల్‌లో మే నెల 15, 22, 30 తేదీలతో పాటు జూన్ 5వ తేదీన ఉదయం 9:00 గంటల నుండి మధ్యాహ్నం 1:00 గంట వరకు జరుగుతుందని తెలిపారు. ఆళ్లగడ్డ శాసనసభ్యురాలు భూమా అఖిల ప్రియ మరియు



జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో నిర్వహించే ఈ వేదిక ద్వారా ప్రజల సమస్యలను నేరుగా స్వీకరించి పరిష్కరించడం జరుగుతుందని పేర్కొన్నారు. కావున, మండలంలోని ప్రజలు తమ వ్యక్తిగత లేదా సామాజిక సమస్యలపై అర్జీలు మరియు సంబంధిత పత్రాలతో హాజరై ఈ అరుదైన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

## మోడల్ స్కూల్ ఇంటర్మీడియట్ ప్రవేశం కొరకు నేడే ( శుక్రవారం) చివరి అవకాశం.

**బేతంచెర్ల మే 14 ( నందిపత్రిక ).** ఏపీ మోడల్ స్కూల్లో ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరానికి ప్రవేశం కోరుతూ ఆన్లైన్లో అప్లికేషన్ సబ్మిట్ చేయడానికి శుక్రవారం అనగా 15.5.2026 తో సమయం ముగుస్తుందని,అదే చివరి తేదీ కావున బేతంచెర్ల మండలంలోని ప్రభుత్వ మరియు ప్రైవేటు పాఠశాలల్లో 10వ తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థులు తమ



దరఖాస్తులను ఆన్లైన్ ద్వారా సమర్పించుకోగలరని ప్రిన్సిపల్ మరియా దాస్ గురువారం తెలియజేశారు.

## ఘనంగా ఆంజనేయస్వామి గరుడ ధ్వజ హనుమత ధ్వజ ప్రతిష్ట పూజ కార్యక్రమం

**కల్లూరు నంది పత్రిక....** కల్లూరు మండలం సల్కాపురం గ్రామంలో శ్రీ గణపతి శ్రీదేవి భూదేవి సమేత శ్రీ చెన్నకేశవ స్వామి శ్రీ సీతారామ లక్ష్మణ ఆంజనేయస్వామి గరుడ ధ్వజ హనుమత ధ్వజ ప్రతిష్ట పూజ కార్యక్రమంలో పాల్గొన్న పాణ్యం నియోజకవర్గశీ ఎమ్మెల్యే టీడీపీ నంద్యాల జిల్లా అధ్యక్షురాలు గౌరు



చరిత రెడ్డి మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సంక్షేమ మరియు అభివృద్ధి కార్పొరేషన్ చైర్ పర్సన్, నంద్యాల పార్లమెంట్ మహిళా అధ్యక్షురాలు కమ్మరి పార్వతమ్మ పాల్గొనడం జరిగింది. అనంతరం పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు.

## పోరుమామిళ్ల నూతన తహసీల్దార్ విజయ్ కుమార్‌కు ఘన సత్కారం

**పోరుమామిళ్ల, మే 14 (నంది పత్రిక ):** కడప జిల్లా పోరుమామిళ్ల మండల నూతన తహసీల్దార్‌గా బాధ్యతలు స్వీకరించిన విజయ్ కుమార్‌ను పలువురు సామాజిక, హ్యూమన్ రైట్స్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో హ్యూమన్ రైట్స్ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ ముత్యాల ప్రసాద్ రావు, మాల మహానాడు జిల్లా కన్వీనర్ మూరుతోటి ఆలివర్, హ్యూమన్ రైట్స్ జిల్లా సెక్రటరీ గంప శ్రీనివాసులు, ముత్యాల చినరాయుడు, ఇండ్ల చరణ్ తదితరులు పాల్గొని నూతన తహసీల్దార్‌కు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాల సమస్యలను పెండింగ్ లేకుండా త్వరితగతిన పరిష్కరించాలని కోరారు. దీనిపై స్పందించిన తహసీల్దార్ విజయ్ కుమార్, తన వద్దకు వచ్చే ప్రతి సమస్యను సామరస్యపూర్వకంగా పరిష్కరించి ప్రజలకు న్యాయం చేసే విధంగా పనిచేస్తానని హామీ ఇచ్చారు.



# కర్నూలు జిల్లాను అత్యాచార రహిత జిల్లాగా తీర్చిదిద్దాలి







## రాష్ట్రంలో కులమతాలకు అతీతంగా సమ సమాజ నిర్మాణం జరగాలన్నదే ప్రభుత్వ లక్ష్యం

### ఎస్సీ కమిషన్ చైర్మన్ కె.ఎస్.జవహర్

**కర్నూలు నంది పత్రిక బ్యూరో....** కర్నూలు జిల్లాను అత్యాచార రహిత జిల్లాగా తీర్చిదిద్దాలని, రాష్ట్రంలో కులమతాలకు అతీతంగా సమ సమాజ నిర్మాణం జరగాలన్నదే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఎస్సీ కమిషన్ చైర్మన్ కె.ఎస్.జవహర్ తెలిపారు.గురువారం కలెక్టరేట్ లోని సునయన ఆడిటోరియంలో జిల్లా, నియోజకవర్గ, మండల అధికారులతో ఆంధ్రప్రదేశ్ షెడ్యూల్డ్ కులాల కమిషన్ చైర్మన్ సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ జిల్లాలో ఎస్సీ, ఎస్టీ కి సంబంధించి మొత్తం 113 ఫిర్యాదులు నమోదయ్యాయన్నారు. వాటిలో కేవలం 11 కేసులకు మాత్రమే ఇప్పటి వరకు ఏటీఆర్ అందినట్లు తెలిపారు. పరిష్కార రేటు 1% కంటే తక్కువగా ఉందన్నారు. దాదాపు 102 కేసులు పెండింగ్‌లో ఉన్నాయని చైర్మన్ పేర్కొన్నారు. జిల్లాలో అట్రాసిటీ కేసులు నమోదు కాకుండా ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. జిల్లాలో దళితులు స్వేచ్ఛగా బతికేలా భరోసా కల్పించాల్సిన బాధ్యత పోలీస్ డిపార్ట్‌మెంట్‌పై ఉందని చైర్మన్ స్పష్టం చేశారు. బాధితులు ఫిర్యాదు చేసినప్పుడు తప్పుడు కేసులుగా చిత్రీకరించకుండా, సాక్ష్యాధారాలు (దెబ్బలు, ఆస్తుల నష్టం, ఫోటోలు) ఉన్నప్పుడు ఖచ్చితంగా ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని చైర్మన్ ఆదేశించారు. విధుల్లో వైఫల్యం చెందిన అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని కమిషన్ తరపున సిఫార్సు చేస్తామని చైర్మన్ హెచ్చరించారు. సంస్కరణల ద్వారానే సమాజంలో మార్పు వస్తుందని, దళితులపై ప్రతాపం చూపడం సరికాదని చైర్మన్ పేర్కొన్నారు. కేవలం భౌతిక మార్పులు సరిపోవని, ప్రజల్లో చైతన్యం రావాలని మరియు సివిల్ రైట్స్ (పౌర హక్కుల) సమావేశాలు నిర్వహించాలని చైర్మన్ సూచించారు. సమస్యలను విన్నవించేటప్పుడు 'ప్రాతినిధ్యం' వహించాలని, అవసరమైనప్పుడు 'పోరాటం' చేయాలని, రెండింటికీ తేడా తెలిసి ఉండాలని స్పష్టం చేశారు. "రేపటి పనిని ఈరోజే చేయాలి, ఈరోజుటి పనిని ఇప్పుడే చేయాలి" అనే భావన అధికారుల్లో ఉన్నప్పుడే పేద ప్రజల సమస్యలకు పరిష్కారం దొరుకుతుందని చైర్మన్ పేర్కొన్నారు. కష్టాల్లో ఉన్నవారి పట్ల కేవలం సానుభూతితో కాకుండా, వారి స్థానంలో మనల్ని ఉంచుకుని ఆలోచించినప్పుడే నిజమైన మార్పు వస్తుందన్నారు.10 వ తరగతి పబ్లిక్ పరీక్షలలో కర్నూలు జిల్లా 71.08 శాతం వచ్చిందని, వచ్చే ఏడాదికి ఈ శాతం పెరగాలని చైర్మన్ విద్యాశాఖ అధికారిని ఆదేశించారు. బెస్ట్ అవైలబుల్ స్కూల్ ల్లో పిల్లలను చేర్చుకున్నప్పటికీ,డబ్బులు తీసుకుంటున్నారని, అలాంటి కేసులను మీరు రిజిస్టర్ చేసి, అవసరమైతే స్కూల్ గుర్తింపు రద్దు చేయడానికి చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో ఎస్సీ లకు సంబంధించి ఇరిగేషన్ కనెక్షన్‌లు ఎన్ని ఉన్నాయి? అగ్రికల్చరల్ సర్వీస్ (వ్యవసాయ సేవలు) కనెక్షన్ లు ఎన్ని ఉన్నాయని విద్యుత్ శాఖ అధికారిని అడిగి తెలుసుకున్నారు. నేషనల్ లైవ్‌స్టాక్ మిషన్ పథకం కింద ాజ సామాజిక వర్గానికి చెందిన వారిని ఒక్కో గ్రూపులో 10 మంది ాజ కుటుంబాలను చేర్చడం ద్వారా వారికి లబ్ది చేకూరుతుందని, తద్వారా 10 కుటుంబాలు బాగుపడతాయని చైర్మన్ సూచించారు. కేవలం కాగితాలకే పరిమితం కాకుండా, క్షేత్రస్థాయిలోకి వెళ్లి ప్రజలకు అవగాహన కల్పించాలని మరియు గ్రూపులను సిద్ధం చేయాలని చైర్మన్ పశు సంవర్ధక శాఖ అధికారిని ఆదేశించారు. లబ్ధిదారులను ఆర్థికంగా బలోపేతం చేయడం ద్వారా వారు గౌరవప్రదంగా జీవించగలరని, దీనివల్ల అట్రాసిటీల వంటి సమస్యలు కూడా తగ్గుతాయని చైర్మన్ అభిప్రాయపడ్డారు.వ్యవసాయ శాఖ కు సంబంధించి వ్యవసాయ డ్రోన్లను 44 గ్రూపులను ఏర్పాటు చేసి, అందులో ాజలను కూడా భాగస్వామ్యం చేసి ఇవ్వడం వల్ల ాజలకు సరైన న్యాయం జరగదని, వారికి ప్రత్యేకంగా వాటా రావాలని అందుకు తగిన చర్యలు తీసుకోవాలని చైర్మన్ వ్యవసాయ శాఖ అధికారిని ఆదేశించారు. 44 గ్రూపుల సభ్యుల పేర్లు మరియు వారి ఫోన్ నంబర్లను తన కార్యాలయానికి పంపాలని చైర్మన్ వ్యవసాయ శాఖ అధికారిని ఆదేశించారు..వైద్య శాఖ కు సంబంధించి ఆశా వర్కర్లు ఎంతమంది ఉన్నారు? అందులో ఎస్సీ (ాజ) సామాజిక వర్గానికి చెందిన వారు ఎంతమంది? ఖాళీలు ఎన్ని ఉన్నాయి? అని చైర్మన్ డిసిహెచ్ఎస్ ను ఆరా తీశారు. మొత్తం 1687 మంది ఆశా వర్కర్లు ఉండగా, అందులో 272 మంది ఎస్సీ వర్గానికి చెందిన వారు ఉన్నారన్నారు. ప్రస్తుతం 20 ఖాళీలు ఉన్నాయన్నారు. ఖాళీగా ఉన్న పోస్టుల్లో వితంతువులకు లేదా అట్రాసిటీ కేసుల్లో బాధిత కుటుంబాల పిల్లలకు ప్రాధాన్యత ఇచ్చి భర్తీ చేయాలని చైర్మన్ సూచించారు.ప్రస్తుతం 2,630 అగ్రికల్చర్ కనెక్షన్లు పెండింగ్‌లో ఉన్నాయని, ఇందులో 240 ఎస్సీ, 48 ఎస్టీ కనెక్షన్లు ఉన్నాయన్నారు. పెండింగ్‌లో ఉన్న 240 ఎస్సీ కనెక్షన్లను వెంటనే ప్రాధాన్యత క్రమంలో పూర్తి చేయాలని చైర్మన్ విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు.. ఎస్సీ ఏరియాల్లో వాటర్ కనెక్షన్లు అన్నీ ఉన్నాయి? ఎక్కడైనా నీటి ఎద్దడి ఉందా? అని చైర్మన్ ఆర్‌డబ్ల్యూఎస్ అధికారిని అడిగి తెలుసుకున్నారు. బాధితులు పోలీస్ స్టేషన్‌కు వచ్చి వారి బాధను చెప్పుకునే సందర్భంలో ఓపికగా వినాలన్నారు. బాధితుడిని కూర్చోబెట్టి, మర్యాదగా మాట్లాడాలన్నారు. ప్రైవేట్ కేసు వేసుకోమని చెప్పకూడదని, న్యాయపరంగా వాళ్లకి ఎంక్వయిరీ చేసి, వ్యవస్థ పట్ల విశ్వాసాన్ని, నమ్మకాన్ని కలిగే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.సివిల్ రైట్స్ డే లు నిర్వహించాలని, ఎస్సీ,ఎస్టీ గ్రీవెన్స్ డే నిర్వహించాలని చైర్మన్ కలెక్టర్ కు సూచించారు. అట్రాసిటీ బాధితులకు పెన్షన్ ఏ నెల కానెల మంజూరు అయ్యేలా సీఎం దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి మాట్లాడుతూ కేసులకు సంబంధించి 'యాక్షన్ టేకెన్ రిపోర్ట్' (ూూ=)ను 15 రోజుల్లోగా సమర్పిస్తామన్నారు. భూ సమస్యలు, అసైన్డ్ భూముల పంపిణీ, పెన్షన్లు మరియు హౌస్ సైట్ పట్టాల అంశాలపై ప్రత్యేక సమీక్ష నిర్వహిస్తున్నామన్నారు. ఇప్పటికే సగం కేసుల్లో ఉద్యోగాలు మరియు అసైన్డ్ భూములు ఇవ్వగలిగామని, కానీ హౌస్ సైట్ పట్టాల విషయంలో పురోగతి సాధించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. ఎస్సీ/ఎస్టీ అట్రాసిటీ బాధితులకు అందాల్సిన పెన్షన్ల కోసం దాదాపు 40 నుండి 50 లక్షల రూపాయల నిధులు అవసరమని కలెక్టర్ చైర్మన్ దృష్టికీ తీసుకొని వెళ్ళారు. గతంలో ఉన్నట్లుగా, ట్రెజరీ నుండి డీడీ (సోషల్ వెల్ఫేర్) నేరుగా నిధులు డ్రా చేసుకునే వెసులుబాటు కల్పిస్తే బాధితులకు త్వరగా పెన్షన్లు అందుతాయన్నారు.ా+=ా (ప్రజా గ్రీవెన్స్ రిడ్రెసల్ సిస్టమ్) కోసం జిల్లా ఉపాధి అధికారిని నోడల్ ఆఫీసర్‌గా నియమించి, ఒక రిజిస్టర్ ద్వారా ఫిర్యాదులన్నింటినీ పర్యవేక్షిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు.జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ మాట్లాడుతూ పోలీస్ డిపార్ట్‌మెంట్ తరఫు నుంచి తాము రిజిస్టర్ చేస్తున్న ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల్లో యాక్ట్ ప్రకారం 60 రోజుల్లో ఇన్వెస్టిగేషన్ కంప్లీట్ చేస్తున్నామన్నారు. అన్ని కేసుల్లోనూ ఇన్వెస్టిగేషన్ కంప్లీట్ చేసి గడువు లోపు ఛార్జ్ షీట్ వేయడం జరుగుతుందన్నారు. కొన్ని కంప్లైంట్స్ మీ ద్వారా మా దృష్టికి తీసుకురావడం జరిగిందని, వాటిని డీటెయిల్డ్ ఎంక్వైరీ చేసి వచ్చే ఒక వారంలో చేసి కమిషన్ కు రిప్లై కూడా పంపడం జరుగుతుందన్నారు. ఎవరు స్టేషన్ కి వచ్చినా వాళ్ళకి 100% న్యాయం చేస్తామన్నారు. వాళ్ళు ఇచ్చిన కంప్లైంట్స్ ని ఎవిడెన్స్ బేస్డ్ ఇన్వెస్టిగేషన్ కంప్లీట్ చేసి అందరికీ న్యాయం జరిగేలాగా చూసుకుంటామన్నారు. స్టేషన్ కి వచ్చిన వాళ్ళ ని కూర్చోపెట్టి వాళ్ళ కంప్లైంట్ ఏముందో అది తీసుకొని లా ప్రకారం ఏమి చేయాలో 100% చేస్తామన్నారు. సమావేశంలో ఎస్సీ కమిషన్ సెక్రెటరీ చిన్న రాముడు, అదనపు ఎస్పీ హుస్సేన్ పీరా, డిఆర్ఓ సి.వెంకట నారాయణమ్మ, జిల్లా ఎస్సీ సంక్షేమ & సాధికారత అధికారి తులసి దేవి, కర్నూలు ఇంచార్జి ఆర్డీఓ అనురాధ, పత్తికొండ ఇంచార్జి ఆర్డీఓ మధుసూదన్ రెడ్డి, కర్నూలు మున్సిపల్ కమిషనర్ ఓబులేసు, నేషనల్ హైవే స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సునీత,

జిల్లా వ్యవసాయ అధికారి వరలక్ష్మి, డి ఈ ఓ సుధాకర్, ఎస్సీ కమిషన్ సభ్యులు బిక్షం మేకల, పాకనాటి గౌతమ్ రాజ్, రామాంజినమ్మ, డి వి ఎం సి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కేజీబీవీ విద్యార్థికి కలెక్టర్ ప్రశంస

**,మంత్రాలయం , మే 14, :** మొన్న విడుదల చేసిన పదవ తరగతి పరీక్షలలో కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల విద్యార్థిని హెచ్ దీపిక 569 మార్కులు సాధించి రికార్డు సృష్టించడంతో గురువారం కలెక్టర్ అభినందించినట్లు ప్రిన్సిపల్ శాంతి తెలిపారు. జిల్లా కేంద్రంలోని కర్నూలులో గురువారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంత్రాలయం మండల పరిధిలోని చిలకలదోణ గ్రామ శివారులో ఉన్న కస్తూర్బా గాంధీ పాఠశాల విద్యార్థిని హెచ్. దీపికను జిల్లా కలెక్టర్ సిరి ప్రశంసా పత్రం, జ్ఞాపిక అందజేసి అభినందించారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులు మంచి మార్కుల సాధించడంతో ఆమె అభినందించారు. కృషి, పట్టుదల ఉంటే



ఏదైనా సాధించవచ్చు అని కలెక్టర్ సిరి అన్నారు. ఈ సంవత్సరం ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులు పదవ తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షలలో మంచి మార్కులు సాధించారని ఆమె హర్షం వ్యక్తం చేశారు.

## వైభవంగ స్వామి వార్ల విగ్రహాప్రతిష్ట

### ప్రతిష్టకు హాజరై స్వామి వారిని దర్శించుకున్న మంత్రి

**కోవెలకుంట్ల మే 14నందిపత్రిక** కోవెలకుంట్ల మండల పరిధిలోని లింగాల గ్రామంలో శ్రీ సోమేశ్వరస్వామి ఆలయ విగ్రహ ప్రతిష్ఠ గ్రామ పెద్దలు, ఆలయ నిర్వాహకుల ఆధ్వర్యంలో గురువారం వైభవంగా జరిగింది. రాష్ట్ర మంత్రి బీసి జనార్దన్ రెడ్డి ప్రతిష్ట కార్యక్రమానికి హాజరై స్వామి వారిని దర్శించుకున్నారు. అంతకుముందు గ్రామానికి చేరుకున్న మంత్రికి గ్రామ పెద్దలు టిడిపి నాయకులు ఘన స్వాగతం పలికారు. గ్రామంలో శ్రీ పార్వతీ సమేత సోమేశ్వరస్వామి, శ్రీ సీతారామ, లక్ష్మణ, ఆంజనేయస్వామి ఆలయ విగ్రహ ప్రతిష్ఠ జరిగింది.





## శ్రీ మద్దులేటి స్వామి అమ్మవార్ల హుండీ లెక్కింపు.

### 44 రోజుల హుండీ లెక్కింపులో 48 లక్షల 75 వేల 58 రూపాయలు నగదు, 21 గ్రాముల బంగారు, ఒక కేజీ 210 గ్రాముల వెండి లభ్యం.

**బేతంచెర్ల మే14 ( నందిపత్రిక ).** నంద్యాల జిల్లా, బేతంచెర్ల మండలంలోని ఆర్ఎస్.రంగాపురం గ్రామ పరిధిలో వెలసి ఉన్న, శ్రీ మద్దులేటి లక్ష్మీ నరసింహ స్వామి దేవ స్థానం లో, శ్రీ స్వామి అమ్మవార్లకు భక్తులు సమర్పించుకున్న ముడుపులు, కానుకల హుండీ లెక్కింపు కార్యక్రమం గురువారం నాడు ఉప కమీషనర్ & శ్రీ మద్దులేటి దేవస్థానం కార్య



నిర్వహణ అధికారి ఎం. రామాంజనేయులు మరియు దేవాదాయశాఖ ఇన్స్పెక్టర్ డి.రమేష్ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించడం జరిగింది.31/3/2026 నుండి 14/5/2026 వరకు,అంటే 44 రోజుల కాలానికి గాను 48 లక్షల 75 వేల 58 రూపాయలు నగదు రూపేణా, 21 గ్రాముల బంగారు,1 కేజీ 210 గ్రాముల వెండి సమకూరిందని, శ్రీ మద్దులేటి లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానం ఇఓ ఎం. రామాంజనేయులు తెలిపారు .ఈ హుండీ లెక్కింపు కార్యక్రమంలో బేతంచెర్ల పట్టణానికి చెందిన, బాలాజీ సేవా సమితి సభ్యులు,డోన్ పట్టణమునకు చెందిన, శ్రీ మద్దులేటి స్వామి సేవా సమితి సభ్యులు,వాసవీ సేవా సమితి సభ్యులు మరియు అమ్మవారి సేవా సమితి సభ్యులు, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# కర్నూలు ప్రభుత్వ వైద్యుల అద్భుతం రోడ్డు ప్రమాద బాధితుడికి పునర్జన్మ

## రోడ్డు భద్రతా నియమాలను తప్పనిసరిగా పాటించండి

**కర్నూలు నంది పత్రిక బ్యూరో....** నంద్యాల జిల్లాకు చెందిన 17 ఏళ్ల తౌఫిక్ అనే యువకుడు గతేడాది (30/08/2025) జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డాడు. ప్రైవేట్ ఆసుపత్రులు సైతం చికిత్స అందించలేమని చేతులెత్తేసిన తరుణంలో, కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు అతడిని రక్షించి మానవత్వాన్ని చాటుకున్నారు. జెసిబి మరియు బైక్ ఢీకొన్న ప్రమాదంలో తౌఫిక్ చిన్న, పెద్ద పేగులు పూర్తిగా దెబ్బతిని బయటకు వచ్చాయి. పరిస్థితి అత్యంత విషమంగా ఉండటంతో అనేక ప్రైవేట్ ఆసుపత్రులు కేసును తిరస్కరించాయి. ఆఖరి ప్రయత్నంగా కుటుంబ సభ్యులు కర్నూలు ప్రభుత్వ వైద్యశాల ను ఆశ్రయించారు.యూనిట్-5 వైద్య బృందం సుమారు 7 గంటల పాటు అత్యంత క్లిష్టమైన ఆపరేషన్ నిర్వహించి దెబ్బతిన్న పేగులకు చికిత్స అందించారు.ప్రమాదం వల్ల కోల్పోయిన కండర శక్తిని తిరిగి పొందేందుకు రోగికి దాదాపు 8 నుండి 9 నెలల సమయం పట్టింది.మధ్యలో ఏర్పడిన 'ఎంటెరోక్యూటేనియస్ ఫిస్టులా' సమస్యకు కూడా విజయవంతంగా సర్జరీ నిర్వహించారు.ప్రస్తుతం తౌఫిక్ పూర్తి ఆరోగ్యంతో డిశ్చార్జ్ అయ్యారు. ఇంతటి భారీ ఖర్చుతో కూడుకున్న చికిత్సను ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచితంగా అందించి ప్రాణాలు కాపాడటం పట్ల కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.ఇంతటి క్లిష్టమైన కేసును సవాలుగా తీసుకుని, తౌఫిక్‌కు పునర్జన్మ ప్రసాదించిన యూనిట్-5 సర్జరీ విభాగం మరియు అనస్థీషియా బృందాన్ని సూపరింటెండెంట్ డాక్టర్ కె. వెంకటేశ్వర్లు గారు ప్రత్యేకంగా అభినందించారు.కార్పొరేట్ ఆసుపత్రులు సైతం చికిత్స అందించలేమని వెనకడుగు వేసిన తరుణంలో, ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో అత్యున్నత ప్రమాణాలతో కూడిన వైద్యం అందించి రోగిని కాపాడటం గర్వకారణమని ఆయన కొనియాడారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో అత్యాధునిక వసతులు, నిపుణులైన వైద్యులు అందుబాటులో ఉన్నారనడానికి ఈ విజయమే నిదర్శనమని ఆయన పేర్కొన్నారు.



**ఈ ప్రెస్ నోట్ యొక్క ముఖ్య ఉద్దేశ్యం :**
రోడ్డు భద్రతా నియమాలను తప్పనిసరిగా పాటించండి. బాధ్యతాయుతంగా వాహనాలు నడపండి. చిన్న నిర్లక్ష్యం కూడా జీవితాంతం బాధలకు దారితీస్తుంది. ప్రమాదాలను నివారించి అనవసరమైన అనారోగ్యం మరియు బాధలను తగ్గిద్దాం. ఈ ఆపరేషన్‌లో కీలక పాత్ర పోషించిన వారు :-సర్జరీ విభాగం (యూనిట్-5): డా. కె. మాధవి శ్యామల (చీఫ్), డా. డి.వి. చంద్ర రెడ్డి, డా. ఎస్. శృతి (అసిస్టెంట్ ప్రొఫెసర్లు), మరియు పి.జి.లు డా. సాయి కుమార్, డా. దేవిక, డా. షమీర్, అనస్థీషియా విభాగం డా. శివ నాయక్ మరియు వారి బృందం.

# రెవిన్యూ సమస్యలపై విచారణ



**బండి ఆత్మకూరు నంది పత్రిక మే 14:** బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న కడమల కాల్వ గ్రామంలో ప్రజల నుండి వచ్చిన ఫిర్యాదులపై తహసిల్దార్ పద్మావతమ్మ విచారణ చేపట్టారు. ప్రజల సమస్యలను క్షేత్రస్థాయిలోనే గుర్తించి వేగవంతంగా పరిష్కరించేందుకుగాను రాష్ట్ర ప్రభుత్వం వన్ మంత్- వన్ విలేజ్- ఫోర్ విజిట్స్ కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ప్రతి మండలంలో ఒక నెల ఒక రెవెన్యూ గ్రామాన్ని ఎంపిక చేసి నాలుగు విడతలుగా కార్యక్రమాన్ని అమలు చేయాలన్న జిల్లా కలెక్టర్ రాజకుమారి గనియా ఆదేశాల మేరకు గత వారం కడమల కాల్వ గ్రామంలో తహసిల్దార్ పద్మావతమ్మ గ్రామసభను నిర్వహించడం జరిగింది. ఈ సభలో ట్రాన్స్కో కు సంబంధించి ఒక ఫిర్యాదు, రెవిన్యూ కు సంబంధించి ఎనిమిది ఫిర్యాదులు అందాయి. అందిన ఫిర్యాదుల మేరకు తహసిల్దార్ గురువారం గ్రామంలో విచారణ నిర్వహించారు. వీటిలో రెండు స్మశానాలకు సంబంధించిన ఫిర్యాదులు కూడా అందిన నేపథ్యంలో, వారిని కూడా పిలిపించి విచారించారు. ఫిర్యాదులకు సంబంధించి త్వరలో పరిష్కారం మార్గాలను చూపుతామని తాసిల్దార్ పద్మావతమ్మ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో గాయత్రి, మండల సర్వేయర్ నాగప్రసాద్, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ పరమేశ్వరి తో పాటు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## కర్నూలు ప్రభుత్వ వైద్యశాల లో సూపరింటెండెంట్ ఆకస్మిక తనిఖీలు



**కర్నూలు నంది పత్రిక బ్యూరో....** కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాల సూపరింటెండెంట్ డాక్టర్ కె. వెంకటేశ్వర్లు ఈరోజు ఆసుపత్రిలోని వివిధ విభాగాలను సందర్శించారు.ఆసుపత్రిలోని పలు విభాగాల్లో ప్రస్తుతం జరుగుతున్న టాయిలెట్ మరమ్మత్తుల పనులను ఆయన స్వయంగా పరిశీలించారు. పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.గతంలో ఓ బిజీ మరియు గైనకాలజీ విభాగానికి చెందిన శాంపిల్స్, రిపోర్టుల కోసం రోగులు డయాగ్నస్టిక్ బ్లాక్‌కు వెళ్లాల్సి వచ్చేది. ఈ ఇబ్బందులను తొలగిస్తూ, ఇప్పుడు (మాతృ శిశు ఆరోగ్య కేంద్రం) బ్లాక్‌లోనే ప్రత్యేకంగా రిపోర్టులు మరియు శాంపిల్స్ సేకరణ కోసం ఒక గదిని ఏర్పాటు చేశారు.కొత్తగా ఏర్పాటు చేసిన ఈ కేంద్రాన్ని సూపరింటెండెంట్ పరిశీలించి, రోగులకు ఎక్కడా ఇబ్బంది కలగకుండా సేవలు అందించాలని సిబ్బందికి సూచించారు.



## అగ్ని ప్రమాదాలు పై రైతులు అప్రమత్తంగా ఉండాలి.

**రుద్రవరం ప్రతినిధి మే 14 (నంది పత్రిక):** పొలాల దగ్గర చెత్తాచెదారం కాల్చే సమయంలో అగ్ని ప్రమాదాలు జరగకుండా రైతులు అప్రమత్తంగా ఉండాలని సిరివెళ్ల సీఐ రాము, ఎస్సై జయప్ప తెలిపారు. గురువారం వారు మాట్లాడుతూవేసవి కాలంలో వరి మరియు మొక్కజొన్న పంటలు కోత పూర్తయిన తర్వాత రైతులు వారి యొక్క పొలాలకు నిప్పు పెడుతున్నారు. నిప్పుపెట్టె క్రమంలో ఒక పొలం నుంచి ఇంకొక పొలముకు మంటలు వ్యాప్తి చెందుతున్నవి. కొందరి పొలాలు. కొందరి రైతులు వరి పంట కోత కోయక మునుపే వేరే వారి పొలాల నుంచి మంటలు వచ్చి పంట కాలిపోవుచున్నది. కాబట్టి రైతులందరికీ విజ్ఞప్తి. దయచేసి మీ పొలములో ఏదన్నా చెత్తకుప్పలను కాల్చేటప్పుడు జాగ్రత్తగా దగ్గరుండి కాల్చుకోవాలని అట్లకాకుండా వేరే వారి పొలాలకు నీవల్ల నష్టం కలిగినట్లయితే మీ పైన చట్టపరమైన చర్యలు తీసుకోవడం. క్రిమినల్ కేసులు కూడా నమోదు అవుతాయి. కనుక దయచేసి పొలాలకు నిప్పు పెట్టే సమయంలో జాగ్రత్తలు వహించాలని రైతులకు తెలియజేశారు.

## వివాహానికి వచ్చి తిరిగిరాని లోకాలకు

### రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి మరొకరికి గాయాలు.



**శిరివెళ్ల (నంది పత్రిక)** సిరివెళ్ల మండల పరిధిలోని యర్రగుంట్ల గ్రామంలో గురువారం జరిగిన ఒక వివాహ వేడుకకు శిరివెళ్ల మండలం ఇసుకపల్లి గ్రామానికి చెందిన పి. గురుమూర్తి 60 హాజరై రోడ్డు ప్రమాదంలో మృతి చెందినట్లు శిరివెళ్ల ఎస్ఐ మధుసూదన్ తెలిపారు. వెంకటాపురం గ్రామంలోని 40 వ జాతీయ రహదారి డివైడర్ వద్ద కారు బైకు ఢీకొన్న ప్రమాదంలో గురుమూర్తి అక్కడికక్కడే మృతి చెందగా మరొకరు తీవ్రంగా గాయపడినట్లు చికిత్స నిమిత్తం నంద్యాల ప్రభుత్వ వైద్యశాలకు తరలించినట్లు ఎస్సై తెలిపారు. వాహన రాకపోకలకు అంతరాయం ఏర్పడకుండా పంచనామా నిమిత్తం డెడ్ బాడీని నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి గాయపడ్డ వ్యక్తిని 108 అంబులెన్స్ ద్వారా చికిత్స నిమిత్తం నంద్యాల ప్రభుత్వ వైద్యశాలకు తరలించి వాహన రాకపోకలకు అంతరాయం ఏర్పడకుండా ప్రమాదానికి కారణమైన కారును మోటార్ సైకిల్ లను స్టేషన్ కు తరలించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై మధుసూదన్ స్పష్టం చేశారు.

## కర్నూలు నగరంలో అల్లర్లు సృష్టించేందుకు కుట్రలు చేస్తున్న వైసిపి నాయకులు

### యస్.వి.మోహన్రెడ్డి. బైరెడ్డి సిద్ధార్థరెడ్డి ను పోలీసులు వెంటనే అరెస్టు చేయాలి.

### సోమిశెట్టి వెంకటేశ్వర్లు డిమాండ్.



**కర్నూలు నంది పత్రిక బ్యూరో....** ఇప్పటి వరకు కర్నూలు నగరంలో ప్రశాంత వాతావరణంలో ప్రజలు జీవనం కొనసాగిస్తున్నారు.అయితే వై.సి.పి. నేతలు యస్.వి.మోహన్రెడ్డి, బైరెడ్డి సిద్ధార్థరెడ్డి వై.సి.పి. వారిపై మంత్రి టి.జి.భరత్ కక్షసాధింపులకుపూనుకుంటున్నారంటూ విమర్శించడాన్ని కుడా ఛైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు, బొందిలి కార్పోరేషన్ ఛైర్మన్ విక్రమ్సింగా తీవ్రంగా ఖండించారు. టి.జి. భరత్ కర్నూలు నుండి గెలుపొంది మంత్రిగా భాధ్యతలు తీసుకున్న తర్వాత వారు అభివృద్ధికే ప్రాధాన్యతనిస్తున్నారు తప్ప ఏ రోజు కూడా కుట్రపూరిత, కక్షపూరిత రాజకీయాలకు పాల్పడలేదనీ, వై.సి.పి. వారు గతంలో అధికారమదంతో చేసిన తప్పులకు చట్టపరంగా పోలీసులు చర్యలు తీసుకుంటుంటే ఆ పాపాన్ని భరత్ కి అంట గట్టేందుకు వై.సి.పి. నాయకులు మోహన్రెడ్డి, బైరెడ్డిసిద్దార్ధ రెడ్డి ఆపాదిస్తు మంత్రిని నిందించడం వారి అవివేకమే. మంత్రి భరత్ ఏరోజు కూడా కక్షసాధింపులకు దిగలేదు. మీ నాయకుడు జగన్మోహన్రెడ్డి తండ్రి శవాన్ని అడ్డంపెట్టుకొని ముఖ్యమంత్రి సీటుకోసం ఎలా ప్రయత్నాలు చేశారో, వారి చిన్నాన్న వివేకానందరెడ్డిని ఎలా హత్యచేయించారో, తల్లిని, చెల్లినీ ఎలా భయటకు గెంటివేశారో ఈ రాష్ట్ర ప్రజలకు తెలుసు అలాంటి నాయకుని కింద పనిచేస్తున్న యస్.వి. మోహన్రెడ్డికి మంచి మాటలు ఏలా వస్తాయనీ, రాష్ట్రంలో జగన్ కొనసాగించిన కుట్రపూరిత వాధానాలనే కర్నూలు నగరంలో మోహన్రెడ్డి, సిద్దార్ధరెడ్డి కుట్రలు చేసి శాంతి భద్రదలకు విఘాతం కలిగించేందుకే ప్రయత్నాలు చేస్తున్నారనీ, అందకే మోహన్రెడ్డికి జిల్లా అధ్యక్షపదవిని ఇచ్చారేమోనని అనుమానం వ్యక్తం చేశారు.ఇక సిద్దార్ధరెడ్డి కేవలం 21 సంవత్సరంలోనే హత్యాకేసులో ముద్దాయి అయ్యాడు అలాంటి వాడు శాంతికాముకుడైన టి.జి.భరత్ను విమర్శించే వాడా? ఈ రోజు నుండి టి.జి. భరత్ అంటే ఏమిటో, తెలుగుదేశంపార్టీ కార్యకర్త అంటే ఏమిటో వారికి తెలిసొచ్చేలా చేస్తామని హెచ్చరించారు.తెలుగుదేశం ప్రభుత్వంలో చట్టం తన పని తాను చేసుకొని వెల్తుంది తప్ప చట్టాని చేతులోకి తీసుకొని అక్రమంగా ఏ ఒక్కరిని అరెస్టులు చేయించదనే విషయాన్ని వై.సి.పి. నాయకులు గుర్తుపెట్టుకోవాలి. మీనాయకుడు జగన్ త్వరలో జైలుకెల్తారు. అలాంటి వారి కింద పనిచేయడానికి మీకు సిగ్గు అనిపించడం లేదా అని సూటిగా ప్రశ్నించారు. నేరం చేసిన వారిని వెనకేసుకొని వస్తూ, హస్పటల్కు వెల్లి పరమార్షించారంటే మీ పార్టీ ఎలాంటి నాయకత్వంలో పనిచేస్తుందో దీన్నిబట్టే తెలుస్తుందనీ అన్నారు. తెలుగుదేశంపార్టీ వారిని భయపెట్టాలనీ చూస్తున్న వై.సి.పి. వారి రౌడీయిజానికి బయపడే వారు టి డిపి లో లేరు. భరతంటే ఏమిటో ఇప్పటి నుండి వై.సి.పి. వారు చూస్తారని హెచ్చరించారు...




## వేసవిలో దొంగల పట్ల అప్రమత్తంగా ఉండాలి - సిఐ రాము

**రుద్రవరం ప్రతినిధి మే 14 (నంది పత్రిక):** ప్రస్తుత వేసవి కాలంలో ఎండల తీవ్రత మరియు విద్యుత్ కోతల కారణంగా ప్రజలు ఇళ్ల బయట, మేడలపై పడుకుంటున్న నేపథ్యంలో, దీనిని అదునుగా చేసుకుని దొంగతనాలు జరిగే అవకాశం ఉందని సిరివెళ్ల సర్కిల్ ఇన్‌స్పెక్టర్ రాము ప్రజలను హెచ్చరించారు. ఈ సందర్భంగా రుద్రవరం ఎస్ఐ జయప్ప మాట్లాడుతూ ప్రజలు తమ ఇళ్లలోని విలువైన ఆభరణాలు, నగదు మరియు ముఖ్యమైన పత్రాలను సురక్షితంగా బ్యాంకు లాకర్లలో భద్రపరుచుకోవాలని సూచించారు. ఇంటి రక్షణ కోసం ప్రతి ఒక్కరూ సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని, కాలనీల్లో ఎవరైనా కొత్త వ్యక్తులు అనుమానాస్పదంగా కనిపిస్తే వెంటనే 'డయల్ 100' కు ఫోన్ చేసి సమాచారం అందించాలని కోరారు. అప్రమత్తంగా ఉండటం ద్వారానే ఆస్తి నష్టాన్ని నివారించవచ్చని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.

## కర్నూలులో అక్రమ అరెస్టులకి నిరసనగా వైస్సార్సీపీ ధర్నా కార్యక్రమం




**కర్నూలు నంది పత్రిక బ్యూరో...** కర్నూలు యువజన విభాగ నాయకుడు బాలుని కర్నూలు 3వ పట్టణ పోలీసు వారు అక్రమంగా అరెస్ట్ చేయడానికి ఇంటికి వెళ్తే అతను పోలీసుల బెదిరింపులకి ఆత్మహత్య ప్రయత్నం చేసుకున్నాడు..మొన్న ఒక యువకుడు తన ఆత్మహత్య సుసైడ్ నోట్ లో ఐటీడీపి కర్నూలు జిల్లా అధ్యక్షుడి పేరు రాస్తే ఇంత వరకు అతని మీద ఎలాంటి చర్యలు లేవు.. అతని మీద కేసు పెట్టలేదు.. కానీ దాని మీద ఒక పోస్ట్ పెట్టడానికి సన నరసింహ అనే వైస్సార్సీపీ కార్యకర్తని తెల్లవారుజామున అరెస్ట్ చేసి తీసుకెళ్లారు .ఎలాంటి కంప్లైంట్ లేకుండా తప్పుడు కేసులు పెడుతూ, పోలీసులని అడ్డు పెట్టుకొని టీడీపీ ప్రభుత్వం వైస్సార్సీపీ శ్రేణులని అనగాతొక్కాలని చూస్తున్న టీడీపీ రెడ్ బుక్ కి వ్యతిరేకంగా కర్నూలు లో వైస్సార్సీపీ ధర్నా కార్యక్రమం నిర్వహించింది.కార్యక్రమంలో వైస్సార్సీపీ రాష్ట్ర యువజన విభాగ అధ్యక్షులు జక్కంపూడి రాజా గారు, జిల్లా అధ్యక్షులు ఎస్వీ మోహన్ రెడ్డి , రాష్ట్ర యువజన విభాగ వర్కింగ్ ప్రెసిడెంట్ బైరెడ్డి సిద్దార్థ్ రెడ్డి , కర్నూలు మాజీ శాసన సభ్యులు హఫీజ్ ఖాన్ , కోడుమూరు నియోజకవర్గ సమన్వయ కర్త కోట్ల హర్షవర్ధన్ రెడ్డి , కోడుమూరు నియోజకవర్గం ఇంచార్జి డా. ఆదిమూలపు సతీష్ , కర్నూలు అబ్సర్వర్ చల్లా విగ్నేశ్వర్ రెడ్డి , కర్నూలు నగర అధ్యక్షుడు అహ్మద్ అలీ ఖాన్ , రాష్ట్ర యువజన విభాగ ఉపాధ్యక్షులు కాటసాని ఓబుల్ రెడ్డి , బుట్టా ప్రతూల్ , పార్టీ రాష్ట్ర నాయకులు , అనుబంధ విభాగ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని కూటమి ప్రభుత్వానికి వైస్సార్సీపీ నాయకులని ఎంత తొక్కాలని చూస్తే అంత బలంగా తయారవుతారని హెచ్చరిక జారీ చేశారు



## రాఘవేంద్రస్వామిని దర్శించుకున్న వైఎస్సార్ సీపీ నేత వై. సీతారామిరెడ్డి



**మంత్రాలయం , మే 14,-** ఆధ్యాత్మిక క్షేత్రమైన మంత్రాలయం శ్రీ రాఘవేంద్ర స్వామి దర్శనార్థం పెద్దాయన టీటీడీ పాలకమండలి మాజీ సభ్యులు /వైఎస్సార్సీపీ రాష్ట్ర కార్య నిర్వాహక కమిటీ సభ్యులు /పత్తికొండ అసెంబ్లీ పరిశీలకులు వై. సీతారామిరెడ్డి గురువారం వచ్చారు. ముందుగా గ్రామ దేవత మంచాలమ్మను దర్శించుకొని పూజలు చేసి మంగళహారతి ఇచ్చారు. అనంతరం రాఘవేంద్రస్వామి మూలబృందావనంకు ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్న వీరితో పాటు రిటైర్డ్ తహసీల్దార్ వర్మ సార్, శ్రీ మఠం అసిస్టెంట్ మేనేజర్ ఐపీ నరసింహ మూర్తి స్వామి మాజీ సర్పంచ్ తెల్లబండ్ల భీమయ్య జనార్దన్ రెడ్డి , బసి రెడ్డి, వీరేష్, రామాంజనేయులు, రామయ్య తదితరులు ఉన్నారు.

## ఎస్సీ కమిషన్ చైర్మన్ ను మర్యాద పూర్వకంగా కలిసిన ఎంపీ నాగరాజు

**కర్నూలు నంది పత్రిక బ్యూరో...** రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ కే.ఎస్ జవహర్ ను ఎంపీ బస్తిపాటి నాగరాజు మర్యాద పూర్వకంగా కలిశారు... నగరంలోని స్థానిక ప్రభుత్వ అతిథి గృహంలో ఆయనను కలిసి పూలమొక్కను అందజేశారు..ఈ సందర్భంగా రాష్ట్రంలో ఉన్న మదాసి కురువ మదారి కురువలను ఎస్సీ జాబితాలో చేర్చాలని ఎంపీ ,ఎస్సీ చైర్మన్ కు వినతి పత్రం అందజేశారు.. దీని పై చైర్మన్ సానుకూలంగా స్పందించినట్లు ఎంపీ నాగరాజు తెలిపారు...



## సమస్యల పరిష్కారానికి గ్రామ సభ

### - డిప్యూటీ తాహాసిల్దార్ అరుణ



**కొత్తపల్లి - నంది పత్రిక** : సమస్య పరిష్కారానికి గ్రామసభ నిర్వహించామని మండల డిప్యూటీ తాహాసిల్దార్ అరుణ అన్నారు గురువారం మండలంలోని శివపురం గ్రామంలో గ్రామ సచివాలయం లో రైతులతో గ్రామసభ నిర్వహించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి గురువారం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు నెలకు నాలుగు వారాలు చొప్పున అదే గ్రామంలో సమస్యలతో కూడిన అర్జీలు వస్తే అక్కడికి అక్కడే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ చేయడంతో శివపురం గ్రామంలో గత వారం వచ్చిన అర్జీలను పరిశీలించి వాటికి పరిష్కారం మార్గం చూడాలని గ్రామసభలు ఏర్పాటు చేశామన్నారు ఈ కార్యక్రమంలో రీ సర్వే డిప్యూటీ తాసిల్దార్ పెద్దన్న, గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## వేసవిలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### ఎస్సై మధుసూదన్.




**శిరివెళ్ల :-(నంది పత్రిక)** సిరివెళ్ల మండల పరిధిలోని ఆయా గ్రామాలలో ఉన్నటువంటి ప్రజలు వేసవిలో అప్రమత్తంగా ఉండాలని సిరివెళ్ల ఎస్సై మధుసూదన్ పిలుపునిచ్చారు. వేసవికాలంలో ఉక్కపోత అధిక వేడి కారణంగా ఆరుబయట ఇంటి ముందు నిద్రించడం వివాహాలు ఉత్సవాల కారణంగా బంధువుల ఇళ్లకు వెళ్లడం, వంటి కారణాల వల్ల అపరిచితులు దొంగల వల్ల చోరీ సంఘటనలు జరిగే అవకాశం ఉన్నందున మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్ఐ పిలుపునిచ్చారు. నివాసాలలో ఉన్న విలువైన వస్తువులు ఆభరణాలు డాక్యుమెంట్లను అపహరించే పరిస్థితులు ఉన్నందున ముందు జాగ్రత్త చర్యలో భాగంగా తగిన జాగ్రత్తలు వహించాలన్నారు. ప్రజలు విలువైన వస్తువులను ఆభరణాలను ప్రభుత్వ గుర్తింపు పొందిన బ్యాంకు లాకర్ నందు ఉంచుకోవాలని తెలియజేశారు. గుర్తుతెలియని వ్యక్తులు కొత్త వ్యక్తులు ఎవరైనా అనుమానాస్పదంగా కనిపించినట్లయితే డయల్ 100 కి లేదా స్థానిక పోలీస్ స్టేషన్కు సమాచారం అందించాలని ఎస్సై మధుసూదన సూచించారు. ఆయా గ్రామాలలోని ప్రధాన కుడళ్ళ ముఖ్య కేంద్రాల వద్ద మరియు ప్రతి ఒక్కరు ఇంటికి సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవలని తెలియజేశారు.

## పీఎం సూర్య ఘర్ పథకం కింద ఎస్సీ/ఎస్టీ లబ్ధిదారుల గృహాల మీద సోలార్ ఇన్‌స్టాలేషన్లను త్వరితగతిన పూర్తి చేయాలి

### జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి




**కర్నూలు నంది పత్రిక బ్యూరో....**పీఎం సూర్య ఘర్ పథకం కింద ఎస్సీ/ఎస్టీ లబ్ధిదారుల గృహాల మీద సోలార్ ఇన్‌స్టాలేషన్లను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి విద్యుత్ శాఖ అధికారులను, కాంట్రాక్టర్లను ఆదేశించారు.గురువారం పిఎం కుసుమ్, పిఎం సూర్య ఘర్ పథకాల అమలుపై విద్యుత్ శాఖాధికారులతో, కాంట్రాక్టర్లతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న పీఎం కుసుమ్ పనులను ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ విద్యుత్ శాఖ అధికారులను, కాంట్రాక్టర్లను ఆదేశించారు.. పీఎం సూర్య ఘర్ పథకం కింద రిజిస్టర్ చేసుకున్న వారికి సోలార్ ఇన్‌స్టాల్ అయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు.. నిర్ణీత గడువులోగా పనులను పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. పనుల్లో నిర్లక్ష్యం వహిస్తే వెండర్లను బ్లాక్ లిస్ట్‌లో పెట్టాలని సూచించారు. పిఎం సూర్య ఘర్ క్యాపెక్స్ మోడల్‌లో వినియోగదారులు నేరుగా పెట్టుబడి పెట్టే విధానంపై కూడా పురోగతి సాధించాలని కలెక్టర్ అధికారులకు దిశానిర్దేశం చేశారు.సమావేశంలో ఏపీఎస్పీడిసిఎల్ ఎస్ఈ ప్రదీప్ కుమార్, విద్యుత్ శాఖ ఈఈలు, సోలార్ వెండర్లు పాల్గొన్నారు..

## ఆదాయం పెంపునకు ప్రత్యేక దృష్టి

### నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు



**కర్నూలు నంది పత్రిక బ్యూరో....** నగరపాలక సంస్థ ఆదాయం పెంపునకు ప్రత్యేక దృష్టి సారించాలని నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు రెవెన్యూ విభాగ అధికారులను ఆదేశించారు. గురువారం నగరపాలక కార్యాలయంలో రెవెన్యూ విభాగ సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. 25 ఏళ్ల లీజు కాలం పూర్తి చేసుకున్న 138 షాపులకు వేలంపాట నిర్వహించాలని, జోహరాపురం రోడ్డులో ఉన్న స్టేడియం, షటిల్ కోర్టులకు సైతం వేలంపాట నిర్వహణకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మొండి బకాయిదారుల తాగునీటి కొళాయి కనెక్షన్లు వెంటనే కట్ చేయాలని, వీఎల్టీ వసూళ్లపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు. ఈ ఏడాది రూ.97 కోట్ల వసూళ్ల లక్ష్యంతో పనిచేయాలని ఆదేశించారు. 2192 మీటర్ బాక్స్‌ల బకాయిల వసూళ్లపై ఇప్పటి నుంచే శ్రద్ధ పెట్టాలని, అమినిటీస్ కార్యదర్శులతో సమన్వయం చేసుకోవాలని సూచించారు. అదేవిధంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ కార్యాలయాలు, భవనాలు, క్వార్టర్స్‌లకు సంబంధించిన బకాయిలు చెల్లించేలా నోటీసులు జారీ చేయాలని పేర్కొన్నారు.కార్యక్రమంలో అదనపు కమిషనర్ ఆర్‌జీవీ కృష్ణ, డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి, ఆర్వోలు జునైద్, స్వర్ణలత, వాజిద్, ఆర్ఐలు తదితరులు పాల్గొన్నారు.



## వ్యవసాయ, ఉద్యాన రంగాల్లో లక్ష్యాలను అధిగమించాలి

**రైతులకు ప్రభుత్వ పథకాలు పూర్తిస్థాయిలో అందేలా చర్యలు తీసుకోవాలి**

**డ్రిప్ ఇరిగేషన్ విస్తరణతో పాటు ఉద్యాన సాగు, పండ్ల పంటలను ప్రోత్సహించాలి**

**జిల్లా కలెక్టర్ డాక్టర్. ఏ. సిరి**

**కర్నూలు నంది పత్రిక బ్యూరో....**వ్యవసాయ, ఉద్యాన రంగాల్లో ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను అధికమించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి పేర్కొన్నారు.గురువారం కలెక్టరేట్ లో వ్యవసాయ, ఉద్యాన, ఏపీఎంఐపీ శాఖ అధికారులతో సంబధిత అంశాలపై జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూడ ఏపీ ఎఫ్ఆర్‌లో రైతుల నమోదును మరింత పెంచాలని సూచించారు. రైతులు పూర్తి స్థాయిలో నమోదు చేసుకుంటే ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి పథకాలు పారదర్శకంగా మరియు సులభంగా అందుతాయని తెలిపారు. అలాగే ఏపీఎంఎస్ రైతు ఐడీల నమోదు పై ప్రత్యేక దృష్టి పెట్టాలని పేర్కొన్నారు. రైతులు ఏపీఎంఎస్ ఐడి క్రియేట్ చేసుకోవడం ద్వారా ప్రభుత్వ నుంచి అందించే వివిధ పథకాలు, సబ్సిడీలు, సేవలు సులభంగా పొందగలరని తెలిపారు. జిల్లాలో ఇంకా పెండింగ్‌లో ఉన్న రైతులందరికీ త్వరితగతిన ఐడీలు నమోదు చేసుకునే విధంగా ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఏపీఎంఐపీ పథకము అమలు పై సమీక్ష నిర్వహిస్తూడ ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో జిల్లాకు 6,400 హెక్టార్ల లక్ష్యం ఉన్నప్పటికీ, దానిని అధిగమించి కనీసం 10 వేల హెక్టార్ల వరకు డ్రిప్ ఇరిగేషన్ విస్తరించేలా కృషి చేయాలని సూచించారు. సూక్ష్మ సాగునీటి విధానాల ద్వారా నీటి వినియోగ సామర్థ్యం పెరగడంతో పాటు రైతులకు దిగుబడులు కూడా మెరుగుపడతాయని తెలిపారు. జిల్లాలో ఉద్యాన సాగును మరింత ప్రోత్సహించాలని కలెక్టర్ సూచించారు. రైతులు ఒకే పంటపై ఆధారపడకుండా రెండు లేదా మూడు రకాల పంటలను సాగు చేసేలా అవగాహన కల్పించాలని తెలిపారు. ముఖ్యంగా పండ్ల తోటల సాగును పెంచేందుకు ఉద్యాన శాఖ అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎం ఐ డి హెచ్ పథకం కింద




కలెక్షన్ సెంటర్లు, కోల్డ్ స్టోరేజ్ యూనిట్లు, రిటైల్ మార్కెట్ల ఏర్పాటుపై దృష్టి సారించాలని తెలిపారు. రైతులు పండించిన ఉత్పత్తులకు నిల్వ, మార్కెటింగ్ సౌకర్యాలు మెరుగుపడితే వారికి మంచి ధరలు లభించే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. వ్యవసాయ, ఉద్యాన రంగాల అభివృద్ధికి అధికారులు క్షేత్ర స్థాయిలో సమర్థవంతంగా పనిచేస్తూ రైతులకు అందుబాటులో ఉండాలని సూచించారు.ఈ సమావేశానికి జెడి అగ్రికల్చర్ వరలక్ష్మి , ఏడి హార్టికల్చర్ రాజా కృష్ణారెడ్డి , ఏపీఎంఐపీ ప్రాజెక్ట్ డైరెక్టర్ సుధాకర్ , సిపిఓ భారతి పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య పనుల్లో అలసత్వం సహించను





**నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు**

**నిర్లక్ష్యంగా వ్యవహరించిన శానిటేషన్ కార్యదర్శులకు షోకాజ్ నోటీసులు**

**విధులకు ఆలస్యంగా వచ్చిన 9 మంది సిబ్బంది వేతనాలు కోత**

**వ్యాపారస్తులు బిన్ పెట్టుకోకపోతే జరిమానా**

**కర్నూలు నంది పత్రిక బ్యూరో....** నగరంలో చేపట్టే పారిశుద్ధ్య పనుల్లో అలసత్వాన్ని ఏమాత్రం సహించబోమని నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు స్పష్టం చేశారు. గురువారం నగరంలోని 2వ శానిటేషన్ డివిజన్ నందు కమిషనర్ మస్టర్ తనిఖీ చేశారు. 4, 5వ వార్డుల్లో విస్తృతంగా పారిశుద్ధ్య పనులను తనిఖీ చేశారు. పారిశుద్ధ్య పనుల్లో అలసత్వం ప్రదర్శిస్తున్న సిబ్బందిపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. విధుల నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన శానిటేషన్ కార్యదర్శులకు షోకాజ్ నోటీసులు జారీ చేయాలని ఆదేశించారు. విధులకు ఆలస్యంగా హాజరైన 9 మంది సిబ్బంది వేతనాలు కోత విధించాలని శానిటేషన్ ఇంస్పెక్టర్‌నీ ఆదేశించారు. పారిశుద్ధ్య పనుల నిర్వహణలో ఎలాంటి ఒత్తిడులు వచ్చినా పట్టించుకోవద్దని, ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే ప్రధాన లక్ష్యంగా పని చేయాలని సూచించారు. ప్రతి పనిని పిన్ టు పిన్ పాయింట్‌గా ప్రణాళికాబద్ధంగా అమలు చేయాలని స్పష్టం చేశారు. విధులు ముగిసే సమయంతో పాటు మధ్యాహ్న సమయంలో కూడా స్వయంగా తనిఖీలు నిర్వహిస్తానని హెచ్చరించారు. మస్టర్ వేసి ఇంటికే వెళ్లిపోతే ఇంటికే పరిమితం కావాల్సి వస్తుందని కఠినంగా హెచ్చరించారు. సిబ్బందికి అధికారుల ఆదేశాలు స్పష్టంగా తెలియజేయడం బాధ్యత కాదా? నాకే కాకమ్మ కథలు చెబుతారా? అంటూ ప్రశ్నల వర్షం కురిపించారు. రాంబొట్ల గుడి వద్ద తుంగభద్ర తీరాన శుభ్రత పనులు చేపట్టాలని ఆదేశించారు. మంగళిగేరి నందు నూతనంగా నిర్మించిన సాముహిక మరుగుదొడ్లు శుభ్రం చేసి, ప్రజలకు అందుబాటులోకి తీసుకోరావాలని ఆదేశించారు.అనంతరం కింగ్ మార్కెట్ ప్రాంతాన్ని పరిశీలించిన కమిషనర్, వ్యాపారస్తులకు స్వచ్ఛత మరియు రహదారి ఆక్రమణలపై తొలగించి, పలు సూచనలు చేశారు. ప్రతి వ్యాపారి తమ దుకాణం వద్ద తప్పనిసరిగా డస్ట్‌బిన్ ఏర్పాటు చేసుకోవాలని, లేనిపక్షంలో జరిమానా విధిస్తామని స్పష్టం చేశారు. రహదారులపై ఆక్రమణలు లేకుండా, పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. అదేవిధంగా కొండారెడ్డి బురుజు వద్ద ఉన్న అన్న క్యాంటీన్‌ను పరిశీలించారు. వెంకటరమణ కాలనీలో మున్సిపల్ స్థలంలో, పాత పంప్‌హౌస్‌లో ఈ-ఆటోల పార్కింగ్ ప్రదేశాన్ని పరిశీలించారు.కార్యక్రమంలో ప్రజారోగ్య అధికారి డాక్టర్ ఎం.రఘు, ఎస్ఈ రమణమూర్తి, డిఈ పవన్ కుమార్ రెడ్డి, శానిటేషన్ ఇంస్పెక్టర్లు రాజు, లోకేష్, జిలానీ,పాల్గొన్నారు.



## ప్రజల చెంతకు న్యాయ సేవలు



**మంజూరైన 96 కొత్త కోర్టులు త్వరగా పనిచేసేలా చూడండి**

**జీపీ, ఏజీపీ ల ఖాళీల భర్తీ**

**న్యాయ శాఖ సమీక్షలో మంత్రి ఎన్ఎండి ఫరూక్**

**న్యాయ శాఖ అధికారులకు మంత్రి ఆదేశం**

**అమరావతి .మే14. నంది పత్రిక**:న్యాయవ్యవస్థ సేవలను మరింత సునాయసంగా ప్రజలు పొందేందుకు అవసరమైన చర్యలు తీసుకోవడంలో భాగంగా చట్టాలపై, వాటిని వినియోగించడంపై ప్రజలలో చైతన్యం, అవగాహన కల్పించాల్సిన అవసరం, ఆవశ్యకత ఎంతైనా ఉందని న్యాయ, మైనారిటీ శాఖల మంత్రి ఎన్ఎండి ఫరూక్ పేర్కొన్నారు. గురువారం అమరావతి వెలగపూడి సచివాలయంలోని న్యాయ, మైనారిటీ మంత్రిత్వ శాఖ పేషీలో న్యాయ శాఖ కార్యదర్శి ప్రతిభా దేవి, అధికారులతో మంత్రి ఫరూక్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి ఫరూక్ మాట్లాడుతూ న్యాయ సేవలను క్షేత్రస్థాయికి చేర్చేందుకు అవసరమైన కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని మంత్రి ఆదేశించారు. శిక్షణ కార్యక్రమాలు,సదస్సులను విస్తృతంగా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అవసరం ఉన్న అర్హులందరికీ లీగల్ ఎయిడ్ సమకూర్చడానికి కృషి చేయాలని అన్నారు. సత్వర న్యాయం, పెండింగ్ కేసుల తగ్గింపు కోసం రాష్ట్రవ్యాప్తంగా 2026-27 లో 96 క్రొత్త మరియు అదనపు కోర్టుల ఏర్పాటు ను కూటమి ప్రభుత్వం చేపట్టిందన్నారు. ఇప్పటికే కొత్త కోర్టుల ప్రారంభోత్సవాలు జరిగాయని, వాటిని త్వరగా వినియోగంలోకి తీసుకురావడానికి అవసరమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

**జీపీ, ఏజీపీ ల ఖాళీలను భర్తీ చేయండి**

రాష్ట్రవ్యాప్తంగా వివిధ న్యాయ స్థానాల్లో ఖాళీగా ఉన్న జీపీ, ఏజీపీ ల పోస్టులను వీలైనంత త్వరగా భర్తీ చేయాలని న్యాయశాఖ కార్యదర్శి, ముఖ్య అధికారులకు మంత్రి ఫరూక్ సూచించారు. జీపి, ఏజీపీల పని తీరును ప్రతి మూడు నెలలకు ఒక్కసారి సమీక్షించి ప్రభుత్వ ఇంట్రెస్ట్ ను కాపాడేలా, జాప్యం లేకుండా సత్వరంగా న్యాయం జరిగేందుకు కృషి చేసేలా చూడాలని అన్నారు. ఏపీ స్టేట్ పబ్లిక్ లిటిగేషన్ పాలసీని రూపొందించేందుకు జిఓఎం సమావేశాలు సకాలంలో నిర్వహించి జి ఓ ఎం సూచనల మేరకు త్వరగా రూపొందించాలని ఆదేశించారు.జ్యుడిషియల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ పథకం క్రింద ఎక్కువగా కేంద్ర నిధులు రాబట్టడానికి అన్ని చర్యలు చేపట్టి, కార్యాచరణ బద్దంగా ముందుకు సాగాలని మంత్రి ఫరూక్ ఆదేశించారు.



## మొక్కజొన్న రైతులకు ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక అధికారుల నియామకం:జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్




**కేసముద్రం, మే 14(నంది పత్రిక):** మొక్కజొన్న రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా జిల్లా యంత్రాంగం పకడ్బందీ చర్యలు తీసుకొని ముందుకు సాగుతుందని, జిల్లాలోని 25 కేంద్రాలకు 25 మంది ప్రత్యేక అధికారులను నియమించి, కొనుగోలు చేసిన మొక్కజొన్నలను వెంట వెంటనే రైస్ మిల్లులకు గోదాములకు తరలించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు. గురువారం మధ్యాహ్నం జిల్లా కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో మార్క్ ఫెడ్, వ్యవసాయ, సహకార, పౌర సరఫరాలు, పోలీస్, 25 మంది ప్రత్యేక అధికారులు, లారీ కాంట్రాక్టర్స్, అన్ని విభాగాల సంబంధిత అధికారులతో కలిసి కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో ఏర్పాటు చేసిన 25 మక్కల కొనుగోలు కేంద్రాలను 25 మంది జిల్లాస్థాయి సీనియర్ అధికారులు, ఎంపీడీవోలు తదితర విభాగాలకు చెందిన ఉన్నతాధికారులను నియమించి క్షేత్రస్థాయిలో వెంట వెంటనే చర్యలు తీసుకొని కొనుగోలు చేసిన మక్కలను సంబంధిత గుర్తించిన మిల్లులు, గోడౌన్స్ లకు తరలించాలని, లారీ కాంట్రాక్టర్స్ తోపాటు ఇతర సదుపాయాలు ట్రాక్టర్స్, డీసీఎం తదితర వాహనాల ద్వారా నిరంతరం షిఫ్టులవారీగా పనిచేయాలని అధికారులకు సూచించారు. ఇప్పటికే జిల్లాలో 59.202 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని తరలించినట్లు తెలిపారు. పోలీస్, రవాణా శాఖ అధికారుల సమన్వయంతో గోదాములలో ఖాళీ ప్రదేశాలను గుర్తించి, స్వాధీన పరచుకొని మక్కలను వెంటవెంటనే షిఫ్ట్ చేయడం జరుగుతుందన్నారు. గురువారం కలెక్టర్ జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్ తో స్వయంగా క్షేత్రస్థాయిలో పర్యటన చేసినట్లు ప్రత్యేక అధికారులు కూడా ప్రతినిత్యం క్షేత్రస్థాయిలో ఉంటూ సమీక్షించుకొని ఎలాంటి ఆటంకాలు రాకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వరి ధాన్యం, మక్క జొన్న కొనుగోళ్ల నిర్వహణపై ఎవరైనా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సమావేశంలో డిఆర్డిఓ ప్రాజెక్ట్ అధికారి మధుసూదన రాజు, జెడ్పి సీఈవో పురుషోత్తం, ఆర్డీవో కృష్ణవేణి, అన్ని విభాగాల ప్రత్యేక అధికారులు జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## విలేకరులకు రెండు పడకల ఇళ్లు మంజూరు చేయాలి.

### ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఎంపీ వేం నరేందర్ రెడ్డికి వినతి పత్రం అందజేత.



**కేసముద్రం, మే 14(నంది పత్రిక):** కేసముద్రం మండల విలేకరులు గురువారం ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో రాజ్యసభ సభ్యులు వేం నరేందర్ రెడ్డిని కలిసి రెండు పడకల ఇళ్ల కోసం వినతి పత్రం అందజేశారు. అర్పణపల్లి గ్రామ పర్యటనకు వచ్చిన ఎంపీ నరేందర్ రెడ్డిని కలిసిన ప్రెస్ క్లబ్ సభ్యులు సమాజంలో జరిగే మంచి చెడులను ప్రజలకు చేరవేస్తూ అనునిత్యం పని చేస్తున్న విలేకరులకు ప్రభుత్వం అమలు చేస్తున్న రెండు పడకల ఇళ్ల పథకంలో అవకాశం కల్పించాలని, విలేకరుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని ఇళ్లు మంజూరు చేయించాలని కోరారు.సానుకూలంగా స్పందించిన ఎంపీ వేం నరేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజాస్వామ్యానికి నాలుగో స్తంభంగా ఉన్న విలేకరుల సేవలు వెలకట్టలేనివి. విలేకరుల సమస్య తన దృష్టికి వచ్చిందనీ, విలేకరులకు రెండు పడకల ఇళ్లు మంజూరు చేయించేందుకు తన వంతు కృషి చేస్తాననీ హామీ ఇచ్చారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లి అర్హులైన ప్రతి విలేకరికి ఇల్లు వచ్చేలా చూస్తానని హామీ ఇచ్చారు. ఎంపీ స్పందనపై విలేకరులు హర్షం వ్యక్తం చేసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షులు సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి గంధసిరి యాకన్న, విలేకరులు చాగంటి శ్రీనివాస్, విక్రమ్, మహేందర్, ఉమేష్, జన్ను శ్రీనివాస్, సతీష్ తదితర విలేకరులు పాల్గొన్నారు.

## మహా వైభోగం ప్రదోషకాల నందీశ్వరాభిషేకం



**మహానంది, మే 14 (నంది పత్రిక):–** మహానంది పుణ్యక్షేత్రంలో గర్భాలయం ఎదురుగా కొలువైన నందీశ్వరునికి ప్రదోషకాల నందీశ్వర అభిషేకం మహా వైభవంగా నిర్వహించారు. ఈవో శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో వేదపండితులు,అర్చకులు ముందుగా నందీశ్వరునికి గణపతి పూజ, పుణ్యాహవాచనం , పంచామృత పూజలు అనంతరం పీఠార్చన, అథాంగ పూజ, ఉపదేవతారాధన,వివిధ రకాల సుగంధ ద్రవ్యాలతో విశేష ద్రవ్యభిషేకం,అలంకార,హారతి పూజలు నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం అధికారులు,సిబ్బంది అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.




## గ్రంధాలయ నూతన భవనం ప్రారంభించిన . ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ

### గ్రంథాలయ చైర్మన్ నాగేంద్ర

**చాగలమర్రి మే 14 నంది పత్రిక** మండల కేంద్రమైన చాగలమర్రిలోని తెలుగు గంగా కాలనీ ప్రాంగణంలో నూతనంగా నిర్మించబడిన శాఖ గ్రంధాలయ భవనాన్ని గురువారం ఆళ్లగడ్డ శాసనసభ్యులు భూమా అఖిలప్రియ, గ్రంథాలయ చైర్మన్ నాగేంద్ర ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 22 లక్షల 50వేల రూపాయలతో గ్రంథాలయాన్ని నిర్మించడం జరిగిందన్నారు. పట్టణ ప్రాంత, గ్రామీణ ప్రాంత ప్రజల సౌకర్యార్థమై 9 వేల పుస్తకాలను అందుబాటులో ఉన్నాయన్నారు. 15 కోట్ల రూపాయలు పన్నుల రూపంలో రావాల్సి ఉందని , వారు తెలిపారు. జీతాలు ఇవ్వలేని పరిస్థితులలో రాష్ట్ర ముఖ్యమంత్రి, మంత్రివర్యులు నరాలు లోకేష్ ల సహకారంతో నేడు సిబ్బందికి జీతాలు ఇవ్వగలిగామని చైర్మన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు అన్సర్ భాష, నరసింహారెడ్డి, హుస్సేన్ రెడ్డి, హుస్సేన్ వలి, షరీఫ్, చల్ల నాగరాజు యాదవ్, జెట్టి నాగరాజు, నరసింహుడు, నరసింహారెడ్డి, రామ నరసింహారెడ్డి, రామతీర్థం పాల్గొన్నారు.



## రైతులకు ఇబ్బందులు కలగకుండా పారదర్శకంగా, వేగవంతంగా రీ-సర్వే పూర్తి చేయాలి





### జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి

**భీమవరం బ్యూరో మే 14 నంది పత్రిక** రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా పారదర్శకంగా, వేగవంతంగా రీ-సర్వే ప్రక్రియను పూర్తి చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి అధికారులను ఆదేశించారు. గురువారం యలమంచిలి మండలంలోని ఇలపకుర్రు గ్రామాన్ని సందర్శించిన జాయింట్ కలెక్టర్ గ్రామంలో కొనసాగుతున్న రీ-సర్వే పనుల పురోగతిని పరిశీలించారు. భూముల సర్వే, సరిహద్దుల నిర్ధారణ, భూ వివరాల నమోదుపై అధికారులతో సమీక్ష నిర్వహించి అవసరమైన సూచనలు చేశారు.అనంతరం ఏనుగువానిలంక గ్రామంలో నిర్వహిస్తున్న గ్రౌండ్ ట్రూతింగ్ ప్రక్రియను ప్రత్యక్షంగా పరిశీలించారు. రైతు భూమి సరిహద్దులను గుర్తించి, స్వయంగా రైతు ఈ-కేవైసీ ప్రక్రియను పూర్తి చేశారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా, ప్రతి దశలో పారదర్శకత పాటిస్తూ రీ-సర్వే పనులను వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు.ఈ సందర్భంగా పశ్చిమ గోదావరి జిల్లా మరియు కోనసీమ జిల్లా మధ్య ఉన్న సరిహద్దు ప్రాంతాన్ని పరిశీలించి తగిన సూచనలు చేశారు. అలాగే ఇలపకుర్రు గ్రామ పరిధిలోని పెరుగులంక భూములను పరిశీలించి, ఆ భూములకు సంబంధించి తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు మార్గనిర్దేశం చేశారు. అనంతరం లక్ష్మీపాలెం గ్రామంలోని పంట పొలాలను సందర్శించి ధాన్యం రాశులను పరిశీలించారు. ఇంకా ధాన్యం పట్టుబడి జరగకపోవడానికి గల కారణాలను రైతులను అడిగి తెలుసుకున్నారు. రైతులకు ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు.లక్ష్మీపాలెంలో పుష్కర్ ఘాట్ నిర్మాణానికి ప్రతిపాదించిన ప్రదేశాన్ని పరిశీలించి, సంబంధిత నిర్మాణ ప్రతిపాదనలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం యలమంచిలిలోని మారుతి సోమేశ్వర రైస్ మిల్లును తనిఖీ చేసి, ధాన్యం బస్తాలతో వచ్చిన ట్రాక్టర్లలో లోడ్లు దిగుమతి కాకపోవడానికి గల కారణాలను నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. జాయింట్ కలెక్టర్ వెంట రెవెన్యూ డివిజనల్ అధికారి దాసిరాజు, జిల్లా భూ సర్వే అధికారి కె.జాషువా, తహసీల్దార్ జి.ఎన్.వి. పవన్ కుమార్, ఆర్.ఎస్.డి.టి పి.డేవిడ్సన్, సర్వేయర్లు, గ్రామ రెవెన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు....

## కర్నూల్ లో ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ ను మర్యాదపూర్వకంగా కలిసిన నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ పాలక వీటి విజయకుమార్



**కర్నూలు నంది పత్రిక బ్యూరో...** రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ కేఎస్ జవహర్ జిల్లా పర్యటనలలో భాగంగా గురువారం స్టేట్ గెస్ట్ హౌస్ లో నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ పాలకవీటి విజయకుమార్ గారు మర్యాదపకంగా కలిశారు .ఈ కార్యక్రమంలో మాధవ నాయుడు, భాస్కర్ నాయుడు, ధరూర్ జేమ్స్ పాల్గొన్నారు.

## శివదేవుని చిక్కాల గ్రామంలో ఇళ్ల స్థలాల లేఅవుట్ పరిశీలించిన జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి



**భీమవరం బ్యూరో చీఫ్ మే 14నంది పత్రిక** జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి గురువారం పాలకొల్లు మండలం శివదేవుని చిక్కాల గ్రామంలో ఆకస్మికంగా పర్యటించి పేదలకు కేటాయించిన ఇళ్ల స్థలాల లేఅవుట్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామంలో పేదలకు కేటాయించిన 43.52 ఎకరాల భూమికి సంబంధించిన లేఅవుట్ మ్యాప్‌ను పరిశీలించి, ఇళ్ల స్థలాల కేటాయింపు, గృహ నిర్మాణాల పురోగతిపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. శివదేవుని చిక్కాల గ్రామంలో ఏర్పాటు చేసిన లేఅవుట్‌లో 18 గ్రామాలకు చెందిన లబ్ధిదారుల కోసం 1,976 ఇళ్ల ప్లాట్లు సిద్ధం చేయగా, అందులో 1801 మంది లబ్ధిదారులకు ఇప్పటికే ఇళ్ల స్థలాల పట్టాలు అందజేసినట్లు అధికారులు వివరించారు. లబ్ధిదారులకు స్థలాలు కేటాయించినప్పటికీ ఇంకా అనేక చోట్ల గృహ నిర్మాణాలు ప్రారంభం కాకపోవడంపై జాయింట్ కలెక్టర్ సంబంధిత అధికారులను ప్రశ్నించారు. లబ్ధిదారులు ఆర్థిక ఇబ్బందుల కారణంగా గృహ నిర్మాణాలు చేపట్టలేకపోతే, అటువంటి వారికి బ్యాంకుల ద్వారా రుణాలు మంజూరు చేసేందుకు ప్రభుత్వం సహకరిస్తుందని తెలిపారు. ఇళ్ల స్థలాల పట్టాలు పొందిన లబ్ధిదారులు వెంటనే గృహ నిర్మాణాలు ప్రారంభించుకోవాలని జాయింట్ కలెక్టర్ సూచించారు. ఇంకా గృహాలు నిర్మించని లబ్ధిదారుల వివరాలను సేకరించి నివేదిక సమర్పించాలని గృహ నిర్మాణ శాఖ అధికారులను ఆదేశించారు. అలాగే ఇంకా మంజూరు చేయవలసిన ఇళ్ల స్థలాలను అర్హులైన లబ్ధిదారులకు త్వరితగతిన కేటాయించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ పర్యటనలో ఆర్డీవో దాసిరాజు, హౌసింగ్ ఈఈ రమణారావు, తహసిల్దార్ వై.కృష్ణ కిషోర్, పాల్గొన్నారు.



## నంద్యాల ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో అన్న ప్రసాద వితరణ




**నంద్యాల ప్రతినిధి. మే 14 . (నంది పత్రిక ):**నంద్యాల పట్టణంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో గురువారం అన్నప్రసాద వితరణ చేసినట్లు లయన్ పెసల శ్రీకాంత్ లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ ఫౌండేషన్ సమన్వయకర్త తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 9 సంవత్సరాలుగా నంద్యాల ప్రభుత్వా సర్వజన ఆసుపత్రిలో వచ్చు పేషెంట్ల సహాయకులకు అన్న ప్రసాద వితరణ ప్రతిరోజు మధ్యాహ్నం 12 గంటలకు మరియు సాయంకాలం ఏడు గంటలకు చేస్తున్నట్లు తెలిపారు. గురువారం ఇమ్మడి సావిత్రి, లయన్ ఇమ్మడి రామకృష్ణ వివాహ వార్షికోత్సవ సందర్భంగా కుమారుడు మోక్షజ్ఞ , కూతురు యజ్ఞప్రియ కుటుంబ సభ్యుల సహకారంతో అన్న ప్రసాద వితరణ నిర్వహించామన్నారు. నంద్యాల జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో దూరప్రాంతాల నుంచి వైద్యం కొరకు ఎంతోమంది వస్తుంటారని వారికి ప్రత్యనిత్యం అన్న ప్రసాదం దాతల సహకారంతో నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో లయన్ చంద్రమోహన్, ఇమ్మడి రామకృష్ణుడు , లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ ఎస్ నాగరాజు, ట్రెజరర్ జనార్ధన్, లయన్ శేఖర్ పాల్గొన్నారు.

## మన దేశ రాజధానిని టార్గెట్ చేసే మిస్సైల్ ను పరీక్షించిన పాక్

పాకిస్థాన్ సైన్యం తన బలాన్ని ప్రదర్శిస్తూ భారత్‌లోని ప్రధాన నగరాలను లక్ష్యంగా చేసుకోగల సామర్థ్యం ఉన్న 'ఫతా-4' క్రూయిజ్ మిస్సైల్‌ను విజయవంతంగా పరీక్షించినట్టుగా పాకిస్థాన్ మీడియా నుంచి వార్తలు వస్తున్నాయి. భారత రక్షణ రంగంలోని బ్రహ్మోస్ క్షిపణికి పోటీగా దీనిని పాకిస్థాన్ ఆర్మీ రాకెట్ ఫోర్స్ కమాండ్ అభివృద్ధి చేసింది. ఈ క్షిపణి యొక్క ప్రధాన విశిష్టత ఏమిటంటే, ఇది భూమికి సమాంతరంగా అతి తక్కువ ఎత్తులో ప్రయాణిస్తూ శత్రువుల రాడార్ వ్యవస్థల కళ్లుగప్పి లక్ష్యాన్ని చేరుకోగలదు. అత్యాధునిక ఏవియానిక్స్ మరియు నావిగేషన్ వ్యవస్థలతో రూపొందించబడిన ఈ క్రూయిజ్ మిస్సైల్,

# జొన్నలు కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ





## జిపిఎస్ తీసివేసేందుకు కృషి చేస్తాం ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ

**ఆళ్లగడ్డ ప్రతినిధి, మే 14 నంది పత్రిక** రైతు మొఖంలో ఆనందం చూడడమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ అన్నారు. గురువారం ఆళ్లగడ్డ పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డు లోని అగ్రికల్చర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన జొన్నల కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు జరగకుండా జొన్నల కొనుగోలు కేంద్రంలో ప్రభుత్వం నిర్ణయించిన కనీస మద్దతు ధర రూ. 3699 ల ప్రకారం క్వీశీటా విక్రయించుకోవచ్చన్నారు. . రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని రైతు కష్టానికి తగిన గౌరవం దక్కేలా ప్రతి విషయంలో రైతుకు తోడుగా ఉంటామని ఆమె హామీ ఇచ్చారు. రైతులు కోరిక మేరకు జిపిఎస్ విధానం తీసివేసేందుకు కృషి చేస్తామన్నారు. అవసరమైతే జిల్లా కలెక్టర్, వ్యవసాయ శాఖా మంత్రి తో చర్చించి జిపిఎస్ తీసి వేసేందుకు తమ వంతుగా చర్యలు తీసుకుంటామని ఆమె ఇచ్చారు. రేపటి నుంచి నాలుగు శుక్రవారాలుగ్రీవెన్స్ కార్యక్రమం ఆళ్లగడ్డ పట్టణం లోనే జరుగుతుందని ఇందులో జిల్లా కలెక్టర్ కూడా పాల్గొంటారన్నారు రైతులకు ఎలాంటి సమస్య ఉన్న కలెక్టర్ దృష్టికి తీసుకొని పోవచ్చని తెలిపారు. రైతులు ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో అగ్రికల్చర్ ఏడి విజయ కుమార్, డీసి ఎం ఎస్ ప్రవీణ్, సివిల్ సప్లయ్ అసిస్టెంట్ మేనేజర్ ముంతాజ్, వ్యవసాయ మార్కెట్ మార్కెట్ యార్డు కార్యదర్శి నారాయణస్వామి, వివిద మండలాలల వ్యవసాయాధికారులు, రైతులు పాల్గొన్నారు.

# గ్రంథాలయాలు జ్ఞానానికి నిలయాలు..

## ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ



**చాగలమర్రి మే 14నంది పత్రిక** గ్రంథాలయాలు జ్ఞానమునకు నిలయాలని ఆళ్లగడ్డ శాసనసభ్యులు భూమా అఖిలప్రియ అన్నారు. గురువారం ఆమె గ్రంథాలయ ప్రారంభోత్సవంలో భాగంగా విలేకరులతో మాట్లాడుతూ గత పూర్వ దినాలలో గ్రంథాలయాలలో పుస్తకాలను చదివి జ్ఞానం సంపాదించే వారన్నారు. పూర్వవైభవం వచ్చే విధంగా గ్రంథాలయాలు, గ్రామీణ, పట్టణ యువతకు సహకారం అందిస్తాయన్నారు. చాగలమర్రి గ్రంథాలయంలో పాఠకులకు సౌకర్యార్థంగా ఫర్నిచర్ ను భూమా ట్రస్ట్ ద్వారా ఇస్తామని ఎమ్మెల్యే అఖిలప్రియ తెలియజేశారు. మొబైల్, ల్యాప్ టాప్, ట్యాబ్ ద్వారా పిల్లలు, యువత సమయం అంతా వృధా చేస్తున్నారని, కొంత సమయమైనా గ్రంథాలయాల్లోని పుస్తకాలను చదివి విజ్ఞానాన్ని సంపాదించాలని కోరారు. శాఖ గ్రంథాలయంలో ఎటువంటి అసౌకర్యం ఉన్న తన దృష్టికి తీసుకురావాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, గ్రంథాలయ చైర్మన్, జిల్లా గ్రంథాలయ అధికారి, శాఖ గ్రంథాలయ అధికారి రామచంద్రుడు పలువురు ఉన్నారు.

# మనసున్న మారాజు మంత్రి ఎన్.ఎం.డి.ఫరూక్ 76 వ పుట్టినరోజు వేడుకలు.

**రాజకీయ త్యాగాలకు ప్రతిరూపం ఫరూక్.**
**పార్టీ ఆవిర్భావం నుంచి పార్టీ మారని ఒకే ఒక్కడు.**
**ప్రజల ఆశీర్వాదాలతో నాలుగు సార్లు మంత్రి పదవులు.**
**వయసు లెక్కచేయకుండా నంద్యాల అభివృద్ధికి పాటుపడుతున్న నాయకుడు.**



**నంద్యాల సిటీ బ్యూరో మే 14 ( నంది పత్రిక )** రాజకీయాలంటేనే కుళ్ళు,కుతంత్రాలు,ఎదుటి వ్యక్తులను అణగదొక్కి పదవులు పొందే నాయకులను చూస్తున్నాము.పార్టీ ఆవిర్భావం నుంచి పార్టీని నమ్ముకొని గెలుపు,ఓటములు దైవానుగ్రహంగా స్వీకరిస్తూ తమదైన శైలిలో రాజకీయాల్లో రాణిస్తూ సెహబాష్ అనిపించుకున్నారు.ప్రజల ఆశీర్వాద బలంతో నాలుగు సార్లు ఉన్నతమైన మంత్రి పదవులు పొందిన గర్వం లేకుండా సాధారణ వ్యక్తిలా అందరిని దగ్గరకు పంచుకుంటూ పేద,ధనిక అనే తారతమ్యం లేకుండా ఆయన వద్దకు వచ్చిన ప్రతి ఒక్కరికి న్యాయం చేస్తూ ప్రజల మన్ననలు పొందుతూ 76 వ పుట్టిన రోజు జరుపుకుంటున్న న్యాయ,మైనార్టీ శాఖామాత్యులు ఎన్.ఎం.డి.ఫరూక్ కు అభినందనలు తెలుపుతున్నారు.రాజకీయాల్లో మూడు సార్లు మంత్రి పదవులు పొందినా అధిష్టానం క్లిష్ట పరిస్థితుల్లో నంద్యాల సీటు ను మరొకరికి కేటాయించినా అధిష్టానం నిర్ణయానికి ఏకంగా నాలుగు సార్లు టికెట్టు త్యాగం చేసిన రాజకీయ మహనీయుడు అని చెప్పుకుంటున్నారు.సినీ నటుడు నందమూరి తారక రామారావు వీరాభిమాని ఫరూక్.నందమూరి తారకరామారావు పేదల కోసం తెలుగుదేశం పార్టీని స్థాపించారు.రాజకీయాల్లో చురుకుగా, తానంటే అభిమానం ఉండడంతో ఎవరు ఊహించని విధంగా ఎన్టీఆర్ పార్టీ స్థాపించిన తర్వాత ఫరూక్ కు పిలుపు వచ్చింది.నంద్యాల ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేయాలని చెప్పడంతో రాష్ట్రంలో అప్పట్లో సంచలనంగా మారింది.మొదటిసారి ఎమ్మెల్యే గా గెలుపొందారు.ఆ తర్వాత జరిగిన రాజకీయ పరిణామాలతో నారా చంద్ర బాబు నాయుడు తెలుగుదేశం పార్టీ పగ్గాలు తీసుకున్నారు. తెలుగుదేశం పార్టీకి వీరాభిమాని కావడంతో బాబు హయంలో వరుసగా మూడు సార్లు తెలుగుదేశం పార్టీ తరుపున నంద్యాల నుంచి పోటీ చేసి విజయం సాధించడంతో మూడు సార్లు ఉన్నతమైన మంత్రి పదవులు పొందారు.రాష్ట్రంలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి పాదయాత్రలు చేపట్టడంతో కాంగ్రెస్ పార్టీ పై ప్రజలు మక్కువ చూపారు.2004 లో కాంగ్రెస్ పార్టీ తరుపున శిల్పా మోహన్ రెడ్డి , టీడీపీ తరుపున ఫరూక్ ఎన్నికల్లో నిలబడ్డారు.ఆ ఎన్నికల్లో శిల్పా మోహనరెడ్డి విజయం సాధించారు.2009 ఎన్నికల్లో రాజకీయాల్లోకి అడుగుపెట్టిన ఎన్.హెచ్.భాస్కర్ రెడ్డి కి తెలుగుదేశం పార్టీ తరుపున పోటీ చేస్తున్నారని అధిష్టానం ఫరూక్ కు చెప్పడంతో పార్టీ ఆదేశాలు శిరసా వహించారు.ఆ ఎన్నికల్లో సైతం శిల్పా మోహన్ రెడ్డి రెండవసారి విజయం సాధించి మంత్రి పదవి పొందారు.ముఖ్య మంత్రిగా ఉన్న వైఎస్ రాజశేఖర్ రెడ్డి హెలికాప్టర్ ప్రమాదంలో మృతి చెందారు.ఆ తర్వాత ఆయన కుమారుడు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని స్థాపించారు.ఆ సమయంలో ప్రజా రాజ్యం పార్టీలో ఉన్న భూమా నాగిరెడ్డి అనూహ్యంగా 2014 ఎన్నికల ముందు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరిపోయారు.కాంగ్రెస్ పార్టీలో ఉన్న శిల్పా మోహన్ రెడ్డి 2014 ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీలో చేరిపోయారు.ఆ సమయంలో సైతం అధిష్టానం శిల్పా కు టికెట్ ఇవ్వడంతో ఆ ఎన్నికల్లో సైతం పార్టీ ఆదేశాలను పాటించారు.రాజకీయంలో మరో విషాదం నెలకొంది.వైసిపి పార్టీ తరుపున నంద్యాల ఎమ్మెల్యే గా గెలుపొందిన భూమా నాగిరెడ్డి గుండెపోటుతో మృతి చెందారు.అనంతరం జరిగిన రాజకీయ పరిణామాలు తో భూమా నాగిరెడ్డి మృతి చెందడంతో ఉపఎన్నికలు జరిగాయి.ఉపఎన్నికల్లో శిల్పా మోహన్ రెడ్డి తిరిగి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరి ఉపఎన్నికల్లో వైసిపి తరుపున శిల్పా,రాజకీయాల్లో భూమా వారసుడుగా వచ్చిన భూమా బ్రహ్మానందరెడ్డి టీడీపీ తరుపున పోటీ చేసి విజయం సాధించారు.రెండుసార్లు ఓటమి పాలుకావడంతో శిల్పా మోహన్ రెడ్డి రాజకీయాలకు దూరం అయ్యారు.2019 ఎన్నికల్లో వైసిపి పార్టీ తరుపున శిల్పా మోహన్ రెడ్డి కుమారుడు శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి,టీడీపీ తరుపున భూమా బ్రహ్మానందరెడ్డి నిలబడ్డారు.వైఎస్ జగన్ ప్రభంజనం లో ఉద్దండులు సైతం ఓడిపోయారు.నంద్యాల ఎమ్మెల్యే గా శిల్పా రవి చంద్ర కిషోర్ రెడ్డి గెలుపొందారు.వైసిపి పార్టీ అధికారంలో ఉన్న అయిదు ఏళ్లలో ప్రజలు ఎంతో ఇబ్బంది పడ్డారు.ఈ నేపథ్యంలో 2024 ఎన్నికల ముందు తెలుగుదేశం,జన సేన,బిజెపి కూటమిలా ఏర్పడడం తో నంద్యాల అభ్యర్థి భూమానా,ఫరూక్ నా అనే సందిగ్ధం నెలకొంది.చివరకు అందరి ఊహల ను పట్టపంచలు చేస్తూ అధిష్టానం ఫరూక్ కు మొగ్గు చూపింది.ఆ ఎన్నికల్లో ఎన్నో ఆరోపణలు చేసినా మంచి వేసవిలో సైతం యువకునిలా ఎండలు లెక్కచేయకుండా పట్టణ,గ్రామీణ ప్రాంతాల్లో చురుకుగా తిరుగుతూ ప్రచారాన్ని సాగించారు.ఆయన గెలుపుకు చిన్నా పెద్ద అనే తారతమ్యం లేకుండా కార్యకర్తలు సైనికుల్లా పని చేసి ఆయన గెలుపుకు సహకరించారు.ప్రజలు పెట్టుకున్న ఆశలను వమ్ము చేస్తూ గెలుపొందిన ఆయనకు మరో సారి మంత్రిపదవి లభించింది.ప్రజల ఆశయాలకు అనుగుణంగా అభివృద్ధి పరుగులు పెట్టిస్తున్నారు.ఎన్నో ఏళ్లుగా అభివృద్ధికి నోచుకొని దేవాలయాలకు కోట్ల రూపాయల నిధులు వచ్చేందుకు సహకరిస్తున్నారు.అనారోగ్యంతో బాధపడుతున్న ఎందరో నీరు పేదలకు వైద్య ఖర్చులు వచ్చే విధంగా ముఖ్య మంత్రి సహాయ నిధి కింద గత రెండేళ్లలో కోట్లాది రూపాయలు బాధితులకు వచ్చే విధంగా చేయడంతో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.మంత్రిగా రాష్ట్రంలో తిరుగుతున్న ప్రజలకు,కార్యకర్తలు ఇబ్బందులు పడకుండా కుమారులు ఫిరోజ్,ఫయాజ్ లు తండ్రి బాటనే నడుస్తూ వివాదాలకు దూరంగా ఉంటూ నంద్యాల అభివృద్ధిలో చెరగని ముద్ర వేస్తున్నారు.40 ఏళ్లుగా పార్టీని నమ్ముకొని నలుగుసారు అధిష్టానం

నిర్ణయానికి కట్టుబడి సీటు త్యాగం చేసిన ఆయన నాలుగు సార్లు మంత్రి పదవి పొంది సామాన్య ప్రజలకు అండగా ఉంటూ 76 వ పుట్టినరోజు జరుపుకుంటున్న ఫరూక్ గారికి హృదయపూర్వక అభినందనలు తెలుపుతున్నారు.

# జూన్ 12 నాటికి మహాత్మాగాంధీ జ్యోతీరావు పూలే గురుకుల విద్యాలయాన్ని సిద్ధం చేయాలి..!

## జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి



**కడప,బ్యూరో చీఫ్ మే 14 నంది పత్రిక** జిల్లాలో అధునాతన వసతులతో నాణ్యమైన విద్యనందించే లక్ష్యంతో.. రూపుదిద్దుకున్న మహాత్మాగాంధీ జ్యోతీరావు పూలే గురుకుల విద్యాలయాన్ని జూన్ 12 నాటికి సిద్ధం చేసి నిర్వహణలోకి రానుందని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి పేర్కొన్నారు.గురువారం సాయంత్రం కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో... తొండూరు మండలంలోని మల్లెల గ్రామంలో నూతనంగా రూపుదిద్దుకున్న మహాత్మాగాంధీ జ్యోతీరావు పూలే గురుకుల విద్యాలయంలో పెండింగ్ పనులు, వసతులు సంబందిత అంశాలపై సంబందిత అధికారులతో జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... అత్యాధునిక మౌలిక సదుపాయాలు, వసతులతో సువిశాల ప్రాంగణంలో రూపు దిద్దుకున్న మహాత్మాగాంధీ జ్యోతీరావు పూలే గురుకుల పాఠశాల, జూ.కళాశాల వెనుకబడిన తరగతులు, పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించనుందన్నారు. ప్రస్తుతం అద్దె భవనాల్లో నడుస్తున్న విద్యాలయాన్ని ఈ విద్యా సంవత్సరం ప్రారంభం (జూన్ 12) నాటికి నూతన భవనంలో సదుపాయాలు సిద్ధం చేసి తరగతులను ప్రారంభించాలని ఆదేశించారు. నిర్దిష్ట సమయంలోగా కాంట్రాక్ట్ ఏజెన్సీలు నిర్లక్ష్యం వహించి పనులు పూర్తి చేయకపోతే.. కాంట్రాక్టు రద్దు చేసి చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. విద్యార్థుల భవిష్యత్తు కోసం ప్రభుత్వం కోట్లాది రూపాయలు వెచ్చిస్తుంటే... కాంట్రాక్టర్లు పనుల తత్సరంపై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ విద్యా సంవత్సరం తరగతుల ప్రారంభం నాటికి అన్ని పెండింగ్ పనులు పూర్తి చేసి.. కొత్త భవనంలో హాస్టల్, తరగతులు ప్రారంభించాలని ఆదేశించారు.అలాగే.. ఫర్నిచర్, కిచెన్ సామగ్రి, కంప్యూటర్స్ తదితర వస్తువులను నిర్ణీత గడువులోగా సిద్దం చేయాలని సంబందిత అధికారులను అదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి ఎస్ఈ జి. చంద్రశేఖర్, ఈఈ మాధవి, డిఈ జగదీశ్వర్ రెడ్డి, బిసి రెసిడెన్షియల్ విద్యాసంస్థలు కోఆర్డినేటర్ రామ కృష్ణారెడ్డి, ప్రిన్సిపల్ హరిత, కాంట్రాక్టు ఏజెన్సీ సంబంధిత ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూమిపై కన్నేసిన భూకబ్జాదారులు అధికారులు ఎందుకు మౌనం?

## 10 సెంట్ల ప్రభుత్వ స్థలంపై ఆక్రమణ ఆరోపణలు గ్రామస్తుల ఆందోళన

**పోరుమామిళ్ల, మే 14(నంది పత్రిక ):** కడప జిల్లా పోరుమామిళ్ల మండలం నాగలకుంట్ల గ్రామంలో ప్రభుత్వ భూమి ఆక్రమణ జరుగుతోందని గ్రామవాసి బొజ్జ తిరుమలయ్య తీవ్ర ఆరోపణలు చేశారు. గ్రామానికి, ప్రజలకు ఉపయోగపడాల్సిన ప్రభుత్వ స్థలాన్ని కొందరు వ్యక్తులు కబ్జా చేస్తుండగా సంబంధిత అధికారులు చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలోని సర్వే నెంబర్ 464లో రహదారి పక్కనే ఉన్న సుమారు 10 సెంట్ల విలువైన ప్రభుత్వ భూమిని పాలకొలను జయరాం రెడ్డి ఆక్రమించారని ఆరోపించారు. ప్రస్తుతం ఆ భూమి చుట్టూ కంచె ఏర్పాటు చేస్తూ వ్యక్తిగత స్వాధీనం చేసుకునే ప్రయత్నాలు జరుగుతున్నాయని తెలిపారు.గ్రామ ప్రజలందరికీ ఉపయోగపడే స్థలాన్ని వ్యక్తిగత ప్రయోజనాల కోసం ఆక్రమించుకోవడం దురదృష్టకరమని పేర్కొన్నారు. భవిష్యత్తులో గ్రామ అభివృద్ధికి, ప్రభుత్వ అవసరాలకు ఉపయోగపడాల్సిన భూములు ఇలా మాయమవుతుంటే సాధారణ ప్రజలకు తీవ్ర నష్టం జరుగుతుందని అన్నారు.ప్రభుత్వ భూములు అనేవి ప్రజల ఆస్తి అని, వాటిని కాపాడటం ప్రతి పౌరుడి బాధ్యత అని ఆయన పేర్కొన్నారు. గ్రామాల్లో ఉన్న చెరువులు, రహదారులు, పార్కులు, పాఠశాల స్థలాలు, శ్మశానాలు, పంచాయతీ భూములు వంటి ఆస్తులు ప్రజల సంక్షేమం కోసం ఉద్దేశించబడినవని గుర్తు చేశారు. అలాంటి భూములను ఆక్రమించడం కేవలం చట్టవిరుద్ధమే కాకుండా సమాజ ప్రయోజనాలకు విఘాతం కలిగించే చర్య అని మండిపడ్డారు.ప్రభుత్వ భూముల ఆక్రమణపై రాష్ట్ర ప్రభుత్వం కఠిన నిబంధనలు అమలు చేస్తోందని, రెవెన్యూ చట్టాల ప్రకారం ప్రభుత్వ స్థలాలను అక్రమంగా ఆక్రమించిన వారిపై కేసులు నమోదు చేసి జరిమానాలు, జైలు శిక్షలు విధించే అవకాశముందని న్యాయ నిపుణులు చెబుతున్నారు.ప్రభుత్వ భూమిని అక్రమంగా వినియోగించడం, కంచెలు వేయడం, నిర్మాణాలు చేపట్టడం వంటి చర్యలు నేరంగా పరిగణించబడతాయని తెలిపారు.ఇటీవల రాష్ట్రవ్యాప్తంగా భూ ఆక్రమణలపై ప్రత్యేక దృష్టి పెట్టిన ప్రభుత్వం, అక్రమ కబ్జాలను తొలగించేందుకు రెవెన్యూ, పంచాయతీ, పోలీస్ శాఖల సమన్వయంతో చర్యలు చేపడుతోందని గుర్తుచేశారు. అయినప్పటికీ గ్రామస్థాయిలో కొందరు ప్రభావశీలులు అధికారులను ప్రభావితం చేస్తూ ప్రభుత్వ స్థలాలను ఆక్రమిస్తున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.నాగలకుంట్ల గ్రామంలో జరుగుతున్న ఈ వ్యవహారంపై తక్షణమే తహసీల్దార్, ఆర్డీవో, జిల్లా కలెక్టర్ స్పందించి పూర్తి స్థాయి విచారణ జరిపించాలని గ్రామ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ఆక్రమిత భూమిని వెంటనే స్వాధీనం చేసుకొని ప్రజల ఉపయోగానికి అందుబాటులో ఉంచాలని కోరుతున్నారు. ఇకపై గ్రామాల్లో ప్రభుత్వ భూములపై ప్రత్యేక సర్వే నిర్వహించి, ఎక్కడెక్కడ ఆక్రమణలు జరిగాయో గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు. ప్రభుత్వ ఆస్తులను కాపాడకపోతే భవిష్యత్ తరాలకు నష్టం తప్పదని గ్రామ పెద్దలు హెచ్చరిస్తున్నారు.



# ఆళ్లగడ్డలో రేపు పబ్లిక్ గ్రీవెన్స్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి..

## మున్సిపల్ కమిషనర్ పి కిషోర్ కుమార్



**ఆళ్లగడ్డ ప్రతినిధి మే 14 నంది పత్రిక** ఆళ్లగడ్డలో రేపు శుక్రవారం జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే ఆధ్వర్యంలో జరగనున్న పి జి ఆర్ ఎస్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మున్సిపల్ కమిషనర్ కిషోర్ పిలుపునిచ్చారు. మున్సిపల్ కార్యాలయంలో గురువారం తహసిల్దార్, జ్యోతి రత్నకుమారి ఎంపీడీవో నూర్జహాన్ బేగం తదితర అధికారులు కార్యాలయ సిబ్బందిచే సమీక్ష సమావేశం నిర్వహించారు. తాసిల్దార్ ఎంపీడీవో మాట్లాడుతూ.. ఆళ్లగడ్డ పట్టణంలోని మహాలక్ష్మి ఫంక్షన్ హాల్ నందు జిల్లా కలెక్టర్ పబ్లిక్ గ్రీవెన్స్ కార్యక్రమంలో మొట్టమొదటిసారిగా పాల్గొంటున్నట్లు తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు.

# రాష్ట్రంలో సత్తా చాటిన మోత్కులపల్లె విద్యార్థి..

## స్టేట్ 2 వ ర్యాంకర్ ను అభినందించిన స్టేట్ డైరెక్టర్.

## మాజీ సర్పంచ్ వెంకట వేణుగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం .

**సిరివెళ్ల::(నంది పత్రిక)** మారుమూల గ్రామీణ విద్యార్థి ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ వైడు తన సత్తాను చాటుకున్నారు. పదవ తరగతి పబ్లిక్ పరీక్షల్లో అత్యధిక మార్కులు సాధించి స్టేట్ రెండవ ర్యాంకర్ గా తన ప్రతిభను చాటుకున్నారు. శిరివెళ్ల మండలం మోత్కులపల్లి గ్రామపంచాయతీలోని బి. విజయ శేఖర్ కుమారుడు బి. విష్ణువర్ధన్ చైతన్య పాఠశాల లో 10వ తరగతి పూర్తి చేసుకుని పబ్లిక్ పరీక్షలు రాసి 598 మార్కులతో తిరుగులేని విజయాన్ని సొంతం చేసుకోవడంతో మాజీ సర్పంచ్ భూమా వెంకట వేణుగోపాల్ రెడ్డి అభినందన సభ ఏర్పాటు చేశారు. మారుమూల గ్రామీణ విద్యార్థి రాష్ట్రస్థాయిలోర్యాంకు సాధించడం పట్ల పలువురు అభినందిస్తూ హర్షం వ్యక్తం చేశారు. గురువారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి డైరెక్టర్ కాటంరెడ్డి శ్రీకాంత్ రెడ్డి మోతుకులపల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ భూమా వెంకట వేణుగోపాల్ రెడ్డి తెలుగుదేశం పార్టీ మండల ప్రధాన కార్యదర్శి పి శివరామిరెడ్డి తదితర ప్రముఖులు విద్యార్థి విష్ణువర్ధన్ ను ఘనంగా అభినందించారు. పట్టు శాలువా కప్పి, జ్ఞాపికను అందజేసి అభినందించి ఉన్నత విద్యను ఉత్తమ మార్కులతో జైత్రయాత్ర కొనసాగిస్తూ ఉత్తమ కొలువు సాధించేవరకు ఈ పట్టుదలతో విద్యాభ్యాసాన్ని కొనసాగించాలని స్టేట్ డైరెక్టర్ కాటంరెడ్డి శ్రీకాంత్ రెడ్డి తెలియజేశారు. మాజీసర్పంచ్ భూమా వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ తమ గ్రామ పంచాయతీలోని విద్యార్థి స్టేట్ ర్యాంక్ సాధించడం తమకు గర్వకారణమని తోటి విద్యార్థులు విష్ణువర్ధన్ సాధించిన మార్కులను స్ఫూర్తిగా తీసుకొని, ఉత్తమ విద్య క్రమశిక్షణ గల విలువలతో అధిక మార్కులు సాధించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో విష్ణువర్ధన్ తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు, గ్రామ ప్రజలు, విద్యార్థిని ,విద్యార్థులు, తదితరులు, పాల్గొన్నారు.



# గోబెల్స్ లా తప్పుడు ప్రచారం చేయడంలో జగన్ సిద్ధహస్తుడు

**- ఆక్వా రైతుల పేరుతో జగన్ రాజకీయ డ్రామాలు ఆడుతున్నారు - మంత్రి అచ్చెన్న ఫైర్**

**- వైసీపీ పాలనలో ఆక్వా రంగం కుదేలైంది ఇప్పుడు ట్వీట్లతో డ్రామా ఎందుకు?**

**- ఫీడ్ ధరలు పెరిగిన గంటల్లోనే స్పందించాం భయంతో వెనక్కి తగ్గిన కంపెనీలు**

**- పచ్చకామెర్లు ఉన్నవాడికి లోకం అంతా పచ్చగానే కనిపిస్తుంది జగన్‌పై అచ్చెన్న ఘాటు వ్యాఖ్యలు**

**- రైతుల రెచ్చగొట్టి రాజకీయ లాభాలు ఆశించడం దారుణం**

**- ఆక్వా రైతుల ప్రయోజనాలకు భంగం కలిగిస్తే ప్రభుత్వం ఉక్కుపాదం మోపుతుంది**

**- మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు**

**అమరావతిబ్యూరో చీఫ్ , మే 14 :నంది పత్రిక** ఆక్వా రైతుల సమస్యలపై నిజాలను పక్కనపెట్టి ప్రజల్లో భయాందోళనలు సృష్టించడం, రాష్ట్ర ప్రతిష్టను దెబ్బతీయడం, గోబెల్స్ లా తప్పుడు ప్రచారం చేయడం ఎమ్మెల్యే జగన్‌కు అలవాటుగా మారిందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. రైతుల సంక్షేమంపై చిత్తశుద్ధి ఉంటే వాస్తవాలు మాట్లాడాలని, కానీ రాజకీయ లాభాల కోసం అబద్ధాలను ప్రచారం చేస్తూ రైతులను మానసిక ఆందోళనకు గురిచేయడం అత్యంత బాధ్యతారాహిత్యమని అన్నారు. ఆక్వా రైతులను ప్రభుత్వం మోసం చేస్తోందని, ఫీడ్ కంపెనీలతో కుమ్మక్కై రైతులను నష్టపరుస్తోందని జగన్ చేస్తున్న ఆరోపణలను మంత్రి తీవ్రంగా ఖండించారు. రైతుల సమస్యలు వస్తే పరిష్కారం చూపడం నాయకుడి బాధ్యత. కానీ ప్రజల్లో భయం పుట్టించి, రాష్ట్రంపై ప్రపంచవ్యాప్తంగా తప్పుడు సంకేతాలు పంపించడం జగన్ రాజకీయ విధానంగా మారిపోయింది. రైతుల పేరుతో రాజకీయ నాటకాలు ఆడటం మానేసి, ముందు తన పాలనలో ఆక్వా రంగాన్ని ఎలా నష్టపరిచారో ప్రజలకు సమాధానం చెప్పాలి అని మంత్రి అచ్చెన్నాయుడు ఫైర్ అయ్యారు. పచ్చకామెర్లు ఉన్నవాడికి లోకం అంతా పచ్చగానే కనిపిస్తుంది అన్నట్టుగా జగన్ ఇప్పటికీ అదే అవినీతి మైండ్‌సెట్‌తో మాట్లాడుతున్నారు. గతంలో వైసీపీ పాలనలో ఫీడ్ తయారీ సంస్థల దగ్గర మీ ప్రభుత్వం ఎంత కమీషన్లు తీసుకున్నారో అలానే ఈ ప్రభుత్వం కూడా తీసుకుని ఉంటుందన్న భ్రమలో జగన్ ఉన్నారు అని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ధరలు పెరిగిన గంటల్లోనే స్పందించిన ప్రభుత్వండ భయపడి వెనక్కి తగ్గిన కంపెనీలుఆక్వా ఫీడ్ ధరల పెంపు విషయం తెలిసిన వెంటనే ప్రభుత్వం వేగంగా స్పందించిందని మంత్రి స్పష్టం చేశారు. మత్స్యశాఖ కమిషనర్ ద్వారా వెంటనే నోటీసులు జారీ చేశాం. ప్రభుత్వం కఠిన చర్యలకు సిద్ధమవుతోందని తెలుసుకున్న ఫీడ్ కంపెనీలు వెనక్కి తగ్గుతూ ధరల పెంపును ఉపసంహరించుకుంటున్నట్లు ప్రకటన చేశాయి. రైతులు ఊపిరి పీల్చుకున్నారు. ఇవన్నీ కనిపించకుండా రాజకీయ డ్రామాలు చేయడం మానుకోవాలి అని అన్నారు. శుక్రవారం ఆప్సడా చట్టంపై కీలక సమావేశం నిర్వహించి, ఫీడ్ తయారీ సంస్థలు, రైతులు, అధికారులతో చర్చించి చట్ట ప్రకారం తదుపరి చర్యలు తీసుకోనున్నట్లు వెల్లడించారు. జగన్ పాలనలో ఆక్వా రైతుల జీవితాలు బుగ్గిపాలు అయ్యాయి

జగన్ పాలనలో ఆక్వా రంగం తీవ్రంగా దెబ్బతిన్నదని మంత్రి పేర్కొన్నారు. విద్యుత్ ఛార్జీలు, డీజిల్ ధరలు, రవాణా వ్యయాలు, ఫీడ్ ధరలు పెరిగి రైతులు అప్పుల పాలయ్యారు. ఎన్నో కుటుంబాలు నష్టాలతో కుదేలయ్యాయి. చెరువులు మూతపడ్డాయి. ఎగుమతులు దెబ్బతిన్నాయి. ఫిషరీస్ శాఖను నిర్వీర్యం చేసింది మీ ప్రభుత్వమే అని విమర్శించారు. 1.50 రూపాయలకు యూనిట్ విద్యుత్ ఇస్తామని చెప్పి '10 ఎకరాల పరిమితి', 'జోన్-నాన్ జోన్' వంటి నిబంధనలను పెట్టి ఏ రైతుని కూడా రైతులను ఇబ్బందులకు గురిచేశారు. మీ పాలనలో ఆక్వా రైతుల జీవితాలు బుగ్గిపాలు అయ్యాయి. రైతుల భవిష్యత్తుతో ఆడుకున్న వారు ఇప్పుడు రైతుల రక్షకుల్లా మాట్లాడటం ప్రజలు గమనిస్తున్నారు అని అన్నారు.

**ప్రతి రైతుకు అండగా కూటమి ప్రభుత్వం** వైసీపీ ప్రభుత్వం పెట్టిన జోన్ - నాన్ జోన్ విధానాన్ని తొలగించి కూటమి ప్రభుత్వం జోన్, నాన్ జోన్ అనే తేడా లేకుండా అన్ని వర్గాల



రైతులకు యూనిట్ విద్యుత్‌ను రూ.1.50కే అందించేలా చర్యలు తీసుకుంటోందని మంత్రి వెల్లడించారు. గత ప్రభుత్వంలో ఆప్సడా చట్టం ఉన్నప్పటికీ కేవలం 15 శాతం మాత్రమే రిజిస్ట్రేషన్లు జరిగాయని, ప్రస్తుత ప్రభుత్వం రైతులకు ఇబ్బందులు కలిగించే నిబంధనలను తొలగించి 83 శాతం పైగా రిజిస్ట్రేషన్లు సాధించిందన్నారు. అదేవిధంగా 1.65 లక్షల ఎకరాలను ఆక్వా జోన్ పరిధిలోకి తీసుకువచ్చి, రైతులకు సులభంగా లైసెన్సులు లభించేలా చర్యలు చేపట్టామని వివరించారు. మేత ధరల నియంత్రణ, విద్యుత్ సబ్సిడీ, మార్కెట్ స్థిరీకరణ, కనీస మద్దతు ధరలు, ఆక్వా క్లస్టర్ల అభివృద్ధి, అంతర్జాతీయ సంస్థలతో ఒప్పందాల ద్వారా ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం నిరంతరం పనిచేస్తోందన్నారు. జగన్ చెప్పే అబద్ధాలను నమ్మే పరిస్థితి రాష్ట్రంలో ఇక లేదు. అంతర్జాతీయ పరిస్థితుల వల్ల వచ్చిన సమస్యలను ప్రభుత్వం బాధ్యతగా ఎదుర్కొంటోంది. కానీ రైతుల ఆందోళనను రెచ్చగొట్టి రాజకీయ పబ్బం గడుపుకోవాలని చూడటం మానేయండి. రైతులను నాశనం చేసి ఇప్పుడు వారి పేరుతో రాజకీయ డ్రామాలు చేయడం ఆపండి. ప్రజలు అన్నీ గుర్తుంచుకున్నారు అని మంత్రి అచ్చెన్నాయుడు హెచ్చరించారు.

## ఎలివేటెడ్ నిర్మాణానికి భూమి ఇచ్చిన రైతులకు చెక్కులు అందజేసిన కలెక్టర్ మను చౌదరి





సికింద్రాబాదు నుండి శామీర్ పేట్ వరకు ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణానికి భూమి ఇచ్చిన తూంకుంట రైతులకు చెక్కులు అందజేసిన మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి. గురువారం కలెక్టర్ తన ఛాంబర్లో సికింద్రాబాదు నుండి శామీర్ పేట్ వరకు రాజీవ్ రహదారి నిర్మాణానికి తూంకుంట గ్రామంలో 24 ఏకరాలకు గాను మొదటి విడతగా 14,203 చదరపు గజాల స్థలాన్ని ఇచ్చిన రైతులకు అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డితో కలిసి కలెక్టర్ రూ.103 కోట్ల చెక్కును అందజేసారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మొదటి దఫాగా ఈ చెక్కులు అందించడం జరిగిందని, మిగిలిన వారికి తరువాత అందించడం జరుతుందని, ఇది నిరంతర ప్రక్రియ అని తెలిపారు. తమ భూమికి చదరపు గజం లక్ష రూపాయలుగా ధర నిర్ణయించడంలో కలెక్టర్ చోరవ తీసుకున్నారని రైతులు హర్షం వ్యక్తం చేసి కృతజ్ఞతలు అందజేసారు. మాజీ సర్పంచ్ సాగర్, సంజయ్ అగర్వాల్, విజయలక్ష్మి, సతీష్, పద్మప్రసాద్, అరుణ వీరందరు కలెక్టర్ ను శాలువతో సన్మానించారు.

## జనగణన2027 గృహ గణన పనులను పరిశీలించిన జోనల్ కమిషనర్ పింకేష్ కుమార్



జనగణన2027 తొలి దశలో భాగంగా నిర్వహిస్తున్న గృహ గణన కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో కుత్బుల్లాపూర్ జోనల్ కమిషనర్ పింకేష్ కుమార్ పరిశీలించారు. జీడిమెట్ల సర్కిల్ పరిధిలోని గణేశ్ నగర్, రిడ్జ్ టవర్ అపార్ట్మెంట్స్, గణేశ్ నగర్, పద్మ నగర్ ఫేజ్1, సుధర్శన్ రెడ్డి నగర్ ప్రాంతాలను ఆయన సందర్శించి గృహ గణన ప్రక్రియను సమీక్షించారు. ఈ సందర్భంగా ఎన్యూమరేటర్లు, సూపర్‌వైజర్లతో ముఖాముఖి మాట్లాడిన జోనల్ కమిషనర్, వివరాల నమోదు ప్రక్రియను ప్రత్యక్షంగా పర్యవేక్షించారు. ఈసారి జనగణన పూర్తిగా డిజిటల్ విధానంలో జరుగుతున్నందున, మొబైల్ యాప్ ద్వారా ప్రతి ఇంటి నంబర్, కుటుంబ సభ్యుల ప్రాథమిక వివరాలు, గృహ వసతుల సమాచారం ఎటువంటి పొరపాట్లు లేకుండా నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం నిర్దేశించిన 33 ప్రశ్నలపై ఎన్యూమరేటర్లకు సంపూర్ణ అవగాహన ఉండాలని, ప్రజల నుండి సేకరించిన సమాచారాన్ని అత్యంత గోప్యంగా పరిరక్షించాలని ఆయన స్పష్టం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశాభివృద్ధి, భవిష్యత్ ప్రణాళికల రూపకల్పనకు జనగణన కీలకమైన ఆధారమని పేర్కొన్నారు. ఇప్పటికే ఆన్‌లైన్ ద్వారా స్వయంగా వివరాలు నమోదు చేసుకున్న కుటుంబాల సమాచారాన్ని సిస్టమ్‌లో ధృవీకరించి, గణన ప్రక్రియను వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు. సాంకేతిక సమస్యలు తలెత్తిన పక్షంలో సూపర్‌వైజర్లు తక్షణమే స్పందించి పరిష్కరించాలని, నిర్ణీత గడువులోగా వంద శాతం గృహ గణన పూర్తి చేయాలని ఆయన లక్ష్యాన్ని నిర్దేశించారు. ఈ కార్యక్రమంలో చార్జి సెన్సస్ ఆఫీసర్, ఉప కమిషనర్ డి. శంకర్ సింగ్, అడిషనల్ చార్జి సెన్సస్ ఆఫీసర్ ఉదయ్ కుమార్, అలాగే సర్వే సిబ్బంది పాల్గొన్నారు.

# కాన్వాయ్‌ల కార్లు తగ్గితే పొదుపు కాదు !

అధికార పార్టీ నేతల విన్యాసాలు మొదలయ్యాయి. చమురు సంక్షోభం దృష్ట్యా ఖర్చులు తగ్గించుకోవాలని, వర్క్ ఫ్రమ్ హోమ్ పెరగాలని, బంగారం కొనొద్దని ఇలా..ప్రధాని పలు సూచనలు చేశారు. వాటిని బిజెపి పాలిత రాష్ట్రాల సిఎంలు, ఎన్‌డిఎ పాలిత సిఎంలు స్వాగతించారు. ఇందులో కాన్వాయ్‌లో కార్ల సంఖ్యను మాత్రమే తగ్గించారు. ప్రధాని కూడా కాన్వాయ్ తగ్గించారు. నిజానికి రాజకీయంగా దుబరా ఖార్చుల గురించి ఆలోచించడం లేదు. ఓ వైపు విమాన ఇంధన ధరలు పెంచడంతో విమానాలను రద్దు చేస్తున్నారు. ఇది సామాన్యులపై పెనుభారం మోపుతోంది. విదేశీయానం అంటే ప్రజలు ఎంజాయ్ చేయడానికి వెళ్లడం లేదు. తమ పిల్లల దగ్గరకు వెళ్లాలన్న తల్లిదండ్రులకు వియారన టిక్కెట్ ధరలు తడిసి మోపెడు అవుతున్నాయి. వీటిని ఆదా చేసేందుకు ప్రభుత్వాలు ఆలోచించడం లేదు. కాన్వాయ్‌ల తగ్గింపుతో ఆర్థిక వ్యవస్థ బలోపేతం కాదు. ఆర్థిక వ్యవస్థకు గుదిబండగా ఉన్న వందలాది పతకాలు, రాజకీయ పార్టీల ఖర్చులు వంటివి తగ్గాలి. శాసనమండళ్లతో పెద్దగా పనిలేదు. జడ్పీటిసి, ఎంపిటిసిలతో పెద్దగా పనిలేదు. వీటిని తగ్గించాలి. ప్రజాప్రతినిధులు రెండేసి పెన్షన్లు తీసుకుంటున్నారు. ఈ పెన్షన్లను పూర్తిగా రద్దు చేయాలి. ఈ ఖర్చు ఎంతో లెక్క కట్టాలి. దేశ ఆర్థిక వ్యవస్థ ప్రమాద ఘంటికలు మోగిస్తోన్న వేళ ఎక్కడ ఖర్చులు తగ్గించాలో మోడీ చెబితే బాగుంటుంది. ఆచరిస్తే మరీ మంచిది. ప్రజాస్వామ్యం పేరుతో ప్రజాప్రతినిధులు ప్రజల డబ్బుతో విలాసాలు చేస్తున్నారు. దీనిపై ప్రధాని మోడీ దృష్టి సారించాలి. పశ్చిమాసియాలో చోటుచేసుకుంటున్న పరిణామాలు మన దేశ ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపుతోంది. ఆర్థిక సంక్షోభం దిశగా పయనిస్తున్న తీరును చూస్తున్నాం. వరుసగా స్టాక్ మార్కెట్లు కుప్పకూలడం, విదేశీ పెట్టుబడుల ఉపసంహరణ, రూపాయి విలువ పతనం కొనసాగడం, ద్రవ్యోల్బణం అడ్డు అదుపులేకుండా పెరగడం, అంతర్జాతీయంగా ముడి చమురు ధరల పెరుగుదల, ఇవన్నీ కలిపి దేశ ఆర్థిక స్థితిపై తీవ్ర ప్రభావాన్ని చూపుతున్నాయి. ఈ క్రమంలో దేశ ఆర్థిక వ్యవస్త బలోపేతానికి పొదుపు చర్యలు తీసుకోవాల్సిందే. కఠిన చర్యలకు ఉపక్రమించాలి. కేవలం కాన్వాయ్‌ల కార్ల రద్దుతో చేతులు దులుపుకుంటే సరిపోదు. ప్రధాన మంత్రి నరేంద్రమోడీ చేసిన పొదుపు సూచనలు పరిస్థితి తీవ్రతను మరింత స్పష్టం చేశాయి. స్టాక్‌మార్కెట్లు కుప్పకూలి, లక్షల కోట్ల రూపాయల సంపద ఆవిరి కావడం, విదేశీ పెట్టుబడు దారులు పెద్ద ఎత్తున నిధులు వెనక్కి తీసుకోవడం వంటి పరిణామాలన్నీ ఆర్థికసంక్షోభ తీవ్రతకు అద్దం పడుతున్నాయి.అదే సమయంలో ద్రవ్యోల్బణం పెరుగుతున్న తీరు మరింత ఆందోళనకరం. ఏప్రిల్‌లో రిటైల్ ద్రవ్యోల్బణం 3.48 శాతానికి చేరి 13 నెలల గరిష్ఠాన్ని నమోదు చేసింది. ఆహార ద్రవ్యోల్బణం 4.2 శాతానికి పెరగడం సామాన్య కుటుంబాల పై తీవ్రమైన భారం మోపుతోంది. పప్పుధాన్యాలు, కూరగాయలు, వంటనూనెలు, పాల ఉత్పత్తుల ధరలు వరుసగా పెరుగుతుండగా, ప్రజల ఆదాయం మాత్రం పెరగడం లేదు. దేశ వ్యాప్తంగా నిరుద్యోగం పెరుగు తుండటం, అసంఘటిత రంగంలో ఉపాధి క్షీణించడం, గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి హామీ పనుల నిధులను తెగ్గోయడం వంటి చర్యలు ఇప్పటికే ప్రజల కొనుగోలు శక్తిని దారుణంగా దెబ్బతీశాయి. దీనికితోడు ఇప్పుడు పెట్రోల్, డీజిల్ ధరలు పెంచక తప్పదని సూచనలు చేస్తున్నారు. ఆర్‌బిఐ గవర్నర్ మల్హోత్రా కూడా ఇదే విషయం చెప్పారు. ధరాఘాతం నుండి ప్రజలకు ఊరటనిచ్చే చర్యలు తీసుకోవడానికి బదులుగా కేంద్ర ప్రభుత్వం మరింతగా భారాలు మోపేందుకు కసరత్తు చేయడం దారుణం! అంతర్జాతీయ ముడి చమురు ధరలు పెరుగుతుండటాన్ని సాకుగా చూపుతూ పెట్రో ఉత్పత్తుల ధరలు పెంచడానికి ఇప్పటికే సిద్ధమైంది. 'పెట్రో ధరలు పెరగవని నేను చెప్పలేను అంటూ సాక్షాత్తు కేంద్ర పెట్రోలియం శాఖ మంత్రి హర్‌దీప్ సింగ్ పూరీ ప్రకటించారు. పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు ఇదే మాదిరి కొనసాగితే పెట్రోల్, డీజిల్ ధరల పెంపు తప్పకపోవచ్చంటూ రిజర్వు బ్యాంకు గవర్నర్ సంజయ్ మల్హోత్రా చేసిన వ్యాఖ్యలతో దేశంలో పెట్రో మోత తప్పదని తేలిపోయింది. అయితే, ఏ స్థాయిలో ధరలు పెరుగుతాయి, ఎప్పటి నుండి పెరుగుతాయి అన్న అంశంపైనే స్పష్టత రావాల్సిఉంది. నాలుగేళ్లుగా పెట్రో ధరలు పెరగలేదంటూ తాజాగా చేయబోయే పెంపునకు సమర్థనగా కేంద్రం చేస్తున్న వాదనలు ఏ మాత్రం సమర్థనీయం కాదు. పెట్రో ధరలు పెరగ్గానే అమాంతంగా అన్ని వస్తువుల ధరలు పెరుగుతాయి. నిత్యావసరాలు ఆకాశాన్ని అంటుతాయి. కాబట్టి ప్రత్యామ్నాయ మార్గాలు ఆలోచించాలి. పొదుపు అన్నది ప్రజాప్రతినిదుల దుబారాలను తగ్గించడంతో మొదలు కావాలి. చమురు ధరలు పెరిగితే రవాణా వ్యయం పెరిగి, దాని ప్రభావం అన్ని వస్తువులపై పడటం ఖాయం. బంగారం కోనుగోళ్లను ఏడాదిపాటు నిలిపి వేయాలని ప్రధాని సూచించగా, కేంద్ర ప్రభుత్వం తాజాగా బంగారం, వెండిపై దిగుమతి సుంకాలను 6 నుండి 15 శాతానికి పెంచడం కూడా ప్రజలపై భారాలు మోపడం తప్ప మరోటి కాదు. ప్రజలు త్యాగాలు చేస్తే ప్రజాప్రతినిధులు ఎంజాయ్ చేయడం ఎంతవరకు సమంజసం.

లక్షల్లో జీతు, భత్యాలు, ఉచిత బంగళాలు, కరెంట్ ఫ్రీ, ఫోన్లు ఫ్రీ ఎందుకో చెప్పాలి. ఇవన్నీ ప్రజలను ఉద్ధరించే చర్యలు ఎంతమాత్రం కావు. దీనికితోడు చిన్న మధ్య తరహా పరిశ్రమలు ఒత్తిడిలో ఉండటం, రైతాంగ ఆదాయం స్థిరంగా లేకపోవడం వంటి అంశాలు దేశ ఆర్థిక వృద్ధిని తీవ్రంగా దెబ్బతీస్తున్నాయి. ధరల నియంత్రణ చర్యలు, ఉపాధి హామీ, వ్యవసాయ, చిన్న పరిశ్రమల రక్షణపై దృష్టి పెట్టాలి. పొదుపును సీరియస్‌గా తీసుకుని ప్రజాప్రతినిధుల జీతాలు, పెన్షన్లు రద్దు చేయాలి. వారి విదేశీ ప్రయాణాలను, విమానాలను వేసుకుని ఊరేగడాన్ని, హెలకాప్టర్లు వేసుకుని ఊరూరా తిరగడాన్ని అడ్డుకోవాలి. ఇవి మాత్రమే దేశానికి మేలు చేస్తాయి. ఈ దిశగా విప్లవాత్మక చర్యలకు దిగాలి.

## భీమేశ్వర స్వామి ఆలయ హుండీ ఆదాయం 2 కోట్లు

**భారీగా పెరిగిన భీమేశ్వరాల హుండీ లెక్కింపు**

**భీమేశ్వర స్వామికి 175 గ్రాముల బంగారం, 12 కిలోల వెండి కానుకలు**



వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామి వారి హుండీ ఆదాయాన్ని ఆలయ అధికారులు వెల్లడించారు. గత 44 రోజుల కాలానికి గాను భక్తులు సమర్పించిన కానుకలను లెక్కించగా 2,00,17,810 రూపాయల నగదు ఆదాయం వచ్చినట్లు తెలిపారు. నగదుతో పాటు 175 గ్రాముల మిశ్రమ బంగారం, 12 కిలోల 200 గ్రాముల మిశ్రమ వెండిని భక్తులు హుండీలో సమర్పించారు. ఆలయ ఈవో రమాదేవి, కరీంనగర్ ఏసీ ఆఫీస్ ప్రతినిధి రాజమౌళి పర్యవేక్షణలో ఈ హుండీ లెక్కింపు కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉప కార్యనిర్వహణాధికారి, సహాయ కార్యనిర్వహణాధికారులు, పర్యవేక్షకులు, ఆలయ సిబ్బంది, పోలీస్ సిబ్బంది రాజరాజేశ్వర సేవాసమితి సభ్యులు పాల్గొన్నారు.



# ఫార్ములా ఈ-కార్ రేసు... కేటీఆర్ కు నోటీసులు

**కేటీఆర్‌కు ఏసీబీ కోర్టు సమన్లు**

**జూలై 31న విచారణకు హాజరు కావాలని ఆదేశం**

**ఫార్ములా ఈ రేస్ కేసులో ఏ1గా కేటీఆర్**

ఫార్ములా ఈ-కార్ రేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు ఏసీబీ కోర్టు సమన్లు జారీ చేసింది. ఆయనతో పాటు ఏ2గా ఉన్న ఐఏఎస్ అధికారి అర్వింద్ కుమార్, ఏ3 హెచ్ఎండీఏ మాజీ చీఫ్ ఇంజినీర్ బీఎల్ఎన్ రెడ్డి, ఏ4 స్పోర్ట్స్ కన్సల్టెంట్ కిరణ్ మల్లేశ్వర్ రావులకు సమన్లు జారీ అయ్యాయి. జూలై 31వ తేదీన విచారణకు హాజరు కావాలని ఏసీబీ కోర్టు అందులో పేర్కొంది. ఈ కేసులో కేటీఆర్ ఏ1గా ఉన్నారు. 2023లో నిర్వహించిన ఫార్ములా ఈ-కార్ రేసు కేసులో నిబంధనలకు విరుద్ధంగా విదేశీ సంస్థకు రూ.55 కోట్లు మళ్లించినట్లు ఏసీబీ చార్జ్‌షీట్‌లో పేర్కొంది.



printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 GST No:-37ACDFM5465G1Z1 EDITOR; Mahesh Babu RNI No: Aptel/2023/88162 Phone No 9849499960,9059696959 Email id: Nandi patrika @gmail.com